

ఆంధ్రసచిత్రవార
పత్రిక
27-9-61 25 నయాపైసలు





తెప్పసారధులు

ఫొటో ఎస్ జి శేషగిరి (కోయంబత్తూరు)



మీ యింట్లో నొప్పి అనే మాట లేకుండా చేయుటకు...
'తలనొప్పి'
ఒళ్లనొప్పి
'బహిష్టు రోజులు'
సారిడన్
వాడండి
మీ కుటుంబములోనివారు ఎవరైనా తలనొప్పి, ఒళ్లనొప్పి, పంటినొప్పి, జ్వరముగా ఉండుట, మామూలు అస్వస్థతలు మొదలగు వాటితో బాధ పడుతూ ఉంటే వారికి సారిడన్ యివ్వండి. దానితో వారికి త్వరితముగా, నిరపాయముగా, నిశ్చయముగా స్వస్థత కలుగుతుంది సారిడన్ పీడదేరుస్తుంది మరియు నవోత్సాహమును కూడ చేకూరుస్తుంది! ఒక సారిడన్ బిళ్ల పెద్దవారికి పూర్తి మోతాదు. పిల్లలకు ¼ నుండి ½ బిళ్ల చాలును.
Saridon
Saridon
ఒకే బిళ్ల చాలును
ఒక బిళ్ల ఖరీదు 13 న పై మాత్రమే
'రోష్' తయారు
ఏకైక డిస్ట్రిబ్యూటర్లు వాల్లాస్ లిమిటెడ్
JWT-VT-2066

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!

ఉత్తరాలు

లోకంపోకడ

''లోకంపోకడ' శీర్షిక ఒక నూతన వెలుగును సమకూర్చుననుటలో సందేహములేదు ఊమెన్ గారికి నా ప్రేమ పూర్వక ధన్యవాదములు

మాడుగుల విశేశ్వరరావు (టిటాఘర్)

ఎప్పుడూ ఇంతే

'ఎప్పుడూ ఇంతే' శంకర్‌గారి బొమ్మలు చాలా బాగుంటున్నాయి మరి ఇప్పటిదాకా 98 ఎప్పుడూ ఇంతేలు వేశారుకదా నూరు చిత్రాలు పూర్తిచేశాక 'శత చిత్రోత్సవం' చేసుకుంటూరా ? నూరవ 'ఎప్పుడూ ఇంతే' ఎంత బాగుంటుందోనని మేము ఎదురుచూస్తున్నాం

ఎ యస్ రావు, పార్వతిరావు (దుర్గాపూర్)

మీ ఉత్తరానికి సమాధానం ఈసంచికే.

*　　*　　*

'ఎప్పుడూ యింతే' అను శీర్షికక్రింది స్త్రీల దుర్మార్గమును సూచించు బొమ్మలు వేయించు చున్నారేగాని, పురుషులదౌర్జన్యము దుష్ప్రవర్తన మొదలగు అంశములకు తావిచ్చుటలేదు

నల్లపాటి భానుమతీదేవి, (తెనాలి)

మొక్కిన వరమిచ్చువేల్పు

బాపుగారి "మొక్కిన వరమిచ్చు వేల్పు" కార్టూనులు బ్రహ్మాండం బద్దలయేలాగ ఉన్నాయి

యమ్మార్కె గాంధి (విజయవాడ)

ఆదర్శాలు-అంతర్యాలు

ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని ఆదర్శాలు—అంతర్యాలు కథ చాలా సీరియస్‌గా ఉన్నది సీరియల్ ఎప్పుడు అయిపోతుందో అని భయపడుతూ చివర సశేషం చూచి కుదట బడు చున్నాను

సన్నిధానం నరసింహశర్మ (రాజమండ్రి)

క్రొత్తరీతులలో

'శాంతలో—అంజలీదేవి' అని చిత్రంవేసి దాని క్రింద 'ఉయ్యాలలోఉంచి ఊపరాదా' 'ఎత్తుకొని నిలిచేవు ఎంతసేపు' అని వ్రాసిన వ్యాఖ్యనుచూచి ముదావహమైంది

యస్ నారాయణరావు (హైద్రాబాద్-2)

*　　*　　*

"పారిస్ అంతర్జాతీయ చిత్రప్రదర్శనానికి ఎన్నుకోబడిన శ్రీ ఎస్ వి రామారావుగారి తైలవర్ణచిత్రాన్ని మీ వారపత్రికలో ప్రచురించినందులకు చాల ఆనందము కలిగినది ఆయన ఆంధ్రుడైనప్పటికీ, ఏవూరో ప్రచురించకపోవడమువల్ల కొంచెము నిస్పృహ కలిగినది

టి ఎస్ ప్రకాశమ్ (నాగపూర్)

వారి ఊరు గుడివాడ కాని ప్రస్తుతం మద్రాసులో ఉంటున్నారు.

బుధవారం · 27-9-61

ప్లవ సం॥ భాద్రపద బ॥ తదియ

సంపుటము · 54 సంచిక : 3

స్థాపితము:

1908

* * *

ముఖ్యసంపాదకుడు

శివలెంక శంభుప్రసాద్

* * *

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

* * *

విడిప్రతి : 25 న. పై

సంవత్సర చందా : 13-0-0 రు.


* * *

ఆంధ్రపత్రిక కార్యాలయము

7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★

లోకంపోకడ



'ఎటు వెడితే మనకు నిక్కచ్చిగా పార్లమెంటు స్థానం దక్కుతుంది చెప్మా!?

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు:

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక


ముఖచిత్రం 'ఎప్పుడూ-ఇంతే' శతకార్టూన్ ఉత్సవం.

'ఎప్పుడూ - ఇంతే' శతకార్టూన్ ఉత్సవానికి సంబంధించిన చిత్రాలు కొన్ని 32—33 పేజీలలో చూడవచ్చు

శ్రీశైల ఆలయ ఉద్ధరణ నిధి

'ఆంధ్రపత్రిక' సేకరిస్తున్న శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామివారి ఆలయ ఉద్ధరణ నిధికి సెప్టెంబరు 16 వ తేదీనాటికి రు 48,101=77 వసూలు అయింది. యథాశక్తి విరాళాలు ఇచ్చి, ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందని ప్రజలకు, ప్రజాసంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాము.


ఏ మిమాట్లాడు కుంటున్నారు చెప్మా!
పెళ్లి దిన్నానికి వీళ్ళుతోడు ఈ ఓట్లవేట కాదు కానీ, ముష్టిమనుషులతో కలసి తిరగవలసి వచ్చింది వాళ్ళ పిల్లల్ని కూడా ఎత్తుకోవలసి వచ్చిందంటేనమ్ము!
అకాలీల ఉద్యమం ఊబిలో దిగబడి పోయినవారు
బయటుపడటానికి పడుతున్న యాతన
ఏది ముఖ్యం
పునాదా లేక పైకట్టడమా?
పార్లమెంటు
రాజ్యాంగం



భారతదేశంలో బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోర్-బూత్ ఇటీవల న్యూఢిల్లీ విజ్ఞానభవనంలో "పార్లమెంటు సభ్యులు — ప్రభుత్వోద్యోగులు" అన్న విషయంమీద ప్రసంగించారు

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

మద్యనిషేధం పేరిట జరిగే దుబారాలో శ్రీ మొరార్జీ భాగస్వామ్యం న్యూఢిల్లీ 'ఏ' తరగతి నగరం?

కాబాలో విగ్రహారాధన ప్రారంభమైవుంటే ఇస్లాం గతేమయేది? అని వెనకటికి ఒకసామెత వుంది ఈమధ్య ఆర్థికమంత్రి చేసిన ఒక ప్రసంగాన్నిచూస్తే ఇది జ్ఞాపకం వచ్చిందిలెండి మన ఆర్థిక మంత్రి అఖిల భారత మద్యనిషేధ సమావేశంలో పాల్గొని చేసిన ప్రసంగమిది మద్యనిషేధంవల్ల కల్గిన నష్టంలో 50%ను కేంద్రం భరించేందుకు సుముఖంగానేవుందని ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు ఇటీవల రాష్ట్రాలకు సూచించారు. ఈ నిర్ణయంపట్ల శ్రీ మొరార్జీ దేశాయి అనుమతి అండ కూడా ఉన్నాయని కూడా తెలిసింది అంటే శ్రీ మొరార్జీ అండదండలున్న ఈ నిర్ణయంవల్ల పన్ను చెల్లింపుదారుడు 5 ఏళ్ళలోగా రు 75 కోట్లు ధనం చెల్లించాల్సివస్తుంది (ఇది కేంద్రానికి మాత్రం సంబంధించిన టూకీ అంచనా)

ఖాదీ గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి క్రితం ప్రణాళికలో రు 82 కోట్లు కేటాయిస్తే ఈ ప్రణాళికలో (తృతీయ) రు 92 కోట్లు కేటాయించారు. దేశంలో వస్త్రాలకు కొరత ఏర్పడినప్పుడు ముదరాశాప్పి ఖద్దరు వస్త్రాలు అమ్మారు మిల్లు వస్త్రంకన్న ఇది రెండింతలు ఖరీదువుంటుందనే విషయాన్ని విస్మరించారు అంతేగాక ఖాదీ నేత పనివారికి నూలు వడికేవారికి ఇస్తున్న మజూరి తక్కువని తెలిసినా కార్మికశాఖ ఏ కారణంచేతనో ఇంకా వస్త్ర పరిశ్రమ వేతన సంఘం నిర్ణయాలను ఖాదీ పరిశ్రమకు వర్తింపజేయలేదు ఇవన్నీ చూస్తే పై సామెత జ్ఞాపకం వచ్చింది

1877 లో గౌరవ యస్ ఎ స్టిఫెన్‌సన్ యం పి. (తరువాత ఎరల్ ఆవ్ డెర్బీ బిరుదుపొందారు) బ్రిటిష్ ఆర్థిక మంత్రిగా నియుక్తులయ్యారు ఈ నియామకాన్నిగూర్చి శ్రీ గ్లాడ్‌స్టన్ అల్గర్నన్‌వెస్ట్‌కు వ్రాసిన ఉత్తరంలో ఎలా వ్యాఖ్యానించారో చూడండి స్టిఫెన్ బుద్ధిశాలే! కాని డెర్బీ సంస్థానవారసుడైన వ్యక్తి మితవ్యయం చేయగలడా? ఎంతో జాగ్రత్త, నైపుణ్యాల మంత్రి చేయాల్సిన పని అది ధనం పొదుపు అనేది స్వభావంలోనే పొదుపరితనంవుంటేకాని కుదరనిది దీనివల్లనేగదా ఖజానాశాఖ చాలా కాలం అతిపిసినారిగా పేరు పొందింది

ఆర్థిక వ్యవహారాల విశారది పాల్ యున్‌జిగ్ ధనం అదుపు అన్న గ్రంథంలో ఇలా వ్రాశారు అత్యుత్తమ ఫలితాలు సంపాదించేందుకుగాను తన శాఖపైన వీలైనంత ఎక్కువధనం వెచ్చించాలని ప్రతి మంత్రి తాపత్రయపడటం సహజమే కాక చట్టసమ్మతం కూడాను అయితే ఈ కోర్కెలు తీర్చగల ధనంవల్ల ద్రవ్యోల్బణం ఏర్పడవచ్చు అలాంటి ప్రమాదంనుంచి రక్షించగలశక్తిగల్ల ఆర్థికశాఖ ఒకటే' మన దేశంలో నిజానికి రక్షణ ప్రక్రియ నిరాకరణీయమైన దుబారాలో ఆర్థికమంత్రి భాగస్వామి కావటంతో నాశనమైపోయింది

ఇక మద్యనిషేధం సంగతి : నూటికి ఎంత మంది త్రాగుతారో ఎంతమంది మద్యపానానికి అలవాటుపడ్డారో ప్రణాళికా సంఘం ఇంకా వెల్లడి చేయలేదు. దేశప్రజలలో చాలావరకు మద్యపానానికి అలవాటు పడలేదుకాని మద్యనిషేధం పుణ్యమంటూ ఈ వ్యసనం క్రమంగా గ్రామీణ ప్రాంతాలకు ముఖ్యంగా కుర్రకారులో ప్రాకిపోతోంది. ఇటీవల జనాభా లెక్కలు సేకరించినప్పుడు మద్యం సేవించేవారి వివరాలు కూడా సేకరించి ఉన్నట్లయితే పట్టణాలలోనే త్రాగేవారు ఎక్కువ మంది ఉన్నారనీ మొత్తంమీద మద్యం సేవించేవారు నూటికి 10 మంది కూడా ఉండరనీ అలవాటుగా త్రాగేవారు నూటికి ఇద్దరు కూడా ఉండరనీ తేలేది నిష్పాక్షికమైన విచారణ జరిపివుంటే ఈ మద్యపిపాసువుల సంఖ్య దేశంలో మద్యనిషేధం అమలులోకి వచ్చినతరవాతనే ఎక్కువైందనే చేదునిజం కూడా బయట పడేది


బ్రిటీషు పాలనకు పూర్వం మనదేశంలో మద్యం అమ్మే అంగళ్ళు లేవని మన ఆర్థిక మంత్రి అన్నారు ఒక్క మద్యం ఏం ఖర్మ! కాఫీ అంగళ్ళు చాయ్ దుకాణాలు రైళ్ళు తంతితపాలాలూ మాత్రం

(61-వ పేజీ చూడండి)



పరాజిత

ఆదివిష్ణు



మూడు నాలుగు సంవత్సరాల క్రిందటి మాట! బి.కాం పాసయ్యి ఉద్యోగంలో అడుగుపెట్టిన మొదటి రోజులు! వరలక్ష్మి పెళ్ళికి వెళ్ళాను. వరలక్ష్మి మావయ్య పెద్దకూతురు. మావయ్య ఇంట్లో పెళ్ళి జరగడం వరంతోనే ప్రారంభ మౌతుంది. అందుచేతనే చాలా ఘనంగా పెళ్ళి చేశాడు మావయ్య. ఎలా లేదన్నా పట్టి పెళ్ళి నిమిత్తమే పదివేలు ఖర్చయి ఉంటాయి.

మావయ్య స్థితిపరుడు. పొగాకు వ్యాపారంలో బాగా సంపాయించాడు. ఇద్దరంటే ఇద్దరే కూతుళ్ళు. పెద్దమ్మాయి వరం, రెండవ అమ్మాయి పార్వతి. మావయ్యకి ఇటూ ఇద్దరూ రెండు కళ్ళు. అతి గారాబంగా పెంచాడు.

పెళ్ళయిపోయింది. నాన్నా, అమ్మా, మావయ్య, అత్తయ్య మొదలైన పెద్దవాళ్ళంతా తీరుబడిగా కూర్చొని లోకాభిరామాయణం మొదలుపెట్టారు. వరలక్ష్మి భర్త సుగుణాలగ్గర్నుంచి పార్వతి పెళ్ళి విషయం వరకూ సాగింది చర్చ. నాన్న అన్నారు పార్వతికిప్పుడా మూడు ముళ్ళూ వేయించరాదని. మావయ్య పార్వతివైపు ముసిముసిగా నవ్వుతూ చూశారు. పార్వతి సిగ్గుతో కుంచించుకు పోయింది. చెంగున లేడిలా లేచి పారిపోయింది. మావయ్య నాతో అన్నాడు — "ఒరేయ్ రాజూ! పార్వతి గడుగ్గాయి. నిన్ను మూడు చెరువుల నీళ్ళు తాగించేయగలదు. ఎలా అదుపులో పెట్టుకుంటావో ఏమో!" చెప్పద్దూ, నాకూ చచ్చేటంత సిగ్గు పుట్టుకొచ్చింది. దానికి తోడు పెద్దవాళ్ళంతా నామీందే పళ్ళికిలించి నవ్వేశారు.

పార్వతినే చేసుకోవాలని నాకుంది. పార్వతి అందంగా ఉంటుంది. నాకన్నా అందంగానే ఉంటుందంటారు. నాకు సరైన జోడనిగూడా అంటారు. చిన్నప్పట్నుంచీ పార్వతంటె నాకు వల్లమాలిన సిగ్గు. ఏమాటా ఆమె ముందు అనేవాణ్ణిగాను. పెద్దవాళ్ళు మా యిద్దరికీ ఎంత చనువు నేర్పినా— అంతా వృథా అయిపోయింది. ఆమెకి కాస్త దూరంగానే తిరుగుతూండేవాణ్ణి. మావయ్య యింకా ఛలోక్తులు విసురుతూనే ఉన్నాడు. సిగ్గుతో అక్కణ్ణుంచి వెళ్ళిపోయాను.

త్రాత్రి చాలా పొద్దుపోయి యింటికొచ్చాను అందరి భోజనాలూ అయిపోయాయి. నిద్రకి ఉపక్రమించడం కూడా జరిగింది వరం వాళ్ళకి పొన్ను వెయ్యటానికి ఏర్పాటుల్లో ఉన్నారు కొందరు పెద్ద ముత్తయిదువలు భోజనం కావాలని ఎవ ళ్ళడగను ? అమ్మ హడావిడి యింతా అంతా గాదు అంతా తనచేతులమీదనే నడుస్తున్నట్టు వ్యవహ రిస్తోంది తెలిసినవాళ్ళన్నా—వాళ్ళన డగాలనిపించలేదు నాకు మొదట్నుంచీ కాస్త మొహమాటమ్మన్నానే చెప్పాలి నా కడుపులో రైళ్ళు పరుగెడుతున్నాయి అమ్మ సరదాలో మునిగిపోయి నన్ను మరచిపోయి నందుకు ఎంతైనా కోపం వచ్చింది ఇంక శరణ్యం హొటలు భోజనమే ననిపించింది కదల బోయాను నాన్న నా అవస్థ గమనించారు కాబోలు భోంచేశావాని అడిగారు లేదని తలూపాను ఆయనే చెప్పారు 'అందరూ హడావిడిలో ఉన్నారుగాని పార్వతి నడుగు వడ్డిస్తుంది అయినా యింత లేటుగా రమ్మని ఎవరు చెప్పారోయ్ నీకు'—అని కాస్త విసుక్కుని వెళ్ళిపోయారు పార్వతిని వడ్డించ మని అడగాలనిపించలేదు హొటలుకే వెడదామను కున్నాను

"రా బావా! వడ్డిస్తా" " అంది పార్వతి గుమ్మం దగ్గిర వయ్యారంగా నిలబడి. ఆమెవైపు చూశాను మాటాడకుండా !

"హయ్యో రాము ! వడ్డిస్తా రమ్మంటే అలా బొమ్మలాగా చూస్తావే ? త్వరగా రా !" వెళ్ళాను ఆమె వడ్డించింది నేను భోంచేస్తూండగా మాటల్లో దిగింది

"వర మక్కయ్య మొగు డెలా ఉంటాడు బావా ?"

"ఊఁ"

"నీ కెలా ఉన్నాడో చెప్పు ?" అంది కళ్ళు మిటకరిస్తూ

"సరిగ్గా చూళ్లేదు "

"కాయ్ ! . నువ్వు చూళ్ళేదంటే నమ్మతా ననుకున్నావా ?—నీకంటె బాగానే ఉంటాడు "

"కావచ్చు."

"వచ్చేమిటి మధ్య అంతే—మా వరం అదృష్ట వంతురాలు బావా ! చక్కటి భర్తని సంపా యించుకుంది "

"అవును" మంచినీళ్ళు తాగుతూ అన్నాను

"ఆయన కెంత ఆస్తి ఉందో తెలుసా ?"

"తెలియదు "

"నీ కసలేం తెలియవు" విసుక్కుంది పార్వతి

"పోని నువ్వు చెప్పరాదూ !"

"ఆయన పేరుపొందిన పెద్ద క్రిమినల్ లాయరు చిన్నవయస్సులోనే మంచిపేరు సంపా యించాడు దాదాపు వందెకరాల పొలముందిట చక్కటి మేడ, చిన్న కారు—అన్ని హంగులూ ఉన్నాయ్ మా వరం అదృష్టవంతురాలు గాక మరే మవుతుంది ?" నెయ్యిని పరధ్యానంగా వడ్డిస్తూ అంది పార్వతి

"నీళ్లమాదిరి నెయ్యిని పోస్తున్నావ్ చాల్లే యింక" హెచ్చరించాను

"పర్వాలేదు అంతా కలుపుకో "

భోజనం ముగించి చేతులు కడుక్కున్నాను బయట కెళ్లబోతూండగా పార్వతి కిళ్లీ అందిం

సుందరంఇంట్లో పార్వతి కనిపించేసరికి అతడు నిశ్చేష్టుడయ్యాడు.

కాని ఆ తరువాత అతడు తెలుసుకున్న గాథ

చింది తీసుకుని వచ్చేశాను

నిద్రపోటానికి పడుం వాల్చాను కళ్ళు మూసు కొన్నాను కాని నిద్ర రాలేదు పార్వతిమీద ఆలో చనలు యింకా పోలేదు!—పార్వతికి లోలోపల ఏవో కోరిక లుంటాయ్ లేకపోతే వాళ్లక్కయ్య భర్త గురించి, అతని హొదా గురించి యింత యిదిగా ఎందుకు చెప్పుతుంది ? బహుశా పార్వతిగూడా అటువంటి హొదాగలవాణ్ణే కోరుతుందేమో ? ఛ ఏమిటీ ఆలోచన ! నేను పుట్టిందగ్గ ర్నుంచీ అంతా అంటున్నారాయె పార్వతికి నేనే భర్తనని ఆ రాత్రి సరిగ్గా నిద్ర పట్టిందికాదు

ఆ తర్వాతరోజు అందరం కలిసి కనకదుర్గ గుడికి వెళ్లాం ముందు నూతనదంపతులు కొందరి పెద్దలతోబాటు మెట్లెక్కుతున్నారు వెనగ్గా నేనూ పార్వతి వస్తున్నాం పార్వతి ఏవో విషయాలు చెపుతుంది వాళ్ళ కాలేజి గురించి, కొంత రత్నాయిలగురించి, తన ప్రతిభ గురించి, తన మిత్రురాళ్లగురించి, ఆతర్వాత నా కథల పైన వాళ్లకున్న అభిప్రాయాలూ వరైనా వరైనా ఎన్నో చెపుతుంది విని ఊఁ కొట్టడం మాత్రం నావంతయింది

దారి మధ్యలో మాట మార్చింది పార్వతి తగ్గు స్థాయిలో అంది విని వినపడనట్టు—

"మన పెళ్లివిషయం కదిపారు విన్నావుగా ?"

"ఊఁ"

"చిన్నప్పట్నుంచీ అనుకునేవారట నువ్వూ నేనూ—"

"అవును" ఆమె అంత చనువుతీసుకోడం నాకు ఒకవిధంగా సంతోషమైనా దాన్ని ప్రకటించటం యిష్టంలేకపోయింది.

"అయితే బావా !" ఆమె ఆగిపోయింది

"ఊఁ అయితే ?" అడిగాను.

"నీకు నేనంటే యిష్టమేనా ?"

ఇంత నిర్మొగమాటంగా, నిర్భయంగా అడిగి నందుకు ఆశ్చర్యపోయాను

"చెప్పు బావా ?"

"పార్వతీ నువ్వు నిజంగా గడుగ్గాయివే సుమా!" అనేశాను తర్వాత నవ్వేశాను

"నాకు కావాల్సింది జవాబ బావా ?" సీరి యస్‌గా అడిగింది

పార్వతి ముందు నేను ఆడపిల్లనైపోయాను

"పెద్దాళ్ళ యిష్టాన్ని కాదనలేను పార్వతీ !"

"అంటే నీ అభిప్రాయం, నన్ను చేసుకోవాలనే గదూ !" సిగ్గువిడిచి అడిగినట్లనిపించింది

"అవును అది సరే గాని నీకింత చనువు ఎవరు నేర్పారు ?"

"కాని బావా ! నీ అభిప్రాయం మార్చుకోటం మంచిది అసలే లేతహృదయం నీది ఏమైనా జరిగితే ఓర్చుకోలేవు" అంది ముసిముసిగా నవ్వుతూ.

నా నెత్తిని పిడుగు పడినట్టయింది !—అంత లోనే సర్దిపెట్టుకున్నాను నవ్వులాటకి, సరదాకి, నన్ను ఏడిపించటానికి అందేమోనని

ఇద్దరం మౌనంగా మెట్లెక్కి ఆలయం చేరు కున్నాం గుడిగంటలతోపాటు పార్వతిమాట నా చెవుల్లో రింగుమంటూనే ఉంది నవ్వేసి వూరు కున్నాను

నా సెలవు అయిపోయింది తిరిగి వెళ్లిపోటానికి పెట్టే బేడా సర్దుకుంటున్నాను అమ్మావాళ్ళు రెండు రోజులుండి వస్తామన్నారు మావయ్యకి చెప్పాను వెడుతున్నానని పార్వతి కనుపించలేదు చెపుదా మంటె తీరా రిక్షా ఎక్కబోయేముందు పార్వతి అవతలి గదిలోకి వెళ్లినట్టు గమనించాను రిక్షా దిగి గబగబా ఆ గదిలోకి నడిచాను పార్వతిముందు నిలబడ్డాను

"వెళ్లిపోతున్నావటగా ?" అంది జడ అల్లు కుంటూ

"అవును అది చెబుదామనే వచ్చాను పార్వతి పెళ్ళిగూడా అట్టే లేదు వస్తాను మరి" అని గబగబా వాగేశాను

"ఒక్క నిమిషం !" అంటూ జడని వయ్యా రంగా వదిలేసి బీరువా దగ్గరికి వెళ్లింది ఏదో పుస్తకం తీసింది దాన్లోని కవరు నాచేతి కిచ్చింది "ఇది రైల్లో కూర్చున్నతరువాత చదువుకో బావా ! ఈమధ్యలో విప్పకు ఎప్పుడైనా వీలు చిక్కితే, వ్రాయాలనిపిస్తే ఒక ఉత్తరంముక్క వ్రాయి సంతోషిస్తా" అంది

నేను నవ్వుకుంటూ వచ్చేశాను రిక్షా ఎక్కాను స్టేషన్లో దిగాను రైలు కదిలింది! పార్వతి నా కళ్ళ ముందు మెదిలింది ఆమె యిచ్చిన కవరు చించాను చదవడం మొదలెట్టాను

"బావా !

నీకు ఎన్నాళ్ళనుంచో చెపుదామనుకుని దాచి పెట్టుకున్న విషయం యిప్పుడు వ్రాయక తప్ప లేదు అంత్యనిష్ఠూరం కంటె ఆదినిష్ఠూరం మంచిదన్నారు వ్యక్తిగా చలామణి అవుతున్నా మంటే మనకి కొన్ని అభిరుచులూ, ఆశయాలూ ఉంటాయి ఎంత దాచిపెట్టుకున్నా దాగవు పైగా దాచుకోవాలని ప్రయత్నించడంవల్ల ప్రయోజనం లేకపోగా ప్రమాదం జరుగుతుంది అసలు విష యాన్ని మరిచి ఏవిటో వ్రాస్తున్నా

నీకూ నాకూ పెళ్లిచెయ్యాలని మనవాళ్లంతా అనుకుంటున్నారు ఇది నీకూ నాకూ తెలుసు కాని యీ పెళ్లి జరిగితే మనం దంపతులుగా సుఖ పడటం కల్ల బావా ! ఆశ్చర్యపడకు

నాకు కొన్ని అభిరుచు లున్నాయి హాయిగా బ్రతకాలి, కారుల్లో తిరగాలి; మేడల్లో ఉండాలి లాంటి కోరికలుండటం నిజంగా నీ దురదృష్టం. నీ గుమాస్తాగిరి నాకు తృప్తి నివ్వదు—నీకూ నాకూ

(58-వ పేజీ చూడండి)

కథ కాని కథ

జరిగిన కథ
(మొదటి బహుమతి రు. 10 లు)

ఒకరోజు సాయంత్రము మా చెల్లెలిద్దరూ దేని మీదో హోరాహోరీగా వాదించుకుంటున్నారు నేను రాగానే యిద్దరూ నా దగ్గరకొచ్చి తీర్పుకోసము నిల బడ్డారు ఏమిటీ అసలు సంగతి? ఎందుకు వాదించు కుంటున్నారు అని నే నడిగాను మా చిన్న చెల్లి అడిగిందే తడవుగా చర్రున ముందుకొచ్చి 'మాడక్కా పత్రికలో పడిన "80 రోజులలో భూప్రదక్షిణం" కథ నిజంగా జరిగిన కథంటే కృష్ణ ఒప్పుకోవడంలేదు" అంది 'నీకెలా తెలుసే? అది నిజంగా జరిగిన కథని" అని నే నడిగాను 'తెలిదేంటి! ఆ 'కథముందు తాటి కాయలంత అక్షరాలతో "జరిగిన కథ" అని ప్రతి వారమూ అందరికీ తెలియడానికే వ్రాస్తున్నారు కదా!' అన్నది మా చెల్లెలు

కె లక్ష్మి (గుంటూరు)

* * *

అబ్బాయి తెలివి
(రెండవ బహుమతి రు. 5 లు)

మాకు ప్రైవేటు మాష్టరు ఒకాయనుండేవారు. ఆయన ట్యూషన్లు చెప్పడమేగాకుండ వైద్యం కూడ చేసేవారు అందుచేత వారింట్లో ఎప్పుడూ తేనె ఉంటుండేది ఒకరోజు మాకు సైన్సులో పదార్థ సంకోచ వ్యాకోచములను గురించి పాఠ్యం చెప్పుతూ 'పదార్థములు వేడికి వ్యాకోచమందును' అన్నారు ఇంతలో ఎవరో మందుకోసం వచ్చారు పాతమాసి మందు ఇవ్వడానికివెళ్ళి తేనె సీసీచూచు కొంటే ఉదయం నిండుగావున్నది సగానికి కూడ తక్కువగా ఉంది ఎవరు త్రాగారు? అని మాష్టరు కేకలు వేసుకొంటున్నారు ఎవరు త్రాగింది తెలిక ఇంతలో మాష్టరుగారి మూడవ కొడుకు కిష్టయ్య తప్పి 'పదార్థాలు చలిగాలికి సంకోచిస్తాయిగా నాన్నా అందుచేత ..' అన్నాడు మేమంత ఘొల్లున నవ్వాం నాకీ కొంటె తనానికి మాష్టరు గూడా నవ్వారు.

జి. వి. శేష్ (గుంటూరు)

* * *

చందాల జాబితా
(రెండవ బహుమతి రు. 5 లు)

గత సంవత్సరము సంక్రాంతి పండుగకు భోగి మంట వేయుటకు మేము మా పేటలోనివారి నందరిని చందాలు అడిగాము కొంతమంది ధన రూపముగాను, మరికొందరు వస్తు (కర్రలు, మొద్దులు మొదలగు) రూపంగాను యిచ్చారు మా మిత్రుడు చందాదారుల పేర్లు, వారిచ్చిన వస్తువులను, జాబితాను తయారుచేసి మాకు చూపించినాడు

మేము ఆ జాబితాను చూడగా అందులో ఒక పేరు యిలా ఉన్నది "గురవయ్యగారు ఒక పెద్ద మొద్దు" ఇది చదివిన నాకు, మా మిత్రులకు నవ్వు రాకుండా ఉండలేదు ఎప్పుడైనా సంక్రాంతి పండగ అంటే నాకు ఈ సంఘటన జ్ఞాపకము వస్తూ ఉంటుంది

పిలెవు శ్యామసుందరరావు (చీరాల)

* * *

"అక్కుజం" అంటే అర్థం?
(రెండవ బహుమతి రు. 5 లు)

ఆ రోజున తెలుగు క్లాసులోకి "డి యి ఓ" వచ్చాడు మా తెలుగు మాష్టర్ని పాఠం చెప్పి పిల్లల్ని కొన్ని ప్రశ్నలు వేయమన్నాడు మా మాష్టారు అసలే గడబిడ మనిషి, అధికారులొస్తే మరి కాస్త యెక్కువవుతుందా నుగుణం పాఠం చెప్పి ప్రశ్నలు వేయడం మొదలుపెట్టారు సహజంగా అధికారు లొచ్చినప్పుడు క్లాసులో బాగా తెలివిగలవాళ్ళను ప్రశ్నించడం ఆయన కలవాటు అలవాటు ప్రకారం సత్యన్నారాయణరావు అనే విద్యార్థి సిద్ధంగా కూర్చున్నాడు ఈ లోపల మాష్టారి నోటినుండి ఒక పేరు రానేవచ్చింది తిరిగిమాస్తే క్లాసు మొత్తంలో మొద్దబ్బాయి నారాయణరావు నిల్చుని ఉన్నాడు. వాడు కూడా మాతోబాటు తెల్లమొహం వేశాడు. "అక్కుజం" అంటే అర్థ మేమిటిరా ?" అన్నారు మా శాష్ట్రు తన నోటినుండి జారిన తప్పును కప్పిపెట్టుకొనడం కొరకు, వాడు సందేహించకుండా "మేనకోడలండీ" అన్నాడు దాంతో మా మాష్టారి ముఖాన ప్రేతకళబడింది ఇంతలో డి. ఇ. ఒ. "ఎట్లా ?" అని విద్యార్థిని ప్రశ్నించాడు అందుకు వాడు "అక్క—అక్కనుండి జ— పుట్టినది కాబట్టి మేనకోడలు పంకజంలాగేనండీ అన్నా డతిధైర్యంతో "వెరిగుడ్" అని మా మాష్టారితో కరచాలనం చేసి వీడ్కోలు పుచ్చుకున్నాడు మా మాష్టారి ప్రాణాలు కుదుటబడినై "పొరపాటున నోరు జారినందుకు అవాకులో, చవాకులోవాగి పరువు నిల బెట్టావురా" అంటూ వాడి వీపున చక్కటి చరిచే సరికి పిల్లలంతా గొల్లుమన్నారు

బి యస్ యల్ పి దేవి (గుంటూరు)


* * *

కొడుకు చదువు
(రెండవ బహుమతి రు 5 లు)

అని నేను బి యస్ సి చదివేరోజులు ఒక రోజున మారూమ్మేటు నాన్నగారు తమ పుత్రుణ్ణి చూడ్డానికని వచ్చారు తీరా ఆయన వచ్చే సమ యానికి మా రూమ్మేటు బజార్లో ఏదో పనివుండి వెళ్ళాడు నేను వాళ్ళనాన్నగారు మా చదువును గురించి మాట్లాడుకొంటున్నాము ఈమధ్యలో వాళ్ళ నాన్నగారు వాళ్ళ అబ్బాయి పుస్తకాలు తిరగ వేస్తున్నారు ఇంతలో ఆయనకు టైమ్— టేబిల్ కార్డు ఒకటి దొరికింది అది ఆయన చూచాడు ఆయనలో క్షణక్షణానికి మార్పులు రాసాగాయి ఆయన కోపంతో, వేలకు వేలు తగ లేసి చదువు చెప్పిస్తుంటే వీళ్ళు సినిమా తార లను గురించా చదువుతున్నది అని చిందులు త్రొక్కుతున్నారు ఆ టైమ్‌టేబిల్ కార్డులో ఇలా ఉంది: ఫస్టువర్ సరోజాదేవి, సెకండవర్ మాలాసిన్హా, థర్డవర్ వహీదా రహమాన్, ఫోర్తవర్ జమునఅని వ్రాసివుంది ఇంతలో వాళ్ళఅబ్బాయివచ్చాడు. సినిమాల్లోలాగ తిట్లు, క్షమాపణలు జరిగిపోయాయి. ఇంతకూ అసలువిషయ మేమిటంటే, అతగాడు ఒక్కొక్క సబ్జక్టుకి ఒక్కొక్క సినీ తార ఫోటో వేసి ఆ ఆ అవర్లలో ఆ సినీతార ఫోటో వేసుకొన్నాడు.

వేమూరి సూర్యప్రకాశరావు (ఉండవల్లి)

★



ఆంధ్రవిశ్వవిద్యాలయం (వాల్తేరు) విద్యార్థులభవనంలో ఇటీవల ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య విశ్వకవి రవీంద్రుని చిత్రపటం ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డా॥ ఎ. ఎల్. నారాయణను కూడా చిత్రంలో చూడవచ్చు

మనమూ-మనరాష్ట్రం — కౌండిన్య


అభ్యర్థుల నిర్ణయానికి కాంగ్రెసు పార్టీ ఆర్భాటం: చట్టాలున్నా యథేచ్ఛగా సాగుతున్న కల్తీ వ్యాపారం

ప్రతిదాని ఆర్భాటంగా చేయడంలో ఆదినుంచీ కాంగ్రెస్‌కు పెట్టిందిపేరు వార్షికంగా జరిగే మహాసభకు ఎన్నేసి లక్షల ఖర్చు ఎంతెంత హంగామా చూస్తూనే ఉన్నాం అధికారంలోఉన్న పార్టీ కూడా అవడంచేత ఇప్పుడిది ఇంకాస్త ఎక్కువ మోతాదులో సాగుతోంది ఈమధ్య ఆంధ్రలో అభ్యర్థుల అర్హతా వర్హతలు ఆరాతీయడానికి వెళ్ళిన ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులు ప్రజాభిప్రాయ సేకరణ పేరుతోవెళ్ళిన ప్రతిచోటా పెద్ద తిరునాళ్ళు చేశారు కొన్నిచోట్ల ఆవేశాలు అతిరేకమై ఇంచుమించు కొట్లాట పర్యంతం అయింది ఊళ్ళూరూ తిరిగి ఇంత కష్టపడి సిఫార్సులు పంపితే అవి పక్షపాతంతో చేసిన సిఫార్సులని కొందరు పరిశీలకులకు నింద తప్పలే

తతిమ్మా పార్టీలన్నీ గుట్టుచప్పుడుగా అభ్యర్థుల్ని నిర్ణయిస్తూంటే కాంగ్రెస్ మాత్రం లేనిపోని హైరాణపడుతోంది శాసనసభ పార్లమెంటు స్థానాలకు దరఖాస్తులు ఆహ్వానించడం ఇదివరకు కూడా ఉంది అయితే ఆ వచ్చిన దరఖాస్తులను ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలించి తమకు అర్హులుగా తోచినవారి జాబితా తయారుచేసి కేంద్ర పార్లమెంటరీబోర్డుకు పంపేవి అలా చేస్తే ప్రజాభిప్రాయంతోటే క్రింది అంతస్థు కాంగ్రెస్ సంఘాల అభిప్రాయంతోటే నిమిత్తం లేకుండా పై వారు తమ ఇష్టం వచ్చిన వారిని అభ్యర్థులుగా పెట్టారన్న అపవాదు వస్తుందేమోనని ఇప్పుడీ కొత్త పద్ధతిని అంటే పరిశీలకులనుపంపి మండల జిల్లా కాంగ్రెస్ సంఘాల అభిప్రాయాన్ని పంచాయతీ సమితి అధ్యక్షుల అభిప్రాయాన్ని తెలుసుకొనే పద్ధతి అనుసరించారు ఈ మండల జిల్లా సంఘాలు పంచాయతీ సమితి అధ్యక్షులు తెలిపేది నూటికి నూరుపాళ్ళ ప్రజాభిప్రాయమని చెప్పడానికి వీలులేదు ఈ అందరూ ఏకగ్రీవంగా తమ అభిప్రాయం తెలిపిన అభ్యర్థికి సరాసరి కేంద్ర పార్లమెంటరీబోర్డుదాకా టిక్కెట్ అందుతుంది అన్నారు కాని ఆ ఏకగ్రీవత చాలా చోట్ల లేదు ఉదాహరణకు మెదక్ కర్నూలు జిల్లాలు తీసుకోవచ్చు మెదక్ జిల్లాలో మండల సంఘాలు పంచాయతీ అధ్యక్షులు ఏకగ్రీవంగా జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ నరసింహారెడ్డి అభ్యర్థిత్వం బలపరచగా జిల్లా కాంగ్రెస్ కొట్టిపారవేసింది ఇలా కొట్టివేయడం ముఠాతత్వంతో వ్యవహరించడమేనని ఉప ముఖ్యమంత్రి శ్రీ రంగారెడ్డి బయటపడి విమర్శించారు వారి విమర్శ సబబే ననుకుంటే ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్యకు కూడా కాంగ్రెస్ టిక్కెట్టు లభించదు ఆయన పోటీ చేసే కోడుమూరు నియోజకవర్గంలో 60 మంది పంచాయతీ అధ్యక్షులలోనూ 58 మంది వ్యతిరేకించారు అయినా జిల్లా కాంగ్రెస్ కార్యవర్గం శ్రీ సంజీవయ్య అభ్యర్థిత్వాన్ని 18—2 వోట్ల తేడాతో బలపరిచింది పంచాయతీ అధ్యక్షుల అది ప్రజాభిప్రాయమని జిల్లా కాంగ్రెస్‌ది పార్టీ అభిప్రాయమని అనుకుంటే ఇక్కడ ప్రజాభిప్రాయాన్ని త్రోసి రాజన్నట్లేకదా

అభ్యర్థుల నిర్ణయమన్నది కేవలం పార్టీకి సంబంధించిన వ్యవహారం దీన్ని పార్టీ సంఘాలకు మాత్రమే పరిమితం చేయకుండా అనవసరంగా పంచాయతీఅధ్యక్షులను ఇరికించారు ప్రజాభిప్రాయాన్ని కూడా తెలుసుకోడం ముఖ్యమని అనుకున్నట్లయితే అందుకు పరిశీలకులను పంపి ఇంత హంగామా చేయాల్సిన పనిలేదు దరఖాస్తులు పంపేవారు తమ అభ్యర్థిత్వాన్ని ఎంతమంది పంచాయతీ అధ్యక్షులు ఎన్ని మండల సంఘాలు బలపరుస్తున్నాయో తెలుపుతూ వారి వారి సంతకాలు చేయించి పంపమంటే సరిపోయేది లేదా ప్రదేశ్ కాంగ్రెస్ తమకు అందిన దరఖాస్తులను ఆయా నియోజకవర్గాలలోని పంచాయతీ అధ్యక్షులకు మండల సంఘాలకు జిల్లా కాంగ్రెస్‌లకు పంపి వారి అభిప్రాయాన్ని వ్రాతపూర్వకంగా తెప్పించిఉన్నా పరిశీలకులముందు పార్టీల గొడవ, పరస్పర దూషణలు ఆవేశప్రదర్శనలు తప్పిఉండేవి.

(25—వ పేజీ చూడండి)



అణ్వస్త్రాలు తయారైన తర్వాతలో చేసిన పరీక్ష

రష్యాచే అణ్వస్త్ర పరీక్షల పునఃప్రారంభం: తటస్థరాజ్యాధినేతల ఆందోళన

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల ఒప్పందం కోసం రష్యా అమెరికాలు అక్టోబర్ 1958 నుంచీ జెనివాలో సమావేశాలు జరుపుతూనే ఉన్నారు ఇంచుమించు అప్పటినుంచీ అమెరికా తన అణ్వస్త్ర పరీక్షలు ఆపు చేసింది, జెనివా సమావేశం ఒక నిర్ణయానికి రానప్పుడే, (లేక రష్యా తిరిగి అణ్వస్త్రపరీక్షలు ప్రారంభించినట్లయితే) అణ్వస్త్ర పరీక్షలు పునఃప్రారంభం కాగలవని ప్రకటించింది

రహస్యంగా అణ్వస్త్రపరీక్షలు జరపడానికి వీలులేకుండా ఒక 'పరిశీలన సంఘం' ఏర్పరచాలని అన్ని పక్షాలవారూ ఒప్పుకున్నారు కాని, వివరాల విషయంలో అంగీకారం అసలు కుదరనేలేదు

ఒకవైపు బెల్‌గ్రేడ్‌లో తటస్థ రాజ్యాల సమావేశం జరుగుతూ ఉండగానే రష్యా అణ్వస్త్రపరీక్షలు తిరిగి ప్రారంభమవగలవని కృశ్చేవ్ ప్రకటించారు. వెంటనే కొన్ని అణ్వస్త్రాలు పేల్చివేశారు కూడా. బెర్లిన్ సమస్య తీవ్రమయి ప్రపంచ యుద్ధానికి దారితీసే ప్రమాదం ఉండడం వల్లనే ఆత్మరక్షణకోసం తాము ఈ నిర్ణయానికి వచ్చామని కృశ్చేవ్ అన్నారు

రష్యా అమెరికాలు రెండూ తటస్థదేశాల సదభిప్రాయం కోసం ప్రాకులాడుతున్నట్లు ఊహించడం కొందరికి పరిపాటి అయిపోయింది సరిగ్గా బెల్‌గ్రేడ్ సమావేశం జరుగుతూ ఉండగా రష్యా ఈ ప్రకటన చేయడం తటస్థరాజ్యాల అభిప్రాయానికి రష్యా ఎంత విలువ కడ్తోందో తెలుపుతోంది

మాస్కోలో రష్యా భారత దేశాల మైత్రి పెంపొందించటానికి ఏర్పరచిన సభలో శ్రీ నెహ్రూ చేసిన ఉపన్యాసంలో ఈ భావం ప్రతిధ్వనించింది తటస్థంగా ఉండి ఇరువైపుల వారి మైత్రినీ సంపాదించవచ్చునేమో కాని అగ్రరాజ్యాల నిర్ణయాలు ఈ విధానంవల్ల ఎంతవరకూ మారుతాయనేది సందేహాస్పదమైన విషయం



మాస్కోలో శాంతి–సోవియట్ దేశాల స్నేహ చిహ్నంగా జరిగిన బహిరంగసభలో శ్రీ నెహ్రూ, శ్రీ కృశ్చేవ్ మొదలైనవారు

మనమూ మనదేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

మింగడం: అందుకు ఆటంకములు

ఆహారం జీర్ణకోశంలో ప్రవేశించడం, నోటి ద్వారానే జరగాలి నోరు, శ్వాసకోశానికీ, జీర్ణకోశానికీ ఉమ్మడి ప్రాంగణం అల్లానే మెడలోకూడా శ్వాసనాళాన్నీ, ఆహార నాళాన్నీ, శిరస్సునుంచి వచ్చే నరములనూ, అక్కడకు పోయివచ్చే రక్తనాళములనూ, ఆ శిరస్సును కదిలించే కండరములనూ, వీటన్నింటినీ భరించే ఉమ్మడి ఉపాంగము

ఆహారం నోటిలోకిపోంగానే దంతముల కింద నలిగి, ఉమ్మినీరుతో జిగురెక్కి కొంతవరకు జీర్ణమై ముద్దగా మారుతుంది దవడలలోనూ, నాలుకలోనూ, ఫేరింగ్సులోనూ వుండే కండరముల సంకోచ వ్యాకోచములవల్ల, ఆ ముద్ద గరాటే ఆకారం గల ఫేరింగ్సులోకివెళ్ళి, వెనక్కూ క్రిందికీ జారి "ఈసొఫేగస్" అనే కండరములతో నిర్మించబడిన నాళంలోకి ప్రవేశిస్తుంది ఈ నాళానికిముందు, లేరింగ్సు (శబ్దపేటిక) వున్నది వెనక వెన్నుపాములో కంఠభాగము వున్నది అది వెనక్కూ ముందుకూ కదలదు ఈసొఫేగస్ రబ్బరు గొట్టంలాగా గుండ్రంగా వుండదు దాని వెనుక గోడ ముందు గోడను అంటుకుని వుంటుంది గాలిలేని సైకిల్‌ట్యూబుతో దీనిని పోల్చవచ్చును ఈ కారణంచేత దీని ద్వారం గుండ్రంగా వుండక కోటు బొత్తాం రంధ్రంలాగా వుంటుంది ముద్ద యిందులోకి పోయినప్పుడు, ముద్ద ఆకారమును బట్టి యీ గొట్టం విస్తరిస్తుంది అప్పుడు ముందున్న లేరింగ్సు, కొయ్యపెళ్ళలాగా వంగనిదైతే కష్టంగదా! కాని లేరింగ్సులో శల్యములు ఉక్కుబద్దల్లాగా అదిమినప్పుడు వంగి అదిమే శక్తిపోగానే యథాస్థితినిపొందే కార్టిలేజ అనే శల్యవిశేషముతో నిర్మింపబడినవి ఇందువల్ల అన్నంముద్ద ఈసొఫేగస్ పై ద్వారంలో ప్రవేసిస్తున్నప్పుడు లేరింగ్సువంగి ఈసొఫేగస్ ద్వారం గుండ్రంగా కావడానికి వీలు కలిగిస్తుంది కొండ నాలుక వెనుక, నాసికా నాళముల లోపలి ద్వారములున్నవి ఆహారం అందులోకి పోగూడదు అల్లా జరగకుండా కొండనాలుకఉండే అంగిలిలో మెత్తని భాగంపొగి ఆ ద్వారములను మూసివేస్తుంది లేరింగ్సు పై ద్వారమును గ్లాటిస్ అంటారనీ, దానిమీద ఆ ద్వారమునుమూసే నాలుక ఆకారంగల నిర్మితిని ఎపిగ్లాటిస్ అంటారనీ, యిదివరకే

(54-వ పేజీ చూడండి)

గొంతునొప్పి: కొన్ని రోగములు

(గత సంచికతరువాయి)

ఒక్కొక్కప్పుడు ఫేరింగ్సు వెనుకప్రక్క ఏబ్సెస్ (చీము బుగ్గ) ఏర్పడి గొంతులో నొప్పి యేర్పడుతుంది ఇది బాగా తేలేవరకు తెలియదు ఈ స్థితి యేర్పడగానే మెడ కదలించడం కష్టమవుతుంది ఈ లక్షణం, మెనింజైటిస్‌లోనూ ఉంటుంది ఇది చాలా ప్రమాదకరమైన లక్షణం ఈ లక్షణం యేర్పడగానే వెంటనే వైద్య సహాయం పొందాలి ఫేరింగ్సు వెనుక వైపున ఏబ్సెస్, కంఠ ప్రదేశంలోకి ఉబికి ఆహార శ్వాసద్వారములను, కొద్దిగానో పూర్తిగానో అటకాయించినందున, శ్వాస తీసుకోడం కష్టం అవుతుంది కంఠస్వరం మారిపోతుంది ఈ స్థితి సాధారణంగా చిన్న పిల్లలలో ఏర్పడుతుంది వెంటనే తెలుసుకుంటే పెన్సిలిన్ వంటి క్రిమిసంహారకౌషధములతో నమసిపోయేటట్లు చేయవచ్చును కాని, ఒకమాటు చీము బుగ్గ ఏర్పడ్డతరవాత శస్త్రచికిత్సతో దానిని చీల్చి చీము బయటికి వెడలనంపవలసి వస్తుంది

గొంతునొప్పితో ఆరంభించి, మెడంతా వాచిపోయే స్థితి మరిఒకటి వున్నది అది భయంకరమైనది పెద్దపెట్టున జ్వరం, నంథి, గుబులు గుబులుగా చలి ఏర్పడుతవి తగిన చికిత్స జరగకపోతే, రెండురోజుల్లో ప్రాణమోసం యేర్పడుతుంది అదృష్టవశాత్తు ఈ రకమైన వ్యాధి చాలా సకృతు శక్తిమంతములయిన క్రిమి సంహారకౌషధములున్న యీ రోజుల్లో ప్రాణమోసం నివారించడానికి వీలుకలుగుతున్నది అయితే ఇన్‌ఫ్లమేషన్ ముదిరి చీము యేర్పడకముందే జాగ్రత్తపడాలి

క్రమంగా యేర్పడి, అంతకంతకు అధికమయ్యే గొంతు నెప్పికి సాధారణ కారణం కంఠగతమైన "కేన్సరు" మ్యూకస్ మెంబ్రేను లోపొరల ననుసరించి యేర్పడే విషగ్రంథిని "కేన్సరు" అంటారు కంఠంలోవుండే భాగములలో ఎక్కడయినా కేన్సరు యేర్పడవచ్చును కాని సాధారణంగా ఏపిగ్లాటిస్ (శ్వాసనాళమును మూసివుంచే తలుపు వంటి నిర్మితి) క్రింది వైపున, లేరింగ్సు (శబ్దపేటిక) పొరలలోనూ, టాన్సిళ్ళమీదా నాలుక మూలంలో కేన్సరు యేర్పడుతూ వుంటుంది ముందు గొంతునొప్పి యేర్పడుతుంది క్రమంగా మింగడం కష్టమవుతుంది మెడలో లింఫ్‌గ్లాండులు పెద్దవై రాళ్ళలాగా వుంటవి ఆదిలో గొంతు నొప్పి భరించదగినదిగా వున్నందున, నిర్లక్ష్యంచేసి, ఏ చికిత్సాచేయడానికి వీలులేనిస్థితిలో రోగులువస్తారు డీప్—ఎక్స్‌రే, రేడియం చికిత్సలతో తొందరగా మేలుకుంటే, ఈ వ్యాధిని పూర్తిగానే నివారించవచ్చును

ఒక్కొక్కప్పుడు క్షయవ్యాధిలో ఫేరింగ్సులో పుండు ఏర్పడుతుంది ఈ పుళ్ళు సిఫిలిస్‌లో పుళ్ళలాగే వుంటవి కాని, క్షయకు ఫలితంగా యేర్పడే రక్తక్షీణతవల్ల యివి ఎర్రగా వుండవు పాలిపోయివుంటవి చాలా నెమ్మదిగా యివి పెద్దవౌతవి వాటిలోనుంచి వచ్చే రసిలో క్షయ క్రిములు నుంచి వచ్చే రసిలో క్షయక్రిములు తరుచు మైక్రొస్కోప్ సహాయంతో చూడవచ్చును కాని అది వైద్యులకు మాత్రమే సాధ్యం ఊపిరితిత్తుల్లోనో, శరీరం యితరప్రదేశములలోనో క్షయ యేర్పడి దానిఫలితంగా యీ పుళ్ళు యేర్పడతవి ఇది ఏర్పడేటప్పటప్పటికే క్షయ ముదిరిపోయిందనే అనుకోవాలి చికిత్స వైద్యులకు మాత్రమే సాధ్యము మంచిగాలి వెలుతురూవున్న చోట నివసించడం, వాక్పారిశుధ్యం పుష్టికరమైన ఆహారం తీసుకోడం, వెంటనే నిపుణులవద్ద తగిన చికిత్సపొందడం అవసరం

టైఫాయిడ్, మశూచికం, తడపర, స్కార్లెట్ జ్వరంవంటి అనేక విషజ్వరాలలో గొంతునొప్పి మింగడంలో కష్టం యేర్పడవచ్చు

1 గంతుకలో నొప్పి, పూత

2 మింగడం కష్టం, ఎంత ప్రమాదకరములయిన లక్షణములో చెప్పడానికి వీలులేదు సమర్థుడైన వైద్యుడు, నిపులంగా పరీక్షించి ఫలానా వ్యాధి అని నిర్ణయానికి వచ్చేవరకూ ఈ లక్షణములు యేర్పడిన రోగి నిద్రపోరాదు వ్యాధి నిరూపణఅయి ఆ లక్షణములు అంతరించేవరకు చికిత్స మానరాదు

★


మోహనాంగులు మోజుపడేవి
బిన్నీవారి
శుద్ధ పట్టు చీరలు
మెత్తటి పట్టు, జార్జెట్లలో లభించును

హరివంశము

మహానందుడు వాకిట నున్నాడు ఆ వచ్చినవా రెవరో అతనికి తెలియలేదు అతడు అడిగినాడు "అయ్యా తమ రెవ్వరు ?" వారికి నవ్వు వచ్చి నది వారిలో రాజపురుషవేషమున నున్న యతడు తన నేస్తకానిని సంబోధించి "వాచాలా! మన మెవ్వరము ?" అనినాడు అప్పుడు ఆ వచ్చిన ఇద్దరిలో ఒక్కడు వాచాలుడని మహానందునకు తెలిసినది వాచాలుడు ఆ రాజపురుషుని ప్రత్యుత్త రించినాడు "మహారాజా ! మనము వాసుదేవు లము" మహానందునకు ఆశ్చర్య మైనది ఇప్పుడు సాందీపనివద్ద శిష్యరికమునకు ఒక్క వాసుదేవుడు వచ్చెను మరియు యిప్పుడు ఇంకొక వాసు దేవుడు బయలుదేరినాడు అంతలో ఆ వాసు దేవుడు వాచాలుని మరల నిట్లు ప్రశ్నించినాడు "వాచాలా ! మనము ఏమి వాసుదేవులము ?" వాచాలుడు ఇట్టి ప్రత్యుత్తర మిచ్చినాడు 'మనము పౌండ్రక వాసుదేవులము"

మహానందుడు 'అట్లులా ?' అనినాడు "ఏమి పనిమీద యిచ్చటకు వచ్చినారు ?" అని ప్రశ్నించి నాడు

"వాచాల ! చెప్పుము మనము వచ్చిన పని యేమో ఈయనకు తెలియదువలె నున్నది!"

"వాసుదేవ ! చెప్పుచున్నాను బ్రాహ్మణా! ఈయన ఆచార్య సాందీపనియొద్ద శిష్యరికము చేయగా వచ్చినారు మేము లోపలికి పోవు చున్నాము"

మహానందుడు వారిని వారించినాడు "మీరు అట్లుల పోరాదు నేను యిక్కడ ఎందులకు ఉన్నాను నన్ను అడుగవలయును "మహానంద ! మేము లోపలకు పోవచ్చునా ! సాందీపని మమ్ము అనుగ్రహించునా" అని అడుగవలయును అప్పుడు నేను పోయి ఆయనకు చెప్పి వత్తును "ఆయన రమ్మనినచో సరియే ! లేదో ఇచ్చటినుండియే వెనుకకు తిరగవచ్చును" అనినాడు

"వాచాల ! మనము వెనుకకు తిరిగిపోవుటకు వచ్చితిమా ? ఆచార్య సాందీపనితో మాటాడ వలయునని వచ్చితిమి ఆయనవద్ద విద్యలు అభ్య సింపగా వచ్చితిమి అవునా ! కాదా !"

"అవును ! వాసుదేవా ! ఆచార్య సాందీపనిని చూడ వచ్చితిమి ఆయన వద్ద విద్యలు అభ్య సింపగా వచ్చితిమి!"

"మరి ఈ బ్రాహ్మణుని లోనికిపోయి మనము విజయముచేసినామని చెప్పి రమ్మనుము"

"బ్రాహ్మణ ! మేము వచ్చినామని ఆచార్య సాందీపనికి చెప్పి రమ్ము"

మహానందునకు వారి వ్యవహారమును చూడగా నవ్వు వచ్చినది. ఆశ్చర్యమును వేసినది అతడు ఆశ్చర్యమును ముఖమునో చూపించినాడు. ప్రకాశ ముగా నవ్వినాడు

"వాచాల ! ఈ బ్రాహ్మణుడు నవ్వుచున్నాడేమి!"

"బ్రాహ్మణ ! నీవు నవ్వుచున్నావేమి !"

"ఏమి చేయమందువు నాపేరు మహానందుడని చెప్పితిని కదా ! మిమ్ము చూడగా ఆనందము కల్గి నది అందుకు నవ్వితిని సరిపోయినదా !"

"వాచాల ! మహానందబ్రాహ్మణుడు ఇంకను ఇక్కడనే ఉన్నాడేమి ! ఆచార్య సాందీపని వద్దకు మమ్ము తీసుకుపొమ్మనుము"

"మహానంద బ్రాహ్మణ ! వాసుదేవుని ఆజ్ఞను విన్నావుకదా !"

"వినుటయే కాదు చూచుచు గూడ ఉన్నాను"

"వాచాల ! అయిన మన ఆజ్ఞను పాలించ మనుము"

"మహానంద బ్రాహ్మణ ! మన ఆజ్ఞను పాలిం చుము"

మహానందునకు నవ్వు పొట్టచెక్క లగుచున్నది "సాందీపని ! వీ రెవరో నీకు మంచి శిష్యులు వచ్చినారయ్యా" అనుచు లోపలికి పోయినాడు



సాందీపని విద్యామందిరమున వేదమాతను, గాయ త్రినిగురించి శిష్యులకు ఉపన్యసించుచున్నాడు మహానందుడు ఆ తీరున రాగా ఆయనకు ఆశ్చర్య మైనది

"ఏమి మహానంద !"

"వాసుదేవుడటయ్యా ! సాందీపని ! పౌండ్రక వాసుదేవుడు ! నీదగ్గర శిష్యరికము చేయగా వచ్చి నాడు"

"పౌండ్రకుడా ! వాసుదేవుడా ! లోపలికి తీసు కొని రా"

మహానందుడు కన్నులలో నవ్వులుగా సాందీపనిని తిలకించినాడు శ్రీకృష్ణ బలరాములను తిలకించి నాడు తక్కుంగల సాందీపని శిష్యులను తిలకించి నాడు "సాందీపని ! సరియే ! తీసుకొని వచ్చు చున్నాను" అనినాడు

మహానందుడు తిరిగి రాగా పౌండ్రకుడు వాచా లునితో అనినాడు "వాచాల ! ఆచార్య సాందీపని ఏమనినారో మహానంద బ్రాహ్మణుని పృచ్ఛ చేయుము"

"మహానంద బ్రాహ్మణ ! ఆచార్య సాందీపని ఏమనినారు !"

"ఏమనినారా ! దయచేయ మనినారు."

"వాచాలా ! దయచేయుమనగా రెండర్థములు ఉన్నవి ఒకటి, తిరిగిపొండు అని రెండు లోపలికి రండు అని ఏ అర్థమున ఆచార్య సాందీపని అట్లు అనినారో మహానంద బ్రాహ్మణుని పృచ్ఛ చేయుము"

మహానందునకు వాని మాటలు వినగా ఆశ్చర్య మైనది ఆ విచిత్ర రాజసముతో వానికి తెలివి గూడ ఉన్నది మహానందుడు అనినాడు "వాచాల! పౌండ్రకుని, వాసుదేవుని, సాందీపని లోపలికి రమ్మన్నారు"

"వాచాల ! మహానందబ్రాహ్మణుని దారి చూపమనుము"

"దారి చూపుటయే నా పని ఇటు ! పౌండ్రక! ఇటు ఇటు"

"వాచాల ! మహానంద బ్రాహ్మణుని మమ్ము అట్లుల సంబోధించరాదని మందలించుము మేము వాసుదేవులము పౌండ్రక వాసుదేవులము"

"మహానందబ్రాహ్మణ ! మేము వాసుదేవులము పౌండ్రకవాసుదేవులము అట్లుల సంబోధించుము

"చిత్తము ఇటు ఇటు"

అంతలో వారు విద్యామందిరమును దరిసి నారు మహానందుడు విద్యామంధిరము ద్వార మున నిలిచి "ఆచార్య సాందీపని ! వాసుదేవులు, పౌండ్రకవాసుదేవులు, వారు విజయము చేయు చున్నారు" అనినాడు అని నవ్వినాడు

"వాచాల ! మహానందబ్రాహ్మణుని నవ్వ వద్దనుము మేము ఆచార్య సాందీపని దర్శనము చేసుకొనుచున్నాము"

పౌండ్రకుడు సాందీపని సాగిల మ్రొక్కి నాడు "వాచాల ! ఆచార్య సాందీపనికి మనము వచ్చిన కార్యమును నివేదించుము"

"ఆచార్య సాందీపని ! వీరు పౌండ్రకులు, వాసుదేవులు తమవద్ద సమస్త విద్యలు అభ్య సింపగా విజయము చేసినారు"

సాందీపని వాచాలుని తీక్షణముగ చూచినాడు పౌండ్రకుని తీక్షణముగ చూచినాడు "పౌండ్రక ! నీవు ఒక్క సంవత్సరము బ్రహ్మచర్యముతోడను, శ్రద్ధతోడను, తపస్సు తోడను మాకు శుశ్రూష చేయుచు మా ఆశ్రమమున గడుపవలయు నయ్యా ! అప్పుడు నీ సంగతి ఏమో ఆలోచించె దము" అనినాడు

"వాచాల ! ఇదియేమి ! ఆయన గురువును. నేను శిష్యుడను సంవత్సరము శుశ్రూష ఏలకో పృచ్ఛ చేసెదవా !"

అప్పుడు అక్కడ అందరును నవ్వినారు అంత వరకును పౌండ్రకుడు వారి దిక్కే చూడలేదు. ఇప్పుడు చూచినాడు వాని కన్నులు ఆ శిష్యుల నందరిని తిలకించినవి వరుసగా తిలకించినవి.

(౮౮-వ పేజీ చూడండి)

హరిత శివశర్మ

తెలిసిన రహస్యం

వీరాజీ



పాదాలమీదుగా చీరె కుచ్చెళ్లను సర్దుకుని కూర్చుంది సుహాసిని తదేకంగా దిగంతంలోని శిఖరపంక్తులను చూస్తూ, ఇసుకలో వేలుంచి గీతలు గీస్తున్నది జగన్నాథం ఎదురు భార్య ఉదాసీనతకు ఆందోళన చెలరేగింది అతగాడు ఒడ్డున, విరిగి వెనక్కి జారుకుంటున్న కెరటాలను చటికి చూస్తున్నట్టు రెండు క్షణాలు తదేకంగా వాటికేసి చూసి "అదికాదు సుహాసినీ!" అన్నాడు

సుహాసిని ఏమీ అనలేదు "ఏది కాదు ?" అన్నట్టు కనీసం తనకేసి చూస్తే, కనుబొమలు ఎగిరేసినా, తను చెప్పదల్చుకున్న నాలుగు మాటలూ చెప్పుకునేవాడే జగన్నాథం కానీ ఆ పిల్ల, శిలా ప్రతిమలాగ అలాగే కూర్చుని, తను గీసిన గీతంలోని గూఢార్థం కోసరమా అన్నట్టు, తదేకంగా చూస్తున్నది ఆమెరూపం సమ్మోహనంగానే ఉంది గాని—ఆ క్షణంలో జగన్నాథం అహంకారం దెబ్బ తిన్నది

అసలు మధ్యాహ్నం అతగాడు ఆమెను పిలిచి "చూడు సుహాసినీ, మనం సాయంకాలం బీచ్‌కి వెడదాం" అన్నప్పుడే "నీతో ఒక విషయం మాట్లాడాలి" అని తెలియబరచినప్పుడే, ఆపిల్ల నిరుత్సాహపడడం అతగాడు గ్రహించేడు. అయినా తప్పదుగనుక—

"మనిద్దరం తప్ప మరెవ్వర్నీ పిలుచుకురాకూ" అని కూడా చెప్పేడు

క్షణాలు నిశ్శబ్దంలో కరిగి—చీకటితెరలు వాలుతున్నాయి తటపటాయించిన జగన్నాథం చెప్పేడు.

"చూడు సుహాసినీ! నాన్నగారివంగతి నీకు తెలిసిందేగదా! ఆయనకి పిసినారితనం—ముప్పాతిక తనం ఉన్నాయని చిన్నవాళ్లం మనం అనకూడదు

గారి—యిటువంటి విషయంలో మాత్రం ఆయన మొదట్నించి సంప్రదాయం, పరువుప్రతిష్టలూ వీటిమీదనే ధ్యాన ముంచుతారు ”

“తనకొడుకు అత్తవారియింటికి పోయి ఉత్త చేతులతో తిరిగి వస్తే అందులోను—పెద్ద పండుగకి వెళ్లినవాడు నలుగురూ ఏమను కుంటారు ? అనేదే ఆయన బెంగ” ఆ నాలుగు మాటలు అనేసింతర్వాత తలమీదనుంచి ఎంతో బరువు దించినట్లయింది జగన్నాథానికి

అతగాడు అత్తవారింటికి భార్యతో సహా పండగకి వచ్చాడు మామగారు చేసేది గుమాస్తా గిరీ అవడంచాత—యిప్పుడు యిదివరకు అను కున్నట్లు గడియారం కొనిపెట్టే ఛాయలేమీ అగు పించడంలేదు జగన్నాథం ఉద్యోగం పెద్దదే చేస్తున్నాడు అతగాడి తండ్రి హోదా ఉన్న వాడే కూడాను కాని ఒకసారి సుహాసినితల్లి స్పష్టంగా అన్నమాటలు జగన్నాథంతండ్రికి చక్కగా జ్ఞాపకం ఉన్నాయి

ఆమె సందర్భమొచ్చి అన్నది “మా అల్లుడికి వారు (అంటే ఆమె భర్త) గడియారాలలో మాంచి ఖరీదైనదాన్ని కొందామనుకుంటున్నారు బహుశా రేపు పండగకే నేమో”—

అప్పుడు జగన్నాథం ఆ ఆశతోనే వచ్చేడు అత గాడి తండ్రి ఆ పట్టుదలమీదే కొడుకునీ, కోడ లినీ పండుగకని యిల్లు కదలనిచ్చాడు

జగన్నాథం, సుహాసిని ఏమీ మాటాడకపోవ డంతో పరిస్థితులను యింకో రకంగా ఎదుర్కోందా మనుకున్నాడు భార్యకేసి రెండు క్షణాలు తదే కంగా చూసి “మీ అన్నయ్యకి వాళ్ల అత్తగారు పెట్టిన రేడియో చాలా ఖరీదైనది అనుకుం టాను ?” అని భోగట్టాగా అడిగేడు

“అవునుకాబోలు మొత్తానికి ఖరీదైనదే నుట”—ఎక్కణ్ణించో మాటాడుతున్నట్లున్నా యామె మాటలు

“చూశావా ?” తను కూర్చున్న భంగిమ మార్చుకుని, కంఠస్వరం కాస్త హెచ్చించి అన్నాడు జగన్నాథం

“రిటైరైపోయి దమ్మిడీ సంపాదనలేకుండా కూచున్నా వాళ్ల మామగారికి మీ వదినె కాపుర మంటే ఎంత శ్రద్ధోను ”—

సుహాసిని నొచ్చుకున్నది “అంటే , మీ ఉద్దేశం మా నాన్నగారికిమాత్రం తన కూతురి సంసారంధ్యాన లేదంటారు ఆయన కన్న కూతురికాపురంలో నీళ్లు పోస్తారంటారు ?” ఎర్రగా చూసి, ఎర్రనైన మోహం అంతలో దించుకుంది

జగన్నాథంకూడా ఆమెను సూటిగా చూసే ప్రయత్నంచేసి, “నేను ఎందుకంటాను ? కాని ఎవరేనా అంటారనుకో నేను అడ్డుపడగలనా ?”

అతగాడి మాటల్లో వచ్చిన “ఎవరేనా ?” అన్న మాటల కర్థం—తన మామగారేనని సుహాసినికి తెలుసు కాని ఏం చేయగలదు ? వస్తున్నప్పుడు పుట్టింట నలుగుర్నీ చూద్దామన్న ఉబలాటమే ఎక్కువ ఉన్నదిగాని చిక్కులు తలెత్తుతా యన్న జ్ఞానమే లేదు

అసలు జగన్నాథం యింత పట్టుదల, ముంకు

సుహాసిని వదిన పుట్టింటివారు అల్లుడికి రేడియో కానుకగా ఇచ్చారు. తన తండ్రిమాత్రం అల్లుడికి ఏమీ ఇవ్వలేకపోయాడు. సుహాసిని అవమానంతో కుంగిపోయింది.

తనం పడుతా డనుకోలేదు తను కాని అది ఎందుకో కూడా యిప్పు డాపిల్లకి తెలుసు

సుహాసిని అన్నయ్య రామం, పండగకి అత్తవా రింటికి వెళ్లలేదు అందుకు కారణం వాళ్ళు రెండేళ్ళగా జరిపింతాలు పెడుతున్న రేడియో కొని ఇవ్వకపోవడమే సుహాసిని తనభర్తతో బండి దిగేసరికి మొదట వదినె ఎదురొచ్చింది

“నువ్వు దర్శనమిస్తా ననుకోలేదు” అన్నది నవ్వుతూ సుహాసిని

“ఏం చెయ్యను ? మీ అన్నయ్యగారు హుకుం వేసేరు” అన్నది నవ్వుతూ వదినె “ఎందుకని” అడగ లేదు సుహాసిని కాని, తర్వాత తెలుసుకుంది అన్న య్యకి మామగారు పెడతారన్న రేడియోనే అందుకు కారణం అని

జగన్నాథంకూడా తనను తీసుకుని రాకుండా అలిగితే బాగుండునో ననుకుంది సుహాసిని తన తండ్రి ఆర్థికపరిస్థితులు చాలా దిగజారిపోయి ఉన్నాయి అది చూస్తూ తాను గడియారంగురించి నిలదియ్యలేదుకదా ? అదేమాట అందామనుకుంది భర్తతో కాని ఆ ఉదయం మరో సంఘటన జరి గింది అటుతర్వాత ఆ పిల్లకి భర్త ఎదుట పడ్డా నికే తల తీసినట్లుంది

రామం మామగారు ఆవేళ ఉదయమే రేడియో సరికొత్తది — లైసెన్సుకూడా డబ్బు కడుతూ పంపించేశాడు తన కళ్లముందరే అన్నయ్య స్నేహి తుడు వచ్చి “ఇదుగోరా రామం ! మీ మామగారు యీ ‘రేడియో’ నీకు అప్పజెప్పమన్నారు పాపం నువ్వు మీ ఆవిడా రాలేదని ఆయన ఎంతో నొచ్చు కున్నారు—ఇక మీ అత్తగారైతే మీ అమ్మ గారితో మరీమరీ చెప్పమన్నారు — ఎలాగైనా అల్లుణ్ణీ, కూతుర్నీ—పండగనాటి సాయంకాలాని కేనా పంపమని” అంటూ రేడియో యిచ్చేడు

అన్నయ్య గర్వంగా వదినెకేసి చూశాడు వదినె తనకేసి అమ్మకేసి చూసింది—అన్నయ్య అన్నాడు “లాభంలేదే అల్లుడివాడికి మొహమాటం ఉండ కూడదు అందుకనే భామామణీ మీ నాన్న గారికి అయిదొందలు వదలగొట్టేశాం”—

ఆనవ్వు వదినె కెంత ఆనందాన్ని—గర్వాన్ని యిచ్చిందో తనకంత గుండెల్లో ముల్లులాగ గుచ్చుకుంది అదే సమయంలో జగన్నాథం స్నానం చేసి అక్కడకి వచ్చేడు అతగాడిచెవుల్లో తన మామగారు కొడుకు ప్రయోజకత్వాన్ని మెచ్చు కుని నవ్విన నవ్వు పడింది సుహాసిని ఆ సంఘటన తప్పించలేకపోయింది అయినా భర్తకి తన యింటి దుస్థితి చెప్పాలనే ప్రయత్నంలోనే “నిజంగా మావాళ్లు చాలా యిబ్బంది పడుతున్నారండీ” అన్నది ఎట్టకేలకు నోరువిప్పి

“నిజమే పరిస్థితులు బాగున్నాయని నేనూ అనను కాని మీ అన్నయ్యమాత్రం తన మామ గారివట్ల ఏమాత్రం కరుణ సానుభూతి ప్రక టించేడు ? నా పరువు కాపాడాల్సిన బాధ్యత అతగాడిమీద లేదా !” భర్తమాటలకి సుహాసిని కన్నీళ్లు కార్చేదేగాని వాటి ప్రయోజనం ఏం ఉండదని ఆ పిల్ల ఎరుగును మెల్లిగా అన్నది

“లేదండి ! పాపం అన్నయ్య నా చేతులు పట్టు కొని మరీ బతిమాలుకున్నాడు చెల్లీ ! నన్ను క్షమించమ్మా ! “లోను” యిప్పుడు యివ్వ మన్నారు వచ్చేనెల యిస్తారు అప్పుడు ఏదో విధంగా “నని”

ఆ మాటలతో జగన్నాథం వెటకారంగా నవ్వేడు. “అందుకనేకదూ ? రేడియో యిల్లు వెతు క్కుంటూ వచ్చింది మరి తను తన భార్యను పుట్టింటికి పంపకుండా ఎందుకు ఉంచేశాడు ?”

సుహాసిని జవాబు చెప్పలేదు

జగన్నాథమే పూర్తిచేశాడు “ఎందుకనో తెలుసా ? మీ నాన్నగారు వద్దన్నాడు మరి మా నాన్నగారికే నన్నమాట ఆమాత్రం హక్కులేదు ? అదిగాక మా నాన్నగారి నైజం మన్వెరుగుదువుగా !”

తలవూపింది సుహాసిని “మరోసారి అడుగుతా నండీ” అన్నది కన్నీళ్ల నాపుకుని—

“సరే ఏదో నువ్వు చెయ్యి గాని .. నేను రేపు ఉదయం వెడుతున్నాను మా నాన్నగారు ఛంపే స్తాడు” అంటూ లేవబోయాడు జగన్నాథం

సుహాసినికి ఏమనాలో తోచలేదు ఏం చెయ్యాలో తెలియలేదు “సరే ! పండుగపూట ఉదయమే వెళ్లిపోతారన్నమాట అంతేనన్నమాట నేనా సముద్రంలో పడతాను ”

జగన్నాథం ఆమెను పట్టుకున్నాడు

“అదికూడా ఎందుకు ? అప్రదిష్ట . పద” అన్నాడు ఆమెను ఎనిమిదిగంటలరాత్రి చీకట్లో రోడ్డు నేపు నడిపిస్తూ

“నీకు తెలీదా ? నీమీద నాకెంత యిది వుందో సుహా !” జగన్నాథం దూరాన వీధిస్తంభాలనించి బలహీనంగా వచ్చి తమమీద వాలుతున్న నీరసమైన వెలుగులో బరువుగా భార్యను నడిపిస్తూ అన్నాడు. “ కాని నాన్నగారు, అమ్మా నిన్ను ఎంత నీచంగా చూస్తారు ? మన యిద్దరం కలిసి వెడితే అందుకనేనా, నేను ముందుగా పోవాలి”

భార్య ఏడుస్తున్నదని తెలుసు జగన్నాథానికి— కాని ఏం చేయగలడు ? కనీసం తా నేం చేయలేనని అతగాడి ఉద్దేశం

(45–వ పేజీ చూడండి)



వనితా వాణి

మగవారికి పవిత్రత

విశాఖగారు వ్రాసిన "మగవారికి పవిత్రత అక్కర్లేదా" వ్యాసము చాలా బాగుంది ఒక్కొక్క వాక్యము ఒక్కొక్క వజ్రపుతునకలాగ ఉంది "ఈ విషయములోనే నాకు శ్రీకృష్ణమూర్తికంటె శ్రీరామచంద్రమూర్తి యిష్టం" అన్న ఉదాహరణ ఎంతో బాగుంది

"అంతదాకా ఎందుకు స్త్రీని స్త్రీయే చులకన చేస్తుంది" అన్నది కూడా నిజమే ఎవరిమీద వ్రాస్తున్నామో తెలియకుండా "ఆడవారిలో ఐక మత్యంలేదు మగవారిముందర తలవంచవలసినదే" అని వ్యాసము వ్రాసినది స్త్రీయేకదా

కమల (మద్రాసు)

* * *

"మగవారికి పవిత్రత అక్కరలేదా" అన్న వ్యాసం అన్ని విధాలా బాగున్నది పురుషులవల్ల స్త్రీలకు కలిగే అవమానము, ఆవేదన, బాధలు చాలా బాగా వ్రాసినారు ఎంతోమంది స్త్రీలు పురుషులుచేసే అన్యాయానికి గురిఅయి బాధ పడుచున్నారు మన నిత్యజీవితములో ఇటువంటివి చాలా జరుగుచున్నవి కాని సంఘంలో పురుషునికి ఉన్న గౌరవము స్త్రీకి లేదు ప్రతి విషయము లోను పురుషుడు స్త్రీని గౌరవంగా చూస్తే అంతకంటె కావలసిందిలేదు మగవారు చేసే ప్రతిపని మంచి, చెడులను అర్థం చేసుకొనిచేస్తే స్త్రీకి కొంత శాంతి కలుగుతుంది విశాఖగారు వ్రాసినట్లు ప్రతివారు పవిత్రతకు ప్రాముఖ్యంఇచ్చి వారి తప్పులను తెలుసుకొని స్త్రీలకు ఎటువంటి బాధలు కలిగించకుండా నడచుకుంటారని తలుస్తున్నాను

కె సూర్యనారాయణమ్మ (మద్రాసు)

* * *

స్త్రీకైనా, పురుషునికైనా పవిత్రత అనేది ముఖ్యం అది ఒకరు చెప్పితే వచ్చేదికాదు ఎవరికివారు పవిత్రంగా ఉండాలి చేసేవి చెడుపనులైనా కొంత మంది పవిత్రులుగా మన్నట్లు నటిస్తారు కాని నిజము కూడా కొంత మందికి తెలిసే ఉంటుంది ఇటువంటి చక్కని వ్యాసాల ద్వారాను, ఉపన్యాసాల ద్వారాను, కొన్ని సినిమాల ద్వారాను, ప్రజలకు నీతులు బోధిస్తున్నా అర్థం చేసుకోరు కొంత మంది ఏది ఎమైనా ఈ వ్యాసం చదివిన తరు వాత కొంతమందైనా ఆత్మపరిశీలన చేసుకొని మారుతారని ఆశిస్తున్నాను

కె వి రమణి (తాల్పూరు)

* * *

'పైలావచ్చీస్‌గా' తిరిగే మొగరాయుళ్ళకు కొంత మందికైనా బుద్ధి వస్తుందని ఆశిస్తాను

నండూరి శాయిప్రసూన (గుంటూరు)

* * *

కొంతమంది, అమ్మమ్మలాంటివారి మనస్తత్వాలు విశాఖగారు చెప్పినట్లే ఉంటున్నాయి దేశంలో అన్నీ మారిపోతున్నాయి కానీ ఈ భేదాలు మారే దెప్పుడో ?

నిజంగా ఈ భగవంతునిసృష్టిలో స్త్రీ, పురుష భేదంలేదు ఇద్దరూ సమానమే అటువంటప్పుడు పవిత్రత ఇద్దరికీ అవసరమే

స్త్రీని, గుణవతి, శీలవతి అన్నట్లుగానే పురు షుణ్ణి కూడా చెప్పుకుంటారు బుద్ధిమంతుడని

అంతేగానీ, మొగ మహారాజు అని సరిపెట్టుకునే రోజులు పోతున్నాయి ఇంకా పూర్తిగా పోవాలి

వి సరోజని (ఉయ్యూరు)

* * *

విశాఖగారు చెప్పినట్లు వాస్తవానికి కొంత మంది అట్లా ఉంటారు అదీగాక ప్రక్కన మగ వారు కూర్చుంటే మనకు అసహ్యం వేస్తుంది ఇది సహజమే

పి రేవతి (నెల్లూరు)

* * *

వారి వాదము చాలా మంచిగా ఉన్నది స్త్రీ ఏదైన తప్పుపని చేసినచో దానిని సంఘము గోరంతను కొండంతచేసి ప్రచారము చేస్తుంది అదే పురుషుని విషయమైనచో మగ మహారాజని వదిలివేయుచున్న విషయమును వారు నిర్మొహ మాటముగా తెలిపినారు పురుషుడు స్త్రీనుండి కోరే పవిత్రత స్త్రీ పురుషునినుండి కోరుట స్త్రీ సహజ విషయమని వారు తెలిపినారు ప్రతి స్త్రీ తన భర్త పవిత్రుడు కావలెనని కోరు కొనును కాని పురుషులు చాలావరకు (మొత్తము మంది అనుటలేదు) తమ భార్యల పవిత్రతకోరి తమవిషయంలో యిది విస్మరిస్తారు ఇది ఎంతైనా విచారించదగ్గ విషయము

విజయ (విజయవాడ)

* * *

మగవాడు ఎన్ని తప్పు పనులు చేసినా వాడికేం మగ మహారాజు అంటారు అదే ఆడదైతే 'జూ' లో జంతువుని చూచినట్లు చూట్టం, సూటి, పోటీ మాటలతో వారిని బాధించడం మనం తరచూ చూస్తూనేవుంటాం

ఎ లక్ష్మీరాజ్యం గోపాల్ (చిత్తూరు)

* * *

రచయిత్రి ఇచ్చిన ఉదాహరణలు సమంజసంగా వున్నాయి "ఆడది అన్నాక మొగుడే సర్వం, ఆయన ఏం చెయ్యమంటే అదే చెయ్యాలిగాని, ఆయన వద్దన్నపని చెయ్యటమేమిటి ? మగవాడికేం— మహారాజు, పవిత్ర గంగాభవానితో సమానం" అనే భావన స్త్రీలలో రూపుమాపి, "భార్యా భర్త లిద్దరూ సమానంగా ప్రేమించుకోవాలి ఇద్ద రికీ ఒకే న్యాయం వుండాలి భార్యకోన్యాయం, భర్తకోన్యాయం కాదు" అనే రచయిత్రి వాదనతో ఏకీభవిస్తున్నాను

అడవి నాగమణి (ఏలూరు)

* * *

వ్యాసం ఏమంత సమంజసంగాలేదు మగవారిని విమర్శించుట తప్ప చెప్పుకోదగినదేమియులేదు మగవాడు ఎప్పుడూ తన భార్య పవిత్రంగా ఉండవలయునని కోరుకుంటాడు కాని మగవాడు అపవిత్రుడుకావాలంటే అందుకు పర స్త్రీయే కారణముకదా ! ఆ స్త్రీయే పవిత్రంగాఉంటే మగవాడు ఎందుకు అపవిత్రుడు అవుతాడు ? స్త్రీలు ఎప్పుడు పవిత్రంగాఉంటారో ఆనాడే మగవారికి కూడా పవిత్రత అబ్బుతుంది

డి మెర్సీ సువర్ణబాయి, డి లలితాకుమారి (విజయవాడ)

* * *

రచయిత్రి చెప్పినట్లు స్త్రీగాని, పురుషుడు గాని పవిత్రతకోసం పాటుపడాలి స్త్రీకి, పురుషుడికి ఒకే న్యాయం వుండాలి

హెచ్ జయ (సికింద్రాబాద్)

* * *

దృగత్వమ్ముగల మగవారితో చాలా మందికి పవిత్రత అనే పదానికే సరియైన అర్థం తెలీదు అటువంటివారు ఇటువంటి విలువైన వ్యాసాన్ని ఆమూలాగ్రంగా చదివి అర్థం చేసు కుంటే, స్త్రీ విలువ, స్త్రీ సహనశీలం తెలుసు కుంటారు పురుషుడు స్త్రీనుండి ఏమి ఆశిస్తాడో దానినే స్త్రీకి పురుషుడు కూడ యివ్వగలిగి ఉండాలి అటువంటప్పుడే పురుషునిలో పవిత్రత ఏర్పడుతుంది అలా మగవారు మారాలంటే ఇంకా మనం చాలకాలం ఓపిక పట్టవలసి ఉంటుంది కాని అందరుపురుషులు ఇటువంటి వ్యాసాన్ని చదివి, స్త్రీ జీవితం తెలుసుకోగలిగితే త్వరలోనే పవిత్రులు, నిష్కల్మషులు కావచ్చు స్త్రీ జీవితం కూడ సుఖమయం కావచ్చు కావున యింకా యిటువంటి వ్యాసాల్ని అనేకం ప్రోత్సహించి ప్రచురిస్తారని ఆశిస్తున్నాను

సిటికిరెడ్డి సౌభాగ్యవతి (రాజమండ్రి)

* * *

రచయిత్రి వ్యక్తంచేసిన భావాలు ప్రపంచంలోని స్త్రీలందరి హృదయంలోనూ ఉంది కాని ఎదుటివారికి చెప్పనీయకుండా సమాజం స్త్రీల నోరు మూయించింది యిన్నాళ్ళు ఈనాడు రచయిత్రిగారు నిర్భయంగా తనలోని భావాలను వ్యాసరూపంలో పొందిస్తూ, సమాజానికి బాగా బుద్ధి వచ్చేటట్లు చేశారు భలే! ఆమెను ఎలా అభినందించాలో కూడా నాకు తెలియ్యటంలేదు నేనిలా వ్రాస్తున్నానని సోదరులకు కోపంవచ్చి నామీద దండెత్తివస్తారేమో! ఈ వ్యాసం చదివిన సోదరులు కూడా మాలాంటి వనితల స్థితికి కనికరించి రచయిత్రికి తమ తమ అభిప్రాయాలను, అభినందన పత్రాలు కూడా అందజేసి మా వనితా వాణి సంఘానికి సహాయం చేస్తారని ఆశిస్తున్నాను

కుమారి టి భూమాదేవి (చిత్తూర్పు)

* * *

ఈవ్యాసం చదివితే చాల ఆశ్చర్యం కలిగింది ఎందుకంటారేమో? మా స్త్రీజాతికే ఈ వ్యాసం ఒక మచ్చుతునకఅయి తీరుతుంది మావారు ఈ వ్యాసం పూర్తిగా చదివి ఆప్యాయతగా వారిపై నాకుగల అభిప్రాయాన్ని తెలుసుకోదలిచారు నేను అంతకుముందుగానే ఈ వ్యాసం చదివిఉన్న మూలాన్ని నిర్భయంగా వారు శ్రీరామచంద్రమూర్తికోవకు చెందుతారని నిశ్చయించుకోగల్గాను ఇకమీదట అయినా ఈ మగపురుగులు తమ స్వార్థాన్ని త్యజించగలననీ, స్త్రీజాతికన్న పురుషజాతి సహనముకలదై వర్తించగలదని ఆశిద్దాం

పప్పు లక్ష్మీనరసమ్మ (విజయవాడ)

* * *

వ్యాసం సరికొత్త పాతబాణీలో బాగానేఉంది రచయిత్రి చివరిలో అధికేలం కొంతమందికేనని సమర్థించుకున్నారు ఆడవారిలోకూడ అటువంటివారు వున్నారని ఒప్పుకున్నారు ఏవో కొన్ని అనుభవాలు జ్ఞప్తికి తెచ్చుకుని ఆమె వ్రాసిన వ్యాసాన్ని, ఆమె ఉదహరించిన వ్యక్తులజోలు వారెవ్వరూ చదువరు అయినా ఈమధ్య వనితా వాణిలో మగవారిపై విమర్శలు ఎక్కువై, వారినే దుయ్యబడుతూ వ్రాస్తున్నారు అయితే ఈ వనితా వాణి శీర్షిక మగవారికై కేటాయించబడిందా? లేక మగువలకా? ఈనాడు పత్రికలు, సినిమాలు అనేకమైన నీతులు ప్రబోధిస్తూనే వున్నాయి అయినా అవగాహన చేసుకుని ఆచరించే దెవ్వరు?

అందువలన సోదరీమణులకు నా విజ్ఞప్తి ఏమంటే వనితావాణిలో ప్రచురింపబడే వ్యాసాలు స్త్రీలకు ఉపయోగించేవిగా ఉంటే నాలాంటి వారికి పనికివస్తాయి ప్రతిదానికీ ఆత్మపరిశోధన అవసరమన్నారు

పి వి లక్ష్మి (శ్రీకాకుళం)

* * *

ఈవ్యాసంవలన పురుషులుకూడ నీతి నేర్చుకొనుటకు ఎక్కువ అవకాశం వుంది సంఘములో పవిత్రత అన్న పదమునకున్న అర్థము స్త్రీ పురుషుల కిద్దరికీ సమానంగా వర్తిస్తుంది. పురుషులుకూడ "మహర్షులే" అంటూ ఒకటుందని గుర్తించడం ఎంతైనా అవసరం

ఇ. సునంద (మదనపల్లి)

* * *

విశాఖగారు వ్రాసినది యదార్థమే నమ్మించి, మోసంచేసి, పారిపోయే మగవారికి, ఈమె వ్రాసిన వ్యాసం జ్ఞానోదయం గలిగిస్తుందని ఆశిస్తున్నాను ఎటువచ్చినా ఆడవారికే అన్ని కష్టాలు మగవారు మహారాజులవలెదిరి బజార్లల్లో దరాగా తిరగగలరు

వి కుమారి (కంభం)

* * *

విశాఖగారిమీద కోపగించుకొనక ఆమె వ్రాసిన వ్యాసమును చక్కగా చదువుకొని అర్థము చేసికొని ఆ వ్యాసముయొక్క ఉద్దేశమును ఆచరణలో పెట్టవలెనని కోరుచున్నాను

యం సుశీల (పసుమర్రు)

* * *

స్త్రీలో ఉండవలసిన పవిత్రత పురుషునిలో కూడాఅవసరములేదా? అని నేను అనుకొంటూ ఉంటాను ఈ విషయాన్ని ఇంత విపులముగా సోదరీమణులెవ్వరూ వ్రాసియుండలేదు

సి యస్ దేవి, (భట్లపెనుమర్రు)

* * *

" అంతేకాని ప్రతివారూ భుజాలు తడుముకుని నామీద దండెత్తవద్దని " అనే వాక్యం అర్థం యేమిటో? ఇంతలా మగవాళ్ళని దుయ్యబట్టినా నోరుమూసుకు వూరుకోవాలా? రచయితగార్కి శ్రీరామచంద్రమూర్తి యిష్టమైతే మాకు శ్రీ కృష్ణమూర్తి యిష్టుడు మగవాడు పెళ్ళైనకపై ఆడవాళ్ళతో తిరిగినా, భార్య వూరుకునేట్టయితే అందులో తప్పేమీలేదని నా ఉద్దేశ్యం—ఇకపోతే పెళ్ళికాకమునుపు మగవాడెలాగైతే ఆడవాళ్ళతో తిరుగుతున్నాడని రచయితగారు వ్రాశారో అలాగే చదువుల ధర్మమా అని ఆడవాళ్ళుకూడా మగవాళ్ళతో తిరుగుతున్నారు అంత మాత్రాన వాళ్ళని చెడ్డస్త్రీలుగా భావించకూడదు నాకు ఆడవారికన్నా మగవాళ్ళే పవిత్రులుగా వున్నట్లు కన్పిస్తోంది

శ్రీ రామరత్నం (విశాఖ)

* * *

స్త్రీజీవితం అరిటాకువంటిదే ఈ వ్యాసం చదివిన తర్వాతనైన మన సోదరులంతా మంచిగా బుద్ధిలో మెలుగుతారని ఆశిస్తున్నాను మన సోదరీమణులంతా ఇటువంటి వ్యాసాలు ఇంకా వ్రాసి స్త్రీలకు మంచి అభ్యుదయాన్ని, పురుషులకు మంచి బుద్ధిని చేకూర్చగలరని కోరుచున్నాను

వి శకుంతల (హైద్రాబాద్)

* * *

ఇకమీదనైనా ఈ దెబ్బతో పురుషలోకం కన్నులువిప్పి పవిత్రంగా నడుచుకొనుటకు ప్రయత్నిస్తారని విశాఖగారిలా నేనూ ఆశిస్తున్నాను

మైలం సావిత్రి (అనంతపురం)

* * *

మొగవాళ్ళలో చాలామంది ఆవిధంగానే తలుస్తారు తమరు ఎలా తిరిగినా ఫరవాలేదు ఆడవాళ్ళుమట్టుకు నీతిగా వుండాలంటారు చాలామంది, అంటే పూర్వకాలపు బామ్మగార్లలాంటి ఆడవాళ్ళు, నూటికి తొంభైమంది మగవాళ్ళ నమ్మకం ఏమంటే మగవాడు పవిత్ర గంగానదితో సమానమని, గంగానదిలో అన్ని పాపాలు కొట్టుకుపోయినట్లు తను కూడా ఎంతమంది వనితలతో తిరిగినా తప్పులేదని నక్కకి, నాగలోకానికి వున్న తేడావుంది గంగానదికి, మగవానికి మగవారు మాత్రం కాశీ వెళ్ళటం లేదా తమ పాపాలు గంగానదిలో కడుక్కోటానికి? అంత పవిత్రతవుంటే కాశీవరకు వెళ్ళటం ఎందుకు? రోజూ ఎన్నో శవాలు తేలే గంగాజలం ఎన్ని రోజులు చెంబుల్లో "సీలు" చేసి వుంచినా, దానికి వాసనరాదు, పాడయిపోదు పవిత్రత అంటే అది!

కనుక నీతికి, పవిత్రతకి ఆడ, మగ భేదం వుండకూడదు ఇద్దరికీ సమానమే ఇద్దరూ కూడా పవిత్రంగా జీవించాలని ఎంచాలి

యస్ అలివేలుమంగ (తణుకు)

* * * *

వ్యాసము నన్నెంతో ఆకర్షించినది ప్రేమ పట్ల పురుషులకుగల బాధ్యతను చక్కగా వర్ణించారు. విశాఖగారు పవిత్రత అనునది మగవారిపై ఎక్కువమోతాదులో వ్రాశారు ఇది నాకో సంఘటనను జ్ఞప్తికి తెస్తున్నది నా స్నేహితురాలు తన ప్రియుని వలపులోచిక్కి అతని కల్లబొల్లి కబుర్లకు మోసపడి గర్భవతిగా ఉన్నది ఆమె ప్రియుడు "నిఖా"చేసుకొనుటకు సిద్ధపడి తన పవిత్రతను నిరూపించినాడు కాని ఆమె తల్లిదండ్రులు అందుకు అంగీకరించలేదు ఇందుకు మగవారొక్కరే బాధ్యులా!

కుమారి పద్మ (కల్యాణదుర్గం)

* * *

ఈ వ్యాసము సంఘములోఉన్న చీడపురుగులాంటి మగవారికి బాగుగా తెలివి వచ్చునట్లు చేయగలదు

కుమారి పి శ్రీవల్లి, వేదామణి, ఆదిలక్ష్మి (జమ్మూసిటి)

* * *


"మగవారికి పవిత్రత అక్కరలేదా?" చాలా బాగుంది ప్రస్తుత సమాజ సంస్కరణకు యిటువంటి రచనలు చాలా అవసరం తద్వారా వ్యక్తులలో మానసిక పరివర్తన కూడ వస్తుందని నా నమ్మకం విశాఖగారు వ్రాసిన అభిప్రాయములు చాలా చక్కగాను, ఆచరణయోగ్యం గాను ఉన్నాయి

సాగి సీతారామరాజు (అనకాపల్లి)

* * *

ఈ వ్యాసంలో ఉదహరించిన రీతి మగవారికి చాల గుణపాఠాన్నిస్తుంది ఇంకా ఈ 20 వ శతాబ్దములో కూడ అలాంటి మగవారు వున్నారంటె చాల విచారించదగ్గ విషయమే మనకు ప్రతిదినం కన్పించేవారు ఇందులోకి జమకట్టబడ్డవారే మా బంధువుల్లో కూడ ఇలాంటివారు వున్నారులెండి.

రాధామోహన్ (తెనాలి) ★



పెద్దిభొట్ల సుబ్బరామయ్య

జరిగిన కథ

కాళిదాసు ఇంటి వరండాలో ఎవరో నెలన్నా నిండని పసిపిల్లవాణ్ణి విడిచి వెళ్ళారు భార్య మరణంతో, వృద్ధురాలైన తల్లి తప్ప వేరే ఆడదిక్కు లేని కాళిదాసు ఆ అనాథ బాలుణ్ణి పెంచడానికి సిద్ధపడతాడు. శంకరశాస్త్రి తనకూతురు రుక్మిణికి సంబంధం చూసిపెట్టమని కాళిదాసును అడుగుతాడు. జానకి రామారావు కాళిదాసు చిన్ననాటిస్నేహితుడు దొంగనోట్లుఅచ్చు వేసిన నేరానికి అతణ్ణి పోలీసులు అరెస్టుచేస్తారు. కాళిదాసు ఇంటికి చదువుకోటానికి వచ్చిన గోవిందు డబ్బులతో ఉన్న హుండీ దొంగిలిస్తాడు నిరంజనశర్మ కూతురు వర్ధని ఆత్మహత్య చేసుకుంటుంది రుక్మిణికి మురళితో వివాహం నిశ్చయం అవుతుంది కాళిదాసు తన అక్కగారి ఊరికి బయలు దేరివెడతాడు. ఒకప్పుడు అమ్యూజ్ మెంట్ పార్కులో నాట్యంచేసిన స్త్రీ అతనికి రైలులో పరిచయం అవుతుంది

ఇంతలో యింట్లోనుంచి తడి చేతులను చీరెకుతుడుచుకుంటూ అతని అక్కగారు వెలుపలికివచ్చిఅతన్నిచూసిఆగిపోయింది ఒక్క క్షణం గడిచాక గుర్తించి, "అరె! నువ్వట్రా కాళీ? ఇదేనా రావటం?" అన్నది కాళిదాసు తలవూపి "అవును" అన్నాడు లోపలినుంచి "ఎవరే అది?" అంటూ ముసలామె నెమ్మదిగా బయటికి వచ్చింది కాళిదాసు సూట్‌కేసును వంచలోనవుంచి "నేనే నమ్మా" అంటూ ముందుకు వెళ్ళాడు గాజుబిళ్ళలవంటి ఆమె కన్నులు క్షణంలో అశ్రుపూరితములైనాయి ఆమె యింకా ముందుకువచ్చి కాళిదాసు ప్రక్కన కూర్చుని "జాబైనా వ్రాయ లేదేమిరా? ఎంతగా చిక్కిపోయావురా? బడికి సెలవు లిచ్చారా?" అంటూ ఆర్ద్రస్వరంతో ప్రశ్నలు కురిపించింది

అతని అక్కగారిపేరు శకుంతల ఆమె యీ లోపల ఒక చెంబుతో నీళ్ళు తెచ్చి వంచలోవుంచి, "లేచి కాళ్ళు కడుక్కోరా" అన్నది కాళిదాసు లేచి కాళ్ళకువున్న చెప్పులు విడిచి వంచక్రిందికిదిగి కాళ్ళు కడుక్కున్నాడు ఆమె "అయినా ముందుగా జాబైనా రాయలేదేమిరా? మీ బావ స్టేషనుకు వచ్చి వెంబడి తీసుకు వచ్చేవారుగా?" అన్నది ముసలామె "చూడు ఒక్కమాటైనా మాట్లాడుతాడేమో ఒట్టి ముచ్చు" అన్నది కాళిదాసు నవ్వి "అదికాదమ్మా మీకు ముందుగా తెలియజెయ్యకుండా వచ్చి ఆశ్చర్యపడేట్టు చెయ్యాలనుకున్నాను అయినా యిదేమన్నా కొత్తదోవ కనకనా? ఇంతకుముందు ఎన్నిసార్లు రాలేదు? ఈమాత్రం దానికి బావగారిని కూడా శ్రమపెట్టటం ఎందుకు లెమ్మనుకున్నాను" అన్నాడు

అతడు లోపలికివెళ్ళి చొక్కావిప్పి వంట యింట్లో పొయ్యిమీద నీళ్ళు కాగుతూవుంటే ఆ దగ్గరలో కూర్చున్నాడు అతని అక్కగారు పొయ్యి విసురుతూ, అవీ యివీ అడుగుతున్నది ముసలామె గుమ్మందగ్గర కూర్చుని, కాంతి విహీనములైన కళ్ళతో అప్యాయంగా అతని వంక చూస్తూ, అతడు చెప్పే మాటలు వింటున్నది

శకుంతల కాస్సేపాగి "అయితే వంట బాగా చేతనయిందన్నమాట అదీ మంచిదేలే" అని నవ్వింది కాళిదాసుకు ఆమెను చూస్తే జాలి వేసింది పిల్లవాడు పోయిన తర్వాత రెండు సంవత్సరాలు పూర్తిగా గడిచినా ఆమెలో మునుపటి కళాకాంతు లింకా రాలేదు

ఇంతలో "నీళ్ళు పట్టుకురావే" అని కేక విని

(41–వ పేజీ చూడండి)

సెలవు లిచ్చారు

భయంతో ఎదురుచూసిన పరీక్షలు మొత్తానికి రావటం అయింది, అయిపోవటం అయింది. అసలు విద్యార్థి జీవితంలోనే ఒక విధమయిన ఆనందం—అందులోనే ఒక భయం ఉన్నాయి. ఎంతగా కష్టపడి చదివినా పరీక్ష లనేసరికి ఎంతటి వారికయినా బెరుగ్గానే ఉంటుంది !

అంతవరకు ఊపిరాడకుండా చదువుతో కొట్టుకున్న నాకు సెలవులు ఎలా గడపాలో తెలియక—కాలంగడవక ఉక్కిరిబిక్కిరి అయిపోవడంతో, సరోజా వాళ్ళింటికివెళ్ళి కాసేపు మాట్లాడుదాం అని బయలుదేరాను సరోజ నాకు క్లాసుమేటు

ముందుగదిలో సరోజ వాళ్ళ అన్నయ్య, అతని స్నేహితులు కూర్చుని ఇల్లు అదరకొట్టేస్తున్నారు పరీక్షలయిపోయాయిగా ! పక్కనుండు గుండా ఇంట్లోకి వెళ్ళాను

"అబ్బబ్బ, తోచక చస్తున్నాననుకో—నువ్వు రాకపోతే నేనే వచ్చేసేదాన్ని మీ ఇంటికి" అంటూ ఆహ్వానించింది సరోజ

మా స్నేహితురాండ్లకి, ఎవరెవరికి క్లాసు వస్తుందో, ఎవరు పాసవడం కూడా కష్టమో—వగైరాలు రెండోసారో మూడోసారో చర్చించుకుంటున్నాము

ఇంతలో ముందు గదిలోంచి ఫెళ్ళున నవ్వులు వినబడ్డాయి ! "చూడు, మా అన్నయ్యా వాళ్ళు పొద్దుటినుంచి ఒకటేగోల" అంది నవ్వుతూ సరోజ

"నేను మట్టుకు మళ్ళీ బి ఇ కి అప్లై చేస్తే సబ్బాయి ఇండియా మొత్తంమీద ఇంజనీరింగు బోర్డు కట్టిన ప్రతి కాలేజికి పెడతాను ఈసారి దాని అంతో, నా అంతో తేలిపోవాలి!" అంటున్నాడు సరోజ వాళ్ళ అన్నయ్య

"ఇంజనీరింగంటే ఎందుకురా అంత పిచ్చి ? హాయిగా ఎమ్ ఎస్సి కి వెడతాను బాబు నేను క్లాసు రాకపోతే నోరు మూసుకుని ఉద్యోగం వెతుక్కోమన్నారు మా నాన్నగారు మరి ఏమవుతుందో" ఇంకో అతను అన్నాడు

వాళ్ళమాటలు వింటున్న నా కనిపించింది "నేనేం చేయాలని ?"

"అవునే సరోజా—పాసయాక మనమేం చేద్దామంటావ్ ? ఎమ్ ఎస్సి చదువుదామా ?" అని అడిగాను సరోజని

"అసలు ముందు పాసవని" అని నవ్వేసింది సరోజ

"ఆఁ పాసు కాకపోతామటగానీ—నాకు మట్టుకు 'మాస్టర్ ఆఫ్ సైన్సు' అనిపించుకోవాలనుంది" అన్నాను నిజానికి నాకు మొదటినుంచీ అదే కోరిక

సరోజ నవ్వింది

"ఏం నవ్వుతావు?" అనడిగాను

"మా అన్నయ్యా వాళ్ళ మాటలు విన్నాక అడిగావుకదూ ఆ ప్రశ్న ?" అంది

"అవును—అయితే ?"

"వీళ్ళు మగాళ్ళు—ఎప్పుయినా అనుకుంటారు అనుకున్నవి చేయగలరు !" అంది

నాకు ఒళ్ళు మండింది "ఏమిటో మనకి వాళ్ళకీ తేడా ? మనం మట్టుకు చదవలేమా ?" అన్నాను చిరాగ్గా

"చదవలేమనికాదు సావిత్రీ—చదవనీయరు ! కొంచెం ఆలోచిస్తే మనం చదవాలని అంతగా పట్టుబట్టం కూడా !

"అంటే ?"

సమాధానం చెప్పకుండానే సరోజా వాళ్ళ అమ్మగారు రెండు కప్పుల్లో కాఫీ పట్టుకొచ్చారు నేను "నమస్కారమండి పిన్నిగారూ" అన్నాను లేచి నిలబడి

"నువ్వు వచ్చి ఉంటావని అనుకుని నీక్కూడా కాఫీ పట్టుకొచ్చాను చూశావా !" అని నవ్వింది ఆవిడ

"అయితే మీకు జోస్యం తెలుసన్నమాట—నేను పాసవుతానో లేదో చెప్పండి మరి" అన్నాను

"అది చెప్పనుగాని మీ నాన్నగారు ఏలూరు వెళ్ళినపని ఏమవుతుందో చెప్పగలను" అంది

నాకు ఆశ్చర్యం వేసింది— ఈవిడకెలా తెలుసా అని

"ఆ వెళ్ళిన పనేమిటో కూడా చెప్పగలరా ? నామట్టుకు నాకు తెలియదనుకోండి—ఇంటికెళ్ళి మా అమ్మనడిగి వెరిఫై చేసుకుంటా" అన్నాను నవ్వుతూ

నిజంగా నాన్నగారు ఏలూరు ఎందుకు వెళ్ళారో నాకు తెలియదు అనలాయన వెళ్ళాక తెలిసింది నాకు వెళ్ళినట్లు

నిండుగా నవ్వా రావిడ "చూడవే సరోజా—పెళ్ళికూతురు ఇప్పటినుంచీ సిగ్గుపడుతోంది ! మన విశ్వం గురించి వీళ్ళ అమ్మగారికి చెప్పాను అందుకనే వెళ్ళారాయన ఏలూరు" అని నా వంక చూసి నవ్వి లోపలికి వెళ్ళిపోయిందావిడ

"విశ్వం ఎవరు ?" అనడిగాను అర్థంకాక

"'గారు' అను" అని నవ్వి—"మా పిన్నికొడుకు మెడిసిన్ ఫైనలియర్ చదువుతున్నాడు చాలా బావుంటాడులే ఇంతకీ ఇందాకటిసీ ప్రశ్నకి సమాధానం అర్థమయిందా ?" అంది సరోజ

"ఏ ప్రశ్నకి ?"

"మనం మట్టుకు చదవలేమా ?" అనడిగావు అసలు నీకు పెళ్ళి చేసుకోవాలనిఉందా—చదువుకుని జీవితాంతం ఇలానే ఉందామని ఉందా ?" అనడిగింది

"ఇంకా కొన్నాళ్ళు చదివిన తరువాత "

అని నాన్చేశాను

"పెళ్ళి చేసుకోవాలనుంది ! కాని అప్పుడు నిన్ను చేసుకునేదెవరు ? చేసుకోవటానికి సిద్ధపడిన వాళ్ళకి మనం కట్నం పోయగలమా ?" అంది

నాకు సరోజ తర్కం అర్థం కాలేకపోగా విసుక్కూడా తెప్పించింది "అసలు నువ్వు చెప్పేదేమిటి ?" అన్నాను

"లాజిక్ అమ్మాయి లాజిక్ అర్థమయ్యేట్టు చెబుతాను విను మనం శ్రీ యూనివర్సిటీ చదువుతే గ్రాడ్యుయేట్ భర్తగా కావాలి. మనం డిగ్రీ చదువుతే ఎమ్ ఏ బి లేకపోతే ఇంజనీరో, డాక్టరో కావాలి అంతకి తక్కువ మనం ఆలోచించలేం అవునా ?"

"పొరపడ్డావు నాతో సమానంగా చదువుకున్నా, చివరికి నాకన్న తక్కువ చదువుకున్నా నాకేమీ అభ్యంతరం లేదు" అన్నాను దృఢంగా.

"చూశావా నువ్వు "చివరికి" అనటంలోనే నువ్వు ఎంత తెగించి అంటున్నావో అర్థమవుతోంది ఇంకో విషయం నీకన్న తక్కువ చదువుకున్నా నీ కభ్యంతరం ఉండకపోవచ్చు కాని తన కన్న ఎక్కువ చదువుకున్నదాన్ని చేసుకునేందుకు సాధారణంగా ఏ మగాడు ఒప్పుకోడు సంసారంలో అన్నివిధాలా — డబ్బులోగాని, చదువులోగాని భార్యకన్న పైచేయిగా ఉన్నప్పుడే 'భర్త' అంటే భరించువాడు అన్నమాట సార్థకమవుతుందని మనవాళ్ళ ఉద్దేశం అది రైటు, తప్పు అన్నది ప్రస్తుతం మనకి చర్చనీయాంశం కాదు . కాబట్టి మనకన్న ఎక్కువ చదువుకున్నవాడు గాని, కనీసం మనంత చదువుకున్నవాడుగాని రావాలన్నమాట అంటే మనం ఎమ్ ఏ పాసయితే అంతకిలోపు వాళ్ళంతా మనజోలికిరారు" అని నవ్వింది

నేను మాట్లాడలేదు

"అంత పై చదువుకి వెళ్ళేవారెంతమంది ఉంటారు ? అందులోనూ, మళ్ళీ కులాలు, గోత్రాలు వగయిరా ఉండక తప్పదు వారికి ఉండే ఆశలు ఎటువంటివి? వారిమీద వారి తల్లి తండ్రులకుండే ఆశలు ఎంతలో ఉంటాయి ? అంతవరకు మీవాళ్ళు పెట్టగలరా ? కట్నాలు ఉండవచ్చా ఉండకూడదా అన్న సమస్య చర్చలవరకే తప్ప మనకిష్టమున్నా, లేకపోయినా కట్నాలన్నవి ఇప్పట్లో పోయేవికావు—ఇంకా వెర్రితలలు వేయకుండాఉంటే అదృష్టవంతులమే !

(41-వ పేజీ చూడండి)



"ఒరేయ్! నీ కోతికి టాక్సు కట్టావా ?"

మీరు
ఉబ్బసం
వల్ల బాధపడుతుంటే

ఎఫజోన్ బిళ్లలు మరల భారతదేశంలో దొరుకుచున్నవి. ఉబ్బసం, రొమ్ముపడిశెం, గుండె పంజా, గుండెలలో కఫం, హె జ్వరం, తత్సంబంధమైన వ్యాధుల వల్ల బాధపడు వారికి ఎఫజోన్ గుణకారి ఎఫజోన్ సేవించుటకు సులభమైనది. సురక్షితమైనది, రూఢిగా గుణమిచ్చునది శీఘ్రనివారణ గలిగించునది

ఎఫజోన్ మాత్రమందలి వైద్య శాస్త్రీయమైన ఔషధ పదార్థముల గుణములు దిగువ వివరింపబడినవి. —

1 ఎఫజోన్ శ్వాసనాళములయొక్క కండరముల ఈడుపును పోగొట్టె శక్తివంతమైన గుణమును గలిగియున్నది.

2 ఎఫజోన్ శ్వాసనాళములు మరియు గొంతులోగల గట్టి శ్లేష్మమును పలుచన పరచును అందువల్ల అది సులభంగా దగ్గు మూలకంగా తొలగింపబడగలదు.

3 ఎఫజోన్ ఊపిరితిత్తులందలి రక్తనాళములలో అధికకూడికయైన ఒత్తిడిని నివారించును

4 ఎఫజోన్ గుండెలలోని అత్యాయాసకారక ఒత్తిడిని తగ్గించినవిచేపేశక్తి నిహెచ్చించును

5 ఎఫజోన్ నరములను శమనపరచే గుణము గలిగియున్నది ఇందు మూలకంగా ముమ్మరమైన ఉబ్బసంయొక్క ముఖ్యగుణమైన దడతో గూడిన ఒగర్పును తొలగించును మరియు రొమ్ము పడిసెపు బాధైన ఎడతెగని దగ్గును తగ్గించును

ఉబ్బసం వేగముగా తాకి విజృంభించును కాని అది తాకిన స్వల్పమాత్రపు చిహ్నం కనిపించగానే ఒక ఎఫజోన్ బిళ్లను మ్రింగినయడల మీకు రూఢియైన శీఘ్రనివారణకలుగును

ఎఫజోన్ యొక్క యోగ్యమైన ప్రశంసనీయ గుణములు, దానిని వాడినట్టి అనేక వ్యాధిపీడితుల వల్లను, దానిని నిర్ణయించిన అనేక మంది డాక్టర్ల వల్లను, ఋజువు పరచబడినవి ఎఫజోన్‌లో అలవాటు కాగల ఓషధులు లేవు ఇది 15, 45, 100 మాత్రలుగల ప్యాకెట్లలో కెమిస్టులందరి వద్దను మందుల షాపులన్నిటిలోను దొరుకుచున్నది.



EPHAZONE

ఎఫజోన్ నిర్మాతలు మరియు పంపిణీ దారులు:

జె.ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్,

ఇండియా లిమిటెడ

బొంబాయి కలకత్తా మద్రాస్ ఢిల్లీ



ఆదర్శాలు అంతర్యాలు

— సింగరాజు లింగమూర్తి

జరిగిన కథ

పోలయ్య అంటే ఆ ఊళ్ళో చాలా మందికి అభిమానం, గౌరవం కొంతమందికి అతనిపై అయిష్టం కలగడానికి కూడా కారణం లేక పోలేదు నరసింహప్ప చలమయ్య ఒకరినొకరు సాధించుకోవాలని ఎత్తులు వేస్తూ ఉంటారు నరసింహప్ప పోలయ్యను తన పక్షంలో చేర్పించటానికి ప్రయత్నిస్తాడు పోలయ్యకు, నరసింహప్ప పెద్దకూతురు ఇందిరకు, రాజారావు ట్యూషన్ చెబుతూ ఉంటాడు ఇందిర చెల్లెలు లలిత రాజారావును ప్రేమిస్తుంది నరసింహప్ప రాజారావు ట్యూషన్ మాన్పిస్తాడు రాజారావును మంచిచేసుకునేందుకు చలమయ్య అలివేణిని నియోగిస్తాడు ఎన్నికలలో పోటీ చెయ్యమని పోలయ్యను రాజారావు ప్రోత్సహిస్తాడు చలమయ్య ఏర్పాటు చేయించిన మిల్లు కార్మికుల సభ పోలయ్య ప్రసంగంతో అభాసు అవుతుంది అలివేణి రాజారావును ప్రేమిస్తుంది మిల్లు కార్మికులలో రెండు వర్గాలు ఏర్పడుతాయి ఇందిర, లలితలనుగూర్చి చలమయ్య చేస్తున్న ప్రచారాన్ని మునసబు నరసింహప్పకు తెల్పుతాడు

అనుకున్నప్రకారం ఇందిర ఒక దాసీదాన్ని తీసుకొని సీతారామయ్యగారితో మెట్రిక్ పరీక్ష ఇవ్వడానికి విజయవాడ బయలుదేరింది ఆరోజే పోలయ్యను తీసికొని రాజారావు కూడా బయలుదేరాడు స్టేషనులో అంతా కలుసుకున్నారు

పోలయ్యనుచూసి ఆశ్చర్యపడింది ఇందిర

పోలయ్య వేషం పూర్తిగా మారిపోయింది ఖద్దరు లాల్చీ తొడిగాడు ఖద్దరు దోవతి బిళ్ళగోచీపెట్టి కట్టాడు కాళ్ళకు చెప్పులు, క్రాఫింగు, తీర్చిన మీసకట్టు

"ఏమండీ అమ్మాయిగారూ బాగా చదివారా పరీక్షలకు" అని పలుకరించాడు పోలయ్య

వేషంమార్చినా, నాగరికుడుగా తయారైనంత మాత్రాన అతనిలోని వెనుకటి వినయం మారిపోలేదు అనుకుంది ఇందిర ఇదివరకు పోలయ్యతో ఎంతో చనువుగా మాట్లాడేది ఇందిర ఇప్పుడు అతనితో మాట్లాడటానికి ఇరుకున పడుతున్నది

"ఏదో చదివానుగాని పోలయ్యా నెగ్గుతానన్న ధైర్యంలేదు" అంది

సీతారామయ్యగారితో మాట్లాడుతూ నిలుచున్నాడు రాజారావు

ఇంతలో రైలువచ్చి ఆగింది అందరూ ఒకే పెట్టెలో కూర్చున్నారు

మరి కొన్ని నిమిషాలలో రైలు కదిలింది

చెట్లనూ, గుట్టలనూ, పొలాలనూ, ఎలక్ట్రిక్ స్తంభాలను దాటుసుకొని వేగంగా పోతున్నది రైలు ఏదో క్రొత్త లోకానికి పోతున్నట్లు అనిపించింది పోలయ్యకు జీవితంలో రైలు ఎక్కడం అదే మొదటిసారి పోలయ్యకు

కిటికీలోంచి బైటకు వింతగా చూస్తూ కూర్చున్నాడు పోలయ్య

సీతారామయ్యగారు పై బెర్తుమీద పక్కపరచి రాజారావు దగ్గర కూర్చుని కబుర్లు ప్రారంభించాడు

ఇందిర ఏమిటో ఆలోచిస్తున్నదానిలా కూర్చుంది వయస్సు మళ్ళిన దాసీది ఇందిర ప్రక్కనే కూర్చుని చోద్యంగా కిటికీలోంచి జరిగిపోతున్న బాహిర ప్రదేశాన్ని చూస్తున్నది

ఆ పెట్టెలో ప్రయాణికుల రద్దీలేదు వీళ్ళు కాక మరో నలుగురైదుగురు ప్రయాణీకులున్నారు

"తను నీచకులంలో పుట్టాడు తల్లీ తండ్రీ ఎవరో తనకు తెలియదు తన దురదృష్టం కాకపోతే తను పుట్టంగానే తల్లి చనిపోవాలా ? తండ్రి దేశాలమీదకు పోవాలా ? • అమ్మమ్మ పెంచకపోతే తనేమైపోయేవాడు ? • తండ్రి దేశాలమీదకు ఎందుకుపోయాడు • అమ్మ చనిపోయిందన్న విరక్తితో వెళ్ళిపోయా

(38-వ పేజీ చూడండి)



బాలనటి విద్యారాణి

6 ఏళ్ళ వయస్సుగల ఈ పాప ఇప్పుడు 5 హిందీ చిత్రాల్లో నటిస్తోంది నాలుగు భాషలు (హిందీ ఇంగ్లీషు తెలుగు మరాఠీ) మాట్లాడుతుందిట బొంబాయి ఆంధ్రులు శ్రీ నాళం నాగేశ్వరరావు కుమార్తె ఈ చిరంజీవిని.



జాగృతి చిత్ర వదండి ముందుకు ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, నటి కుమారి జమున.


కాళ్ళ్యానము-2
గుభేల్మటంచు జారెగుండె
సూర్యకాంత వాఘ్ఘునా
ఘనమ్ము గర్జనమ్మహో!
మహా మహోగ్ర ధర్షణోమ్
స్నుషాశ్రు వర్ష కారకమ్ము
భర్తృ శత్రు భర్జక
మ్ము సర్వగర్వ భంజకమ్ము
ప్రేక్షకాళి రంజకమ్!
'రాష్టపెట్టు ఆలిగా దుష్టునోరు కాళిగా
నటించుటామె కేళిగా - గయాళిగా
నాతిగాని నాతి - తోక గొప్ప చుప్పనాతిగా...
"ఏయ్ అబ్బీ! ఏవిటన్నే బేహాద్బఅని!
తలుపు చాటు కోడల్లా పెద్దమాటల్చాటు న్ని
లబడి తిడితే తెలీదని- తెలిస్తే తెగబడి
తిడతానని
కదూ? మళ్లీచదూస్తైదాన్ని-నేను కోడళ్లని
వాళ్లని
వేపుకు తింటున్నానని దుష్టునోరు దాన్నని
కదూ నువ్వన్నది? అబ్బీ ఔగాని
నాదుష్టు నోర్లేకపోతే నోలోని
జాతి, వాళ్లలోని గుణం - ఎంత
అట్టడుగున పడి అఘోరించేవని?..."
...దురుసు నోటి పలుకుబడికి
పంతులమ్మ మీరు
బాక్సాఫీసూస్రోత్రాలికి
పలుపుతాడు మీరె
మీరు లేని బయస్కోపు
ఉప్పు లేని చారు
మీరు వచ్చి నిలిస్తేను
పనిక వస్తారె!


దైవయుక్తి
ర్యాలి సూర్యనారాయణ

జరిగిన కథ

పూర్వం ఒకానొక గ్రామంలో ఒక రైతు ఉండేవాడు. అతనికి వాకయ్య, రామయ్య, దేవయ్య అనే ముగ్గురు కొడుకులు, మారమ్మ అనే కూతురు ఉండేవారు. దేవయ్య తెలివి తక్కువవాడు; మారమ్మ మూగదీ, చెవిటిదీ. వాకయ్య సైన్యంలో చేరి జాగీరు సంపాదించాడు. రామయ్య వ్యాపారంలో ఆరితేరాడు. దేవయ్య వ్యవసాయం చేసుకుంటూ తండ్రిని, చెల్లెలిని కనిపెట్టుకొని ఉన్నాడు. కొంతకాలం తరవాత వాకయ్య, రామయ్య వచ్చి తమ భాగాలు పంచుకుపోయారు. అన్నదమ్ములు తగవులాడుకోకుండా ఇలా కాలం గడపటం ఆ ఊరి పొలిమేరలో ఉన్న దెయ్యానికి నచ్చలేదు. వారిలో వారికి పడకుండా చెయ్యమని తన ముగ్గురు పిల్లల్ని ప్రోత్సహిస్తుంది. అవి మూడూ ఆ అన్నదమ్ముల పనులు పాడుచేయడానికి ప్రయత్నిస్తాయి. దేవయ్య మాత్రం లొంగిపోడు.

అప్పటికి దేవయ్య చేను చాలా భాగం దున్నేశాడు. కొద్దిపాటి చెక్కమాత్రం మిగిలిపోయింది. కడుపులో నెప్పిమాత్రం తగ్గలేదు. అయినా అతను పనిమానలేదు. ఏమయినాసరే ఆ కాస్త భాగం దున్నేయాలని పట్టుపట్టాడు. అందుకని మళ్ళీ నాగలిపట్టుకున్నాడు. అలాదున్నుతుంటే, అతని నాగలి కర్రుకి మాటిమాటికీ అడ్డంఏదో తగులుతున్నట్టనిపించింది. భూమిలోంచి దెయ్యప్పిల్లే అలా పట్టుకునేదన్నమాట! అతనికి విసుగు ఆశ్చర్యంకూడా కలిగాయి. "ఇదేమిటి చెప్మా! నాగలి యిన్నిసార్లు అడ్డుకుంటోంది. ఈ చేలో వేళ్లుకూడా లేవే? ఎందుకాగుతోందీ నాగలి?" అని సందేహించాడు. చివరికి అనుమానం తీరక నాగలి చాల్లోంచి చేయిపెట్టి, నాగలి కర్రుక్రింద వెదకడం మొదలుపెట్టాడు. వెదకగా వెదకగా ఆఖరికి చేతికేదో మెత్తగాతగిలితే జాగ్రత్తగాపట్టుకుని పైకితీశాడు. తీరా చూస్తే, నల్లగా సన్నగా వేరులా ఉన్న ప్రాణి అతనిచేతిలో గిజ గిజలాడుతోంది. ఇంకేందుకు? అదే దెయ్యప్పిల్ల! బ్రతికేఉందికూడా!

"ఛ! దీని తస్సదియ్యా! ఎంత అసహ్యంగాఉంది!" అంటూ దేవయ్య దానిని నాగలికర్రకి కొట్టడానికి చేయి పైకి ఎత్తాడు. కెవ్వుమంది దెయ్యప్పిల్ల.

"బాబ్బాబు! నన్నుచంపకు నీకేం కావాలంటే అది చేసిపెడతా!"

"నాకేం చేసిపెట్టగలవు?"

"నువ్వేది చేయమంటే అది."

దేవయ్య బుర్రగోక్కున్నాడు.

"కడుపునొప్పి నులిమివేస్తోంది. తగ్గించగలవా?"

"ఆ నిమిషంలో"

"అదే తగ్గించు."

దెయ్యపిల్ల నాగలిచాలువెంట భూమిలోకి దూరింది. కలియ వెదికింది. పొడుగాటి చేతివేళ్ళతో కెలికింది చివరికి ఒక వేరుముక్కని— మూడుకణుపులు కలదానిని-పైకితీసి దేవయ్య చేతిలో పెట్టింది

"ఈ వేరుముక్కలోని ఒకకణుపు మింగినవాడికి ఎటువంటి రోగం అయినాసరే తగ్గిపోతుంది" అని చెప్పింది.

దేవయ్య, అప్పటికప్పుడే, ఒక కణుపు విరిచి మ్రింగేశాడు. అంతవరకూ ఏడిపించిన కడుపునొప్పి, అరక్షణంలో మాయమైపోయింది. పిల్లదెయ్యం మళ్లీ బ్రతిమాలింది

"ఇకనైనా నన్ను పోనిస్తావా? యింక నీకంటికి కనిపించకుండ భూస్థాపితం అయిపోతా. నామాట నమ్ము." "ఓ దానికేం మహాబాగు దేవుడు నిన్ను చల్లగ చూస్తాడులే" అని దేవయ్య దేవుడిపేరు ఎత్తాడో లేదో ఆ పిల్ల దెయ్యం అమాంతంగా భూమిలోకి దూసుకుపోయింది. ఒక రాయి చెరువులోకి విసిరితే, ఎలా దూసుకుపోతుందో అలా పోయింది. అది పోయినదారి దగ్గరమాత్రం కన్నం ఉన్నది.

తరవాత దేవయ్య మిగిలినరెండు కణుపుల వేరుముక్కనీ తలపాగాలో జాగ్రత్తచేశాడు. మళ్ళ నాగలి బిగించి ఆ కాస్త చెక్కా దున్నడం పూర్తిచేశాడు. ఇంటికివచ్చి ఎడ్లని విప్పి, యింట్లోకి వెళ్ళేసరికి వస్తాదు వాకయ్య, అతనిపెళ్ళాం అప్పుడే భోజనాలదగ్గర కూర్చున్నారు. అతని జాగీరంతా రాజుగారు లాక్కున్నారు. జైలులోంచి బయటపడి తప్పించుకునేటప్పటికి తల ప్రాణం తోకకి వచ్చింది. అందుకని తండ్రి పంచన తలదాచుకుందామని వచ్చేశాడట!

దేవయ్యనుచూడగానే అన్నాడు వాకయ్య, "మీతో బాటే కలో గంజో తాగుదామని వచ్చేశానురా తమ్ముడూ! మళ్లి ఎక్కడే నా నౌకరీ చూసుకునేదాకా నన్నూ నా భార్యనీ నువ్వేపోషించాలి."

"ఓదానికేం మహాబాగు అలాగే ఉండండి" అన్నాడు దేవయ్య

కాని దేవయ్యా వారిప్రక్కనే భోజనానికికూర్చున్నప్పుడు మాత్రం వాకయ్య యిల్లాలికి అతనికంపు కిట్టలేదుట. ఆయనకి చెప్పింది: "ఆ ఎడ్డిమనిషిప్రక్కన తిండితినలేనండి" అని.

అప్పుడు వాకయ్య అదేచెప్పాడు దేవయ్యతో "నీదగ్గర చెమటకంపు కొడుతోందిటరా నాభార్య ప్రక్కన ఉండలేదుట ఆగొడ్లశాలలోకి వెళ్ళి తినకూడదు నీతిండి."

"ఓ దానికేం మహాబాగు. నేను ఎలాగా గొడ్లసావిడికి వెళ్ళి వాటికి

(36-వ పేజీ చూడండి)



దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

28-9-1961 బుధవారము మొదలు
3-10-1961 మంగళవారము వరకు

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా)

ఈ వారం మీపరిస్థితులలో మంచి మార్పులు రాగల అవకాశా లున్నవి ఒకప్రక్క శత్రువర్గం మిమ్ములను కాచుకుని ఉంటూ ఉన్నా మీ జాగ్రత్త వల్ల, ఒకరివల్ల మాటలేకుండా నిలబడగలుగుతారు వ్యాపారవ్యవహారాలలో తోటివారి మాటలు లక్ష్యపెట్టకుండా స్వబుద్ధితో పనులు జరుపుకుని జయం సాధించగలరు ఫలితం కూడా బాగుంటుంది ఇతరుల హాస్యప్రసంగాలను పట్టించుకోనకుండా ఉండటం అవసరం ఇతరుల వద్దనుంచి రావలసిన ధనం, వస్తువులు మొదలయినవాటి నిమిత్తం ప్రస్తుతం ఎదురు చూడటం అంత మంచిదికాదు పదిమందికి సంబంధించిన కార్యకలాపాలలో మీ సమర్థతవల్ల గౌరవము, ఆదరణ లభిస్తవి బంధువులవల్ల నిష్ఠుర ప్రసంగాలు రాగల సమయం విశ్రాంతి ఉండదు కాని, చికాకు పడకుండా బాధ్యతలను నిర్వహించగలుగుతారు.

* * *

వృషభం.

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా)

మీ ధనాదాయమార్గాలు క్రమంగా పెరుగుతవి. అధికారము, అంతస్థు బాగుంటవి వారం మధ్యభాగంలో కుటుంబంలోని వారికి అనారోగ్యం కనుపించి వెంటనే తగ్గిపోతుంది మీ పెట్టుబడులకు తగినంత ఉపయోగం లభిస్తుంది ధన విషయంలో సహాయం చేస్తారని మీరు అనుకునే వారు ఈ సమయంలో చేయలేకపోతారు కాని, చిక్కు ఏమీ ఉండదు వృత్తి ఉద్యోగాలకు సంబంధించిన ప్రయాణాలు చేస్తారు వారం రెండవ భాగంలో ఉష్ణశైత్యప్రభావాలవల్ల బాధపడతారు. తరచు పెద్దవారిని కలుసుకొని ముందు చేయబోవు పనులనుగురించి, వ్యవహారాలనుగురించి సంప్రదింపులు జరుపుతారు ఈవారం మొత్తంమీద యోగదాయకంగా ఉంటుంది అప్పుడప్పుడు సందేహాలు వస్తూఉంటవి నిబ్బరంతో ఉండటానికి ప్రయత్నించండి 28, 29 తేదులలో శుభకార్యాలు, వృత్తిలో గౌరవలాభం—

> **గ్రహస్థితి**
>
> సింహంలో శుక్ర రాహువులు, కన్యలో సూర్యుడు, తులలో అంగారక బుధులు, మకరంలో గురు శనులు, కుంభంలో కేతువు, మేష వృషభ మిధున కటకాలలో చంద్రుడు

* * *

మిధునం.

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా)

ప్రస్తుతం అన్నివిధాలా అనుకూలమైన కాలమే కాని, అనేక సందర్భాలలో మరొకరి సలహా, ప్రోత్సాహము అవసరం అవుతవి మనశ్శాంతి, సుఖము లభిస్తవి శుభ లాభవార్తలు తెలుస్తవి లోగడ మీరు అనుకుంటున్న చిక్కులు వాటంతటవే తొలగిపోతవి గృహ, భూసంబంధమైన మార్పులు, అభివృద్ధి ప్రయత్నాలు స్నేహితుల సహాయంతో ప్రోత్సాహకరంగా జరుగుతవి. అయితే యీ వారంలో ఏపని చేసినా "దూరపు కొండలు నునుపు" అనే సామెతను మనస్సులో ఉంచుకొని చురుకుగా పనులు జరుపుకొనటం మంచిది కుటుంబంలో సుఖం లభిస్తుంది అనుకున్న ప్రకారం ప్రతిపనీ సకాలంలో జరుగుతుంది ప్రయాణాలు మాత్రం అంతగా లాభించకపోవచ్చు 28, 29 లలో శుభ సంబంధమైన ఖర్చులు, సంచార శ్రమ

* * *

కర్కాటకం:

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

క్రొత్త మనుష్యులతో పరిచయం లభిస్తుంది. విలాస వినోదాలతో కాలం చల్లగా జరుగుతూ ఉంటుంది ఇతరులతో చెప్పుకొనటానికి వీలుకాని ఆందోళన మాత్రం మిమ్ములను వేధిస్తూ ఉంటుంది తలవని తలంపుగా కుటుంబంలో ఖర్చులు పెరుగుతవి ఎదటివారి మాటలలో అంతర్యాన్ని గ్రహించకపోవటంవల్ల క్రొత్త బాధ్యతలు, అపవాదులు మీపైకి రాగల సూచనలున్నవి వ్యవహారరంగంలో దైవికంగా అనుకూలత లభిస్తుంది కార్యబాధ్యత, అవసరము కంటె ముందు కనిపిస్తున్నా ఎప్పుడో చేయవచ్చు నను కొంటూ కాలక్షేపం చేస్తారు ఆదాయం మామూలుగానే ఉంటుంది 27, 28 తేదులలో గౌరవప్రాప్తి అధికారులవల్ల అనుకూలత

* * *

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఉన్న పరిస్థితులనుబట్టి మొదట్లో కొంత నిరుత్సాహంతోచినా దైవబలం బాగుండటంవల్ల

న్ని సమస్యలు చాలా ప్రశాంతంగా పరిష్కారం అవుతవి ధనాదాయం పెరుగుతుంది పైవారు మీ మాటకు విలువ నిస్తారు సాహసంతో చేసిన వాదోపవాదాలు ఆరంభంలో శ్రమగా తోచినా ఫలితం తృప్తికరంగా ఉంటుంది పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది నౌకరులు మొదలయినవారు చేయు పనులలో అవకతవకలు జరగటంవల్ల నిరుత్సాహము, దండగ ఖర్చులు ఏర్పడుతవి పుణ్యకార్యాలు అనుకూలిస్తవి ఏ సందర్భంలో ఎవరితో మాట్లాడినా మితంగా ఉండటం అవసరం 2, 3 తేదీలలో దుబారా ఖర్చులు, శుభవార్తలు

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈవారం మీరు వృత్తివ్యాపారాలలో కొంత వరకు అభివృద్ధిని సాధించగలుగుతారు ఆదాయం కన్నా ఖర్చులు మించే అవకాశా యున్నవి ఆరంభించిన పనులు అకస్మాత్తుగా మధ్యలో విలువలసి రావచ్చు కాని, పట్టుదలతో చివరవరకు సాధిస్తారు దేహ ఆరోగ్యం బాగుంటుంది 'మబ్బు పట్టగానే వాన వస్తుందని' అనుకున్నట్లుగా ఏ సందర్భంలోనూ తొందరపడవద్దు బంధువుల వద్ద నుంచి ఎదురుచూస్తున్న వార్తలు ప్రోత్సాహకరంగా ఉండవు ఒకానొక సమయంలో ఉపయోగించక వదులుకున్న ప్రయత్నాలు ఈ సమయంలో ఆరంభించవలసి వస్తుంది స్నేహితులకు ధనసహాయం చేయవలసిన అవసరం కలుగుతుంది

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మాటలతో కాలక్షేపం బాగానే ఉంటుంది కాని, చేయవలసినపనులు మాత్రం నిలచిపోతూ ఉంటవి ఆదాయం సామాన్యంగా ఉంటుంది మీ మాటలలో విపరీతమైన అర్థాలను వెతికేవారు తటస్థపడతారు పిల్లల ఆరోగ్యం గతవారంకన్నా మేలుగా ఉంటుంది ప్రత్యక్షంగా పనులవత్తిడి అంతగా ఉండదు మనస్సుకు మాత్రం విశ్రాంతి తక్కువ అవసరానికి డబ్బు సర్దుబాటు చేసుకొనలేక చిక్కువడవలసి వస్తుంది శుభవార్తలు తెలుస్తవి సాధ్యమైనంతవరకు ప్రతి పని నిరాడంబరంగా జరుపుకొనటం అవసరం, దైవకార్యాలల్లో పాల్గొంటారు 30, 1 తేదీలలో ధనలాభం, సంఘంలో గౌరవం

* * *

వృశ్చికం :

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఇతరుల కార్యభారం మీపైన పడుతుంది తలవనితలంపుగా జరిగే ఒక ప్రమాదంనుంచి తప్పుకుని బయటపడ గలుగుతారు ప్రస్తుతం ఖర్చులు విశేషంగా ఉంటవి కాని, సుఖము, సంతృప్తి పొందలేకపోతారు మీరు సంప్రదించదలచుకొన్న వ్యక్తులు సమయంలో కనుపించరు బంధుమిత్రులవల్ల ఖర్చులు పెరుగుతవి వ్యాపార వ్యవహారాలలో శ్రమపడి కార్యం సాధించవలసి వస్తుంది చేతికి అందేటట్లు కనుపించిన ఫలితం ఎప్పటికప్పుడు దూరం అవుతూ ఉంటుంది పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది కోర్టు కచేరీలలో కీర్తిప్రతిష్ఠలు మాత్రం దక్కుతవి 2, 3 తేదీలలో శుభ సూచనలు, అధికారులవల్ల ఆదరణ

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

శ్రమ ఎలా ఉన్నా పౌరుషం, పట్టుదల ప్రధానం అవుతవి మిమ్ములను తేలికగా చూచే వారికి సమాధానం చెప్పగలుగుతారు అనేకమంది కలిసి చేయు కార్యక్రమాలలో ప్రధానస్థానంలో నిలవవలసి వస్తుంది కలహ ప్రసంగాలు వచ్చేటట్లు కనుపించవచ్చు కాని, పైకి మాత్రం పొంగవు మరొకరివిషయాలలో సారథ్యం వహించి రకరకాల సమస్యలను పరిష్కరించ గలుగుతారు డబ్బు ఎవరిదైనా అవసరానికి ఇబ్బంది పడకుండా ఉపయోగించుకో గలుగుతారు ఈ సమయంలో అంతులేని ఆలోచనలు, ఆహారమునందు అనిష్టత, అజీర్ణము కనుపిస్తవి

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఈవారం వృత్తివ్యాపారాలలో మీ శక్తికి తగినట్లు అవకాశాలు లభిస్తవి ఆలోచించి ఒక నిర్ణయం చేస్తే దానికి తిరుగు అంటూ ఉండదు మీ మాటలు, మీ పనులు పదిమందినీ ఆకర్షించే పద్ధతిలో ఉంటవి కుటుంబంలోని వ్యక్తులలో అభిప్రాయ భేదాలు తొలగి మనశ్శాంతి లభిస్తుంది ఒకటి రెండు పనులు నిలుపుకొనవలసి వస్తుంది కాని, అందువల్ల ఏవిధమైన లోపము ఉండదు ఈ సమయంలో అనవసరంగా మిమ్ములను భయపెట్టేవారు ఉంటారు పై మోసభాషలను నమ్ముకుని క్రొత్తవారితో చేరతగిన సమయంకాదు.

* * *

ఈవారము ధరలు

బంగారు ధర ఈవారం ఆరంభంలో కొద్దిగా పెరిగి 29 నుంచి తగ్గుతుంది. వెండి ధర నిలకడగా ఉంటుంది నూలు, నూలు వస్త్రాలు వీటి ధరలు కొద్ది కొద్దిగా పెరుగుతవి ముందు ముందు ఇంకా పెరగవచ్చు ధాన్యంధర మందీలో నిలకడ, నూవుల ధర గతవారంకన్నా మందీ వస్తుంది అయితే వారాంతంలో అకస్మాత్తుగా తేజీ వస్తుంది చింతపండు ధర మందీ వస్తుంది మిర్చి ధరలో గిరాకి ఆరంభం అయ్యే సూచన లున్నవి వేరుశనగ నూనె ధర హెచ్చు తగ్గులు లేకుండా నిలకడగా ఉంటుంది బెల్లం ధర పెరిగినా వెంటనే తగ్గే అవకాశా లున్నవి

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

గ్రహబలం బాగున్నది అప్పటికప్పుడు తలచుకుని ఆరంభించిన పనులు సంతృప్తికరంగా నెరవేరుతవి ఏపని నిమిత్తం ఎవరివద్దకు వెళ్ళినా అనుకూలంగా సాధించుకురాగలుగుతారు మీరు వ్రాసే ఉత్తరాలలో మరొకరి మనస్సుకు చికాకు కలగకుండా చూచుకొనండి వేళకు నిద్ర, ఆహారము అమరకపోవడంవల్ల ఆరోగ్యం దెబ్బతినకుండా చూచుకొనండి మరొకరి బలవంతానికి లొంగి తెలియని పనులలో దిగవద్దు నౌకరులతో అభిప్రాయ భేదాలు వస్తవి వారాంతంలో కుటుంబంలోని వారికి అనారోగ్యం చేస్తుంది 27, 28, 29 లలో కష్టవార్తలు, జరిగిపోయిన పొరపాట్లను గురించి ఆందోళన

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

మిమ్ములను పైకి తీసుకొని రావటానికి ప్రయత్నించే మిత్రులు లభిస్తారు ధనవిషయంలో ఇంతకుముందున్న వత్తిడి బాగా తగ్గుతుంది ఏదైనా ఒక ప్రయత్నం ఆరంభిస్తూ ఉండగానే అన్నిపనులు ఒకేసారి చేయవలసిన అవసరం ఏర్పడుతుంది దైవబలం బాగున్నది కనుక సకాలంలో మాట దక్కుతుంది అధికారులతో ఏవిధమైన సంప్రదింపులు పెట్టుకోవద్దు అనవసరంగా మాటలలో దింపి మీ కాలాన్ని వృథా చేసేవారు తటస్థపడతారు జాగ్రత్త 1, 2 తేదీలలో విలువగలవస్తువులు కొంటారు లాభ వార్తలు ★


అగ్గిరాముడు
బొమ్మల కథ
సత్యమూర్తి
3
అందాకా ఇది.
రామం మీదకు దూకిన దొంగకి రామం చేతిలో ఉన్న కత్తి జబ్బలో గుచ్చుకుని అబ్బా అని అరిచేలోగా రామం పుంజుకుని మరో నాలుగు కాజలు తినిపించాడు
ఎక్కువ తిని మొహం మొత్తడం వలన ముల్లాయనం చిత్తగించాడు దొంగల ముఠాలో వాడు
వెంటనే బండి వాణ్ణి లొంగదీసి
ఆ బండి చక్రానికి అతణ్ణి కట్టివేసి
నువ్వ ఇక్కడే పడుండు
కేకలు వినవచ్చిన వైపు పరుగెడుత్తాడు
అక్కడ ఒక గుర్రబ్బండివాడు ఒక దొంగ, ఒక ముసలాయనా ఉన్నారు
3

పదిమంది బుద్ధిహీనులు

'శాంతిశ్రీ'




ఒకరోజున అక్బరు, బీర్బల్ ఏవో విషయాలు చర్చించుకుంటున్నారు. అప్పుడు అక్బరు బీర్బల్‌తో ఈ విధంగా అన్నాడు "నేను చాలమంది తెలివైనవాళ్ళను కలుసుకొన్నానుగాని, బుద్ధిహీనులను ఎక్కడా కలిసికోలేదు. ఒక వ్యక్తిని అతని చేష్టలుబట్టి, మాటలుబట్టి తెలివైనవాడని మనం కనిపెట్టవచ్చు కాని తెలివితక్కువవారిని మనం ఎలా కనిపెట్టగలం?"


"దానిలోనూ ఏమీ కష్టం లేదు ప్రభూ! ఒక వెఱ్ఱివాడి గూడా అతని మాటలు బట్టి, చేష్టలుబట్టి వాణ్ణి తెలివితక్కువవాడని గ్రహించవచ్చు." అన్నాడు బీర్బల్.

"అలాగా! అయితే బీర్బల్! నీవు ఈ నగరంలోఉన్న పదిమంది బుద్ధి

(34-వ పేజీ చూడండి)



అట్టమీద బొమ్మలో అణా ఇస్తాన్నావు - మరి - మరి - ఇప్పుడు అర్ధణాయే ఇస్తావేం - ఈ వేళ కూడా ఇంతే - ?
ఆ - ఎప్పుడూ ఇంతే - ఆట మాటాడితే - అది కూడా ఇవ్వను
అయ్యో - అదే విషయము - ఇదే వరస - దేనికదే చెప్పుకోవాలి అప్పుడూ అంతేష - ఈ వరస → చిత్తగించండి
చూచితివా వకుళా - అదే పారిజాతవృక్షము - అమ్మగారు ఎడమకాలితో తన్నిన దెబ్బకు దేవేంద్ర లోకము గజగజలాడినది - నిన్ననే దెప్పించినారు ఆమొక్కను
వీరేనా ఆదర్శ పురుషులు
నలుడు
భీముడు
ఎప్పుడు ఇంతే!
...టకం విన్నారు - ఇందు పాల్గొ......
- ఎప్పుడూ ఇంతే!
రూపాయి అప్పు కావాలా! నువ్వెప్పుడూ ఇంతేరా అప్పారావ్?
పోనీ రెండు రూపాయ లియ్యి


పైగా - ఓ దమయంతీ ఆ నల మహారాజు వంట చేయగలడు
ఏమయ్యా అర్జునా - ఏమిటిది - మాకూ భార్య అన్నచో భయ భక్తులున్నవి - కానీ ఈ విధముగా రాజకీయ రహస్యములు, పద్మవ్యూహము ఛేదించు మార్గములు అడిగిన వెంటనే చెప్పు కొందురా - రమ్మురమ్ము
నీ కోసం సప్తసముద్రాలు దాటుతాను - మంటల్లో దూకుతాను - దేనికైనా తెగిస్తాను. ఏదన్నా చేస్తాను -
వంట చేస్తావా?
పన్నులు
సామాన్య పౌరుడు
ఎప్పుడూ ఇంతే—
ఆహా చందమామా ఓహో ఓటూ !!
ఎప్పుడూ ఇంతే:
ఏమండీ - ఏమిటిదంతా? ఆఁ ఏమిటంట - తెలీక అడుగుతా. - అబలలైన మా ఆడాళ్ళనిలా నడి పేజీల్లోకి ఈడ్చి నవ్వులపాలు చెయ్యడం తప్ప - వేరే పని లేదూ! ఇంకోటి చేత కాదూ! ఎప్పుడూ ఇంతే! నేనెదైనా మిమ్మల్ని రాసి రంపాన పెడుతున్నానా! నోరెత్తి ఒక్క ముక్క అన్నానా? ఆఁ?
శంకర్

హీనులను పట్టి నావద్దకు తీసుకు రాగలవా?" "అలాగే ప్రభూ! తప్పకుండా తీసుకువస్తాను." అన్నాడు బీర్బల్.

అందువలన 'బీర్బల్' నగరములోనికిపోయి తెలివితక్కువ వాళ్ళను వెదకటం ప్రారంభించాడు అతడు అనేకరకాలైన మనుష్యులను కలుసుకొన్నాడుగాని నిజంగా ఎవరు తెలివితక్కువ వాళ్ళో నిర్ణయించలేకపోయాడు.

ఒక రోజున ఒక మనిషి గుఱ్ఱం మీద స్వారీ చేస్తూ నెత్తిమీద గడ్డిమోపు పెట్టుకొని రావడం బీర్బల్ చూసాడు ఆ మోపు నెత్తిమీద ఎందుకు పెట్టుకున్నావని బీర్బల్ ఆవ్యక్తిని ప్రశ్నించాడు

"నా చేతులతో ఈ గుఱ్ఱం కళ్ళెం పట్టుకొన్నాను. ఆ మోపును గుఱ్ఱంమీద పెట్టటానికి వీలులేదు అది చాల బలహీనమైనది దానిమీద మోపుపెట్టినట్లైతే ఆ బరువుకు ఆగలేక అది క్రిందపడి చచ్చిపోతుంది." అని సమాధాన మిచ్చాడా వ్యక్తి.

'బీర్బల్' ఆ మనిషియొక్క చిరునామా తీసుకొని అతణ్ణి పంపి కొంచెందూరం వెళ్ళగా అతనికి ఒక కేక వినిపించింది 'బీర్బల్' ఆ కేక వచ్చిన వేపు వెళ్ళిచూడగా, అక్కడొక మనిషి బురదలో పడిపోయి యుండుట కనిపించింది అతడు వెల్లికిలా పడిపోయి యుండెను కాని అతడు తన చేతులను మూడు అంగులదూరము వరకు చాపి నిట్టనిలువుగా ఉంచెను అది చూసి అతడు సులభముగా పైకి లేవగలడని బీర్బల్ గ్రహించి అతన్ని లేవదీయక ఈ విధంగా అన్నాడు.

పదిమంది బుద్ధిహీనులు

(31-వ పేజీ తరువాయి)

"నువ్వెందుకు పైకి లేవలేవు?"

అతడు లేవలేనని సమాధానము చెప్పాడు.

"సరే నాచేతులు పట్టుకో నిన్ను పైకి లేవనెత్తుతాను" అన్నాడు బీర్బల్

"కాదు నాచేతులను ముట్టుకోవద్దు నాజుట్టును పట్టుకొని పైకి లేవనెత్తు" అన్నాడా వ్యక్తి.

"నీ చేతులకు ఏమొచ్చింది. వాటికేం?అవి బాగానేవున్నాయిగా"



"అసలుసంగతి చెపుతాను ముందు నన్ను పైకి లేవనెత్తు" అన్నాడావ్యక్తి

అందువలన బీర్బల్ ఆ మనిషిని జుట్టుపట్టుకొని పైకి లేవనెత్తాడు ఆ వ్యక్తి అప్పటికీ తన చేతులను వెనుకటిలాగానే మూడు అంగుల దూరంవరకూ చాపి ఉంచాడు మరల బీర్బల్ అసలు విషయ మేమిటని ఆ వ్యక్తిని అడిగాడు ఆ వ్యక్తి ఇలా చెప్పాడు "అయ్యా! నాకు ఒకపెట్టె కావలసివచ్చింది. వడ్రంగివాడు పెట్టెకొలత ఎంతని నన్ను అడిగాడు నేను తిరిగి ఇంటికివెళ్ళి నావద్దనున్న పాతపెట్టెకొలత తీసుకొని వస్తున్నాను అది ఈ మాత్రం వెడల్పు ఉంటుంది" అని తన చేతులను చూబించి,"దారిలో కాలుజారి బురదలోపడ్డాను. చేతుల సహాయమున నన్ను పైకి లేవనెత్తినచో పెట్టె కొలత పోవునని మిమ్మల్ని జుట్టుపట్టుకొని లేవనెత్తమంటిని" అన్నాడు.

"బీర్బల్" అతని పేరు, చిరునామా తీసుకొని అతన్ని పంపివేశాడు

తరువాతదినము ఉదయమున "బీర్బల్" నగరములో తిరుగుచుండగా ఒక మనిషి పరిగెత్తుకుంటూ వచ్చి అతనిమీద పడ్డాడు

బీర్బల్ కోపంగా అతనితో, "ఏం? కళ్ళుకనిపించటంలేదా? మీద పడిపోతున్నావు?" అన్నాడు

అతడు భయంతో, "అయ్యా! క్షమించండి. మిమ్మల్ని చూసుకోలేదు నేను మసీదులో ప్రార్థనచేసి నా ప్రార్థన ఎంతవరకు వినిపించునో అని కంగారుగా పరిగెత్తుచుంటిని. దారిలో మీరు నాకు అడ్డురాకపోతే ఆధ్వనిని వెంబడించి అది ఎంత దూరము వెళ్ళగలదో తప్పక కనుగొనియుందును" అన్నాడు

బీర్బల్ నవ్వుకొని అతని పేరు, చిరునామాగూడా తీసుకొని అతనిని పంపివేశాడు కొంతదూరము అతడు నడచి వెళ్ళేటప్పటికి ఇద్దరు మనుష్యులుదెబ్బలాడుకోటం చూచాడు. వెంటనే వారిని విడిపించి వారెందుకు పోట్లాడుకొంటున్నారో కారణ మడిగాడు

అందులో ఒక మనిషి బీర్బల్‌తో "అయ్యా! నాగేదె ఈతనిని ఏమి చేసినదని ఈతడు తన పెద్దపులిని నా గేదెమీదకు వదులుతాడు" అనడిగాడు.

"నాకు గేదె కనిపించదు, పెద్దపులి కనిపించదు. ఆ చెప్పేదేదో

సరిగ్గా చెప్పండయ్యా!" అన్నాడు బీర్బల్.

ఆ మనిషి ఇలా చెప్పాడు

"మే మిద్దరమూ కలసి ఇలాగ నడుస్తుండగా ఈ మనిషి నన్ను, 'హఠాత్తుగా నీకిపుడు దేముడు ప్రత్యక్షమై నీకు ఏం కావాలని అడిగితే నీవు ఏమి వరం కోరుకుంటావు?' అనడిగాడు అందుకు నేను పాలకు చాల ఇబ్బందిపడుతున్నా గాబట్టి భగవంతుని ఒక గేదె ఇమ్మని కోర్తానని చెప్పి 'దేముడు ప్రత్యక్షమైతే నివేమి వరం కోరుకుంటా వని అతనిని అడిగాను. అతడు, 'నీ గేదెను చంపటానికి నేనొక పెద్దపులిని వరంగా కోరుకుంటాను' అన్నాడు. "ఆ మనిషి ఇలా చెప్పుచుండగా ఒక మనిషి నెత్తిమీద కుండ ఒకటి పెట్టుకొని అక్కడకు వచ్చి బీర్బల్‌తో, ఈ ఇద్దరు తెలివితక్కువవాళ్ళతో మాట్లాడుతున్న నువ్వుగూడా ఒక దద్దమ్మవు" అన్నాడు ఆ ఇరువురి వేపు తన చేతులు చాపి చూపించి. వెంటనే ఆతని నెత్తిమీదున్న కుండ కాస్తా క్రిందపడిపోయింది అది పగిలి దానిలోఉన్న నెయ్యంతా ఒలికిపోయింది అదిచూచి అతడు, "మీరు ముగురూ తెలివితక్కువ దద్దమ్మలు కాకపోతే నా ఎముకలు ఈ కుండ వలె పగిలి నారక్తం ఆ నేతివలె ప్రవహించేది" అన్నాడు.

బీర్బల్ మరల ఆ ముగ్గురి పేర్లను, చిరునామాలను వ్రాసుకొని వారిని పంపవేశాడు

మరికొన్ని దినములు గడిచాయి. "బీర్బల్" కోటనుండి ఇంటికి పోవుచుండెను. అప్పటికి బాగా చీకటిపడిపోయింది. దారిలో అతనికి ఒకమనిషి దీపస్తంభము క్రింద ఉండి దేనికోసమో వెతుకుచుండుటం కనిపించింది ఆతడు "బీర్బల్"ను ఆపి కాస్త సహాయము చేయమనెను

"నువ్వేమి పోగొట్టుకొన్నావు?" అనడిగాడు బీర్బల్.

"నా బంగారు ఉంగరమును పోగొట్టుకొన్నాను" అన్నాడతడు.

"నీ ఉంగరము ఇక్కడే పోగొట్టుకొన్నానని గట్టిగా చెప్పగలవా?" అనడిగాడు బీర్బల్

"లేదు. నేను ఉంగరాన్ని ఇక్కడకు పదిగజముల దూరములో పోగొట్టుకొంటిని అక్కడ చీకటిగా ఉంది. అందుకని ఇక్కడ దీపము



ఉందిగాబట్టి బాగా కనిపించునని ఇచ్చట వెదుకుచున్నాను" అన్నాడు ఆ వ్యక్తి.

మరొకడవు దొరికావు నాయనా అనుకొని బీర్బల్ ఆతని చిరునామా తీసుకొన్నాడు

మరియొకసారి బీర్బల్ ఒక వ్యక్తి ఉంగరముకోసం వెదుకుచుండగా చూచి ఏమిటని అడిగాడు

అతడు, "నే నీ ప్రాంతంలో ఒక ఉంగరం కప్పెట్టితిని" అన్నాడు

"ఆ ఉంగరం ఇక్కడే కప్పెడితినని రూఢిగా చెప్పగలవా?" అని బీర్బల్ ప్రశ్నించాడు

"ఓ ఖచ్చితముగా చెప్పగలను. కాని నేనా ఉంగరమును ఒక వారం రోజుల క్రితము ఒంటె ఆకారములోనున్న మబ్బు గుర్తుగా పెట్టుకొని దానిక్రింద కప్పెడితిని. ఆ మబ్బు ఇప్పుడు ఇక్కడ లేదు దానితో పాటుగా నా ఉంగరంగూడ పోయి ఉంటుందేమో అని నే ననుకుంటున్నాను" అన్నాడావ్యక్తి. బీర్బల్ ఆ వ్యక్తి పేరు, చిరునామా తీసుకొని రాజాస్థానమునకు వెళ్ళిపోయెను.

అతడు అక్బరు ఆజ్ఞతీసుకొని ఆ ఎనమండుగురు వెర్రి వాళ్ళను అచట హాజరుపరచి వారి కథలనన్నిటిని విపులముగా అక్బరుకు చెప్పాడు

అప్పు డక్బరు, "ఇక్కడ ఎనమండుగురు మాత్రమే ఉన్నారు. మిగిలిన ఇద్దరూ ఎక్కడ? నేను పదిమందిని తీసుకొనిరమ్మని నీతో చెప్పానే?" అన్నాడు

"పదిమంది ఇక్కడే ఉన్నారు మహారాజా! ఎనమండుగురను నేను తీసుకువచ్చాను తొమ్మిదవవాడను నేను ఎందుకంటే నగరంలో ఉన్న వెర్రిబాగులవాళ్ళను వెదకటం కోసం అమూల్యమైన ఎనిమిది దినాలు వ్యర్థంచేసుకొన్న నేను తొమ్మిదవ చవటను" అన్నాడు

"సరే! మరి పదవవాడు ఎక్కడా?"

"వారుగూడా ఇక్కడే మహారాజా! ఆ పదవవారు మీరు. రాజ్యాంగ విషయాల్ని, ప్రజాపరిపాలనను చూచుట మాని నగరంలో ఉన్న వెఱ్ఱివాళ్ళను పట్టి తీసుకు రమ్మనమని చెప్పిన మీరూ వెఱ్ఱివారే" అన్నాడు బీర్బల్ చిరునవ్వుతో

అక్బరు, ఆస్థాన ఉద్యోగులు "బీర్బల్" యొక్క ధైర్యసాహసాలకు చాల ఆశ్చర్యపడి ఆతని మాటలకు నవ్వుకున్నారు. ★

"కోత వెయ్యాలి. ఇప్పుడే పడతాను"

అని అతని గిన్నె తీసుకుని దేవయ్య గొడ్లసావిడికి వెళ్ళాడు అక్కడనుంచి పొలంకూడా వెళ్ళి పోయాడు.

4

వస్తాదు వాళయ్యని పట్టుకున్న దెయ్యప్పిల్ల అనుకున్న ప్రకారం తనపని ముగించుకుని, దేవయ్యని పట్టుకున్న పిల్లదెయ్యం ఏంచేస్తోందా అని, అవసరం అయితే సహాయం చేద్దామని పొలం దగ్గరికి వచ్చింది. తీరాచూస్తే యేముంది? తన వాడు దూసుకుపోయిన బిలం మాత్రం కనిపించింది.

"అయితే మా వాడికి యేదో మూడిందన్న మాట" అనుకుంది తనలో. "వాడిస్థానం నేను తీసుకోవాలి ఇక్కడి చేను దున్నడం అయిపోయింది కనక ఈ వెర్రి నాయన పని బీడుచేలో పట్టాలి"

అంతే ఆ మర్నాడు దేవయ్య బీడు పొలం నీటిమడుగైపోయింది. గడ్డిఅంతా బురదకొట్టుకుపోయింది. ఇదంతా ఆదెయ్యప్పిల్లపనే! అయినా దేవయ్య విడిచి పెట్టలేదు ఒక కొడవలి పుచ్చుకుని గడ్డికోయడం ప్రారంభించాడు. కాని అడుగడుగునా కొడవలి మొక్కపోయేది. చివరికి పదునుపోయి బండబారిపోయింది. ఎంత తంటాలుపడ్డా లాభం లేక పోయేసరికి దేవయ్య "ఇలాయితే లాభంలేదు. ఇంటికిపోయి ఆకురాయి వగైరా తెచ్చి కొడవలికి పదునుపెట్టి మళ్లీ కోయాలి పనిలో పని అన్నం కూడా యిక్కడికే తెచ్చుకోవచ్చు ఎన్ని రోజులయినా సరే ఈబీడుకోయండే విడిచిపెట్టను." అని నిశ్చయించుకున్నాడు.

దేవయ్య కథ

(27-వ పేజీ తరువాయి)

ఈ మాటలు వింది దెయ్యప్పిల్ల. "అబ్బో! వెర్రివెధవది గట్టిపట్టే! ఈ పద్ధతిలో వీణ్ణి లొంగదీయడం కష్టం. ఇంకోలా చూడాలి"అని అనుకుంది. అనుకున్నట్టుగానే దేవయ్యకొడవలి సరిచేసుకుని బీడుకోయడం కొనసాగించాడు దెయ్యప్పిల్ల గడ్డిలో దాక్కుని కొడవలి అంచు పట్టుకుని క్రిందికి తోసేసేది దాంతో గడ్డి కోయడానికి బదులు నేల కరచేది కొడవలి. దేవయ్యకి యిది ఎంతో యిబ్బందిగానే ఉంది. అయినా విడిచి పెట్టలేదు. ఇంచుమించు బీడంతా అయిపోయింది కొంచెం పల్లపు చోటు బురదనేలమాత్రం మిగిలి పోయింది. అక్కడికిచేరుకుంది దెయ్యప్పిల్ల "నావేళ్ళు ముక్కలైపోయినా సరే, వీణ్ణి ఒక్కపోచ కోయనివ్వను" అని పట్టుపట్టింది.

దేవయ్య దిగాడు అందులోకి గడ్డి ఒత్తుగా లేకపోయినా కొడవలి చకచకా సాగడంలేదు. దేవయ్యకి ఒళ్లు మండిపోయింది ఒళ్లు తెలియని ఆవేశంతో కొడవలి విసిరి కోస్తున్నాడు. పిల్లదెయ్యం అతనివేగాన్ని అందుకోలేకపోయింది. ఇంక వేగలేక ఒక పొదలో నక్కింది ఆ విసురులో దేవయ్య పొదనికూడా తెగనరికాడు. దాంతోబాటు దానితోకకూడా తెగి ఊరుకుంది. అలాగే గడ్డికోయడం పూర్తి చేశాడు దేవయ్య. కుర్రాణ్ణి మోపులు కట్టేయమన్నాడు, తను జొన్నకోత కోయడానికి వెళ్లాడు.

కొడవలి సరిగ్గా పనిచేయకపోతే, యింటికి వెళ్ళి కత్తి పట్టుకువచ్చి బరబర నరికి పారేశాడు మొత్తం మీద జొన్నచేను కోయడం పూర్తి అయిపోయింది. "రేపు ఉలవచేను చూడాలి, పూర్తిచేయాలి" అనుకున్నాడు దేవయ్య

తోక తెగిన దెయ్యప్పిల్లకి కంగారు పట్టుకుంది. "ఈ జొన్నచేలోను వీణ్ణి లొంగదీయలేక పోయాను కదా! ఉలవచేలోనైనా వీణ్ణి భరతం పట్టాలి. తెల్లవారాలి నా తడాఖా చూపించాలి"అనుకుంది.

తెల్లవారుతుండగానే ఉలవ చేలోకి వెళ్ళింది పిల్లదెయ్యం. తీరా చూస్తే చేలో కోత పూర్తిఅయ్యిపోయింది దేవయ్య రాత్రికి రాత్రే కోసివేశాడన్న మాట దెయ్యప్పిల్ల చిందులు త్రొక్కేసింది. "అమ్మ! వెధవ నిలువెల్ల నరికేశాడు. ఇంత కన్నా ఎదురుపడి యుద్ధం చేయడమే సుఖంలా ఉందే! వీడి శిగతరగ! వీడు నిద్దరకూడా పోడుకాబోలు. అబ్బె! వీడితో వేగడం కష్టం ఇంక వీడి కుప్పలదగ్గరికి వెళ్లి నాశనం చేయాలి. అంతే!"

ఆ విధంగా దెయ్యప్పిల్ల జొన్న కంకులు కోసి ఉంచిన కుప్పలదగ్గరికి వెళ్ళింది వాటిమధ్యకి వెళ్ళి కొరకడం మొదలుపెట్టింది. వాటిలో వేడి పుట్టించింది ఆవెచ్చదనం హాయిగా ఉందేమో అందులోనే నిద్ర పోయింది

ఈలోగా దేవయ్య ఎడ్లని బండికి కట్టి, పాలేరు కుర్రాడితో సహా వచ్చాడు, కంకుల్ని యింటికి చేరుద్దామని. కుప్పలదగ్గరికి వచ్చిన తరవాత కొడవలి మొనతో ఒక్కొక్క మోపే అందుకుని బండిలోకి విసురుతున్నాడు. అలా రెండు

మూడు మోపులు వేశాడేమో అంతే తరవాత మోపుకి కొడవలి గుచ్చడంలో ఆదమరచి నిద్ర పోతున్న దెయ్యప్పిల్ల నడుంలో సరిగ్గా దిగిపోయింది. పైకి లాగే టప్పటికి ఆ కొడవలి అంచుని అడ్డంగా వ్రేలాడుతోంది దెయ్యప్పిల్ల గుంజుకుంటూ తప్పించుకోడానికి చూస్తూ.

"ఛ! నీ తస్సదియ్యా! మళ్ళీ వచ్చావ్?"

"లేదు లేదు నేనది కాదు. ఇంకో కటి అదిగో తమ్ముడు నేను వస్తాదు వాకయ్యని పట్టుకున్న దెయ్యాన్ని."

"ఆఁ! ఎవరైతే నాకేం నీకూ దాసిగతే పట్టిస్తాను" అని కొడవలి పైకెత్తాడు బండికేసి కొట్టడానికి దెయ్యప్పిల్ల అరవడం మొదలు పెట్టింది. "ఆఁ! ఆఁ! కొట్టకు నన్ను వదిలేద్దూ నీకు పుణ్యం ఉంటుంది నీకు ఏం కావాలంటే అది చేసి పెడతా."

"ఏం చెయగలవేమిటి?"

"నీకిష్టమైన దాంట్లోంచి సిపాయిలని తయారుచేయగలను?"

"వాళ్లెందుకు పనికి వస్తారేం?"

"వాళ్ళని ఎందుకేనా ఉపయోగించవచ్చు. దేనికేనా సరే పనికి వస్తారు"

"పాటలు పాడగలరూ?

"ఆఁ"

"అయితే మా బాగు కొంతమంది తయారు చెయ్యి చూద్దాం"

"ఇదిగో ఓ జొన్నకంకిని పట్టుకు, నేలమీద నిలువునా కొడుతూ ఈ మాటలు అనాలి"

ఓ కంకీ! ఓ కంకీ!
నా బనిస ఆనతి యిది
ఇంగ లోని గింజలన్నీ
సిపాయిలుగ మారుగాక!

దేవయ్య అలాగే చేశాడు జొన్న కంకి విడిపోయి గింజగింజకీ ఒక్కొక్క సిపాయి తయారయ్యాడు. ఆ సైన్యానికి ముందు బాజా భజంత్రీలు కూడా ఉన్నాయి.

దేవయ్య పకపకా నవ్వాడు "భలే బాగుందే! మంచి తమాషాగా ఉంది వీళ్ళనిచూస్తే ఆడపిల్లలెంత మురిసిపోతారో?"

"ఇంక అయినా నన్ను పోనిస్తావా?" అని అడిగింది దెయ్యప్పిల్ల.

రైలు కదలి పోతున్నది రైలుతోపాటు ఒక వ్యక్తి పరుగెడుతున్నాడు. గార్డు ఆ వ్యక్తిని ఎత్తి రైలులోకి తోశాడు తరువాత స్టేషనులో, గార్డు బండి దగ్గరికి వచ్చి 'మీకు, నేను ఎంత ఉపకారం చేశానో, గ్రహించారా? నేను ఎక్కించకపోతే, మీకు రైలు తప్పిపోయేదే

ప్రయాణీకుడు - అసలు నేను రైలు ఎక్కడానికి రాలేదు. రైలులో ఉత్తరం వెయ్యడానికి వచ్చాను

పి ధనకోటి (పాదిరివేడు)

"ఊఁహుఁ!" అన్నాడు దేవయ్య. అవసరం అయినప్పుడు మళ్ళీ జొన్నలు దులుపుకోడానికి వీలుగా, ఈ సిపాయిలందర్నీ మళ్ళీ జొన్నకంకులుగా మార్చడం కూడా నేర్పాలి నాకు"

"అయితే మళ్లీ యిలా చెప్పు.
సిపాయిలందరు గింజలుగా
మారుగాక ఈ తక్షణమే
ఆనతి యిచ్చిందెవరయ్యా?
నమ్మకస్తుడగు నాబానిసయే!"

దేవయ్య ఈ మాటలు అనగానే సిపాయిలు మాయమై జొన్నకంకి మిగిలింది. దెయ్యప్పిల్ల మళ్ళీ బతిమాలింది "ఇప్పుడైనా నన్ను విడిచిపెట్టవా?"

"ఓ దానికేం మహాబాగు" అని దేవయ్య దానిఒంట్లో గుచ్చుకొని ఉన్న కొడవలి మొన ఊడదీశాడు. "పో" దేవుడు నిన్ను చల్లగా చూస్తాడు లే"

మళ్లీ దేవుడుపేరు ఎత్తాడో లేదో, ఆపిల్లదయ్యం అమాంతం భూమిలోకి దూసుకుపోయింది. చెరువులో విసరిన రాయిమాదిరిగా అక్కడ ఒక బిలం ఏర్పడింది.

దేవయ్య యింటికి వచ్చేటప్పటికి భోజనాలదగ్గర కనిపించారు లావుపాటి రామయ్య. అతని భార్యాను, లావుపాటి రామయ్య అప్పులు చెల్లించలేక అప్పులవాళ్లు చూడకుండా పరుగెత్తుకుని వచ్చేశాడు, తండ్రి పంచన తలదాచుకోవచ్చునని. లోపలికి వస్తున్న దేవయ్యని చూసి "తమ్ముడూ! మళ్ళీ నేనేదైనా వ్యాపారం మొదలుపెట్టుకునేదాకా నన్ను, నా భార్యని నువ్వే పోషించాలిరా" అన్నాడు.

"ఓ దానికేం మహాబాగు! అలాగే ఉండండి" అని దేవయ్య భోజనానికి కూర్చుండబోతే ఆ వర్తకుని భార్య "అబ్బబ్బ! ఈ వెర్రివెధవ ప్రక్కన నేను తినలేనండీ గబ్బు కంపు కొడుతున్నాడు" అంది. ఆ మాటలుపట్టుకుని లావుపాటి రామయ్య కూడా తందానా అన్నాడు "ఒరేయి దేవయ్యా! అబ్బ! అంత చెమటకంపేమిటిరా? బయటికిపోయి తిందూ, నీకు పుణ్యం ఉంటుంది"

"ఓ దానికేం మహాబాగు! ఎలాగా ఎడ్లకి మేతవిషయం చూసుకోవాలి" అంటూ దేవయ్య తన గిన్నె తీసుకొని దొడ్డిలోకి నడిచాడు.

—సశేషం]

ప్రతివారం ఆంధ్ర దేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

ఆదర్శాలు-ఆంతర్యాలు

(23వ పేజీ తరువాయి)

డేమో ? ఏ తండ్రైనా బిడ్డను వదిలి పెట్టివెడతాడా ?" అని పోలయ్య ఆలోచిస్తున్నాడు జీవితాన్నిగూర్చి దీర్ఘంగా ఆలోచించడం పోలయ్యకు అదే ప్రథమం"

"పూర్వజన్మసుకృతంవల్లనేమో తనకు మొదటి నుంచీ మంచి గుణాలే అబ్బాయి తన అదృష్టం వల్లనే రాజారావుగారి సాన్నిధ్యం లభించింది ఆయనకు తనమీద అంత అభిమానం, జాలి ఎందుకో ? తను వృద్ధిలోకి వస్తున్నమాట నిజమే రాజారావుగారు అన్నట్టు ఎన్నికలలో నిలబడితే గెలిచే అవకాశమూ ఉంది కాని తననుచూచి సంతోషించే వాళ్లెవరు ?" అని నిరుత్సాహపడిపోయాడు పోలయ్య

"ఒకళ్ళ మెప్పుకోసం మనం ఏపనీ చేస్తున్నామని అనుకోరాదు పోలయ్యా ! మన కోసం మనం బ్రతకాలి మన తృప్తికోసం మనం మంచి పనులు చేయాలి మానవజన్మ ఎత్తినందుకు దాన్ని సార్థకపరచుకోవాలి" అన్న రాజారావు మాటలు స్ఫురణకు వచ్చాయి పోలయ్యకు.

"నిజమే ! కాని ఒకరు సంతోషపడితేగాని మనిషికి తృప్తి, ఉత్సాహమూ ఉండవేమో" అనుకున్నాడు పోలయ్య

పెట్టెలో లైట్లు వెలిగాయి చీకటిని చీల్చుకొనిపోతున్నది రైలు

"ఏమిటి పోలయ్యా ఆలోచిస్తున్నావు" అన్నాడు రాజారావు "

"ఏమీ లేదండీ !" అన్నాడు పోలయ్య

ఇందిరకు ఏమీ తోచక చదువుకుందామని పుస్తకం తీసింది

"ఈపాఠం నాకు అర్థం కావడంలేదు. మాస్టారు చెప్పారుకాని నా మనస్సుకు పట్టలేదు. మీరోసారి చెప్పండి" అని పుస్తకం అందించింది రాజారావుకు

"మీకేమైనా అభ్యంతరమా ?" సీతారామయ్యగారితో అన్నాడు రాజారావు

"అబ్బే—దానిదేముంది చెప్పండి" అన్నాడాయన

"నీవు కూడా మళ్ళీ ఒకసారి విను పోలయ్యా" అంటూ రాజారావు పాఠం చెప్పడం ప్రారంభించాడు పెట్టెలోని మిగతావాళ్ళు ఏదో లోకాభిరామాయణంలో మునిగి ఉన్నారు

రాజారావు పాఠం చెప్పే విధానం సీతారామయ్యగారిని కూడా ఆకర్షించింది సందర్భోచితంగా పూర్వాపరాలు, ఆ రచనలోని ప్రసాదగుణం, పాత్రల ఉన్మీలనం అన్నీ వివరిస్తూ, పాఠం ముగించి ప్రశ్నలువేసి ఇందిరచేత, పోలయ్యచేత సమాధానాలు చెప్పించాడు

"తను ఎన్నాళ్ళనుంచో ఉపాధ్యాయుడిగా ఉంటున్నాడు ఎందరినో చూస్తున్నాడు కాని రాజారావు చెప్పే విధానంలో ప్రత్యేకత ఉంది ఈ బోధనా విధానంవల్ల విద్యార్థులు పాఠాన్ని సులభంగా అవగాహన చేసుకోగలుగుతారు" అనుకున్నాడు సీతారామయ్యగారు.

"రాజారావుగారిచేతనే చివరివరకు ప్రైవేటు చెప్పించుకున్నట్లయితే తప్పకుండా ప్యాసవుతానన్న ధైర్యం ఉండేది తనకు" అనుకుంది ఇందిర

రైలు మధ్య మధ్య వచ్చే స్టేషన్లలో ఆగుతూ, క్రొత్త ప్రయాణికులను తనలో ఇముడ్చుకుంటూ ముందుకు సాగుతున్నది

ఇందిర క్యారియర్‌తీసి తాను తెచ్చిన తిను బండారాలను రాజారావుకూ, పోలయ్యకు కూడా పెట్టింది

"మాకు కూడా ఎందుకు ఇందిరా ! మా ఏర్పాట్లు మేము చూసుకుంటాంగా" అన్నాడు రాజారావు

ఇందిర అతని ముఖంలోకిచూసి నవ్వింది

"మనం వూరికి తిరిగి వెళ్ళిందాకా మీరూ—మేమూ అన్న భేదం పనికిరాదు" అంది

"అది దొరవారికి కూడా ఉంటే ఎంత బాగుం డేది అమ్మాయిగారూ !" అన్నాడు పోలయ్య "

"నన్ను గారూ—గీరూ అని పిలవకు పోలయ్యా! అమ్మాయి అను చాలు" అంది ఇందిర

"అదెట్లాగండీ మొదటినుంచి అల వాటయ్యె" అన్నాడు పోలయ్య

"ఈకాలంలో పెద్దవాళ్ళకంటే పిల్కలే నయం" అన్నారు సీతారామయ్యగారు—పై బెర్తుమీదకు వెళ్ళి పడుకుంటూ

ఏదో స్టేషన్లో బండి ఆగింది వీళ్ళు కూర్చున్న పెట్టెలోంచి ముగ్గురు దిగిపోయారు వాళ్ళ దిగడం తడవుగా బెడ్డింగుతో ఒక బుర్రమీసా లాయనా, ఆయనవెంట చిన్న ట్రంకుపెట్టె పట్టుకొని ఒక పద్దెనిమిదేళ్ళ అమ్మాయీ ఎక్కారు మళ్ళీ రైలు కదిలింది

క్రొత్తగా ఎక్కిన వాళ్ళిద్దరూ ఒక్కసారి పెట్టెనంతా కలియచూశారు ఆ అమ్మాయి చూపులు పోలయ్యమీద కొన్ని క్షణాలు నిలిచి పోయాయి అది మొదటిసారిగా ఇందిర గమనిం చింది తర్వాత రాజారావు గుర్తించాడు

"కూర్చుంటానికి చోటైనా దొరికింది ఈ పెట్టెలో అన్ని పెట్టెలు క్రిక్కిరిసి ఉన్నాయి" అన్నాడు ఆ బుర్రమీసాల పెద్ద మనిషి

"ఇటువైపు పై బెర్తు కాళీగానే ఉందినాన్నా కావి నీవు పైన పడుకుంటే పడుకో" అంది కూతురు

'నిద్దరొస్తే ఆపనే చేస్తాలే శారదా !" అన్నా డాయన

ఆ బొద్దుమీసాల పెద్దమనిషే రాజారావును పలుకరించాడు—ఎందాకా వెడుతున్నారని

రాజారావు చెప్పాడు

మాటల సందర్భంలో ఆంధ్ర మెట్రిక్ పరీక్ష లకు కూతుర్ని తీసుకొని విజయవాడ వెడు తున్నట్లు చెప్పాడాయన

అంతా ఒకరి నొకరు పరిచయం చేసు కున్నారు శారదను తన ప్రక్కనేవచ్చి కూర్చో మంది ఇందిర

ఉండుండి శారదా పోలయ్యల చూపులు కలుసుకుంటున్నాయి

చక్కటి సౌష్టవం కలిగి ఆకర్షణీయంగా ఉంది శారద

"ఈమె ఎవరో తనకు తెలియదు ఎప్పుడూ చూసైనా ఎరుగడుకదా, మనస్సు ఆమెమీదకు పోతున్నదెందుకు ?" అని ప్రశ్నించుకున్నాడు పోలయ్య "ఏమిటో"— అనుకొని నవ్వుకున్నాడు శారద కూడా తనలోనే ఎందుకో నవ్వుకున్నట్లు కనిపించింది పోలయ్యకు

తెల్లవారేటప్పటికి విజయవాడ స్టేషనులో అంతా దిగారు ఒకే హోటల్లో అంతా బస చేశారు

తన బంధువుల ఇంటికివెళ్ళి మధ్యాహ్నానికల్లా వస్తానని చెప్పి సీతారామయ్యగారు వెళ్ళిపోయారు

ఇందిర గది ప్రక్కనే రాజారావు, పోలయ్యల గది శారద, ఆమె తండ్రి చివరిగదిలో దిగారు

భోజనాలు అయ్యాక ప్రయాణబడలికవల్ల, రాత్రంతా నిద్దర్లు లేకపోవడంవల్ల ఎవరి గదుల్లో వారు పడుకున్నారు

ఇందిరకు మెలకువ వచ్చింది దాసీది క్రింది పమిట పరచుకుని పడుకొని ఇంకా నిద్ర పోతు న్నది

ఇందిర బాతురూములోకివెళ్ళి సబ్బుతో ముఖం కడుక్కొనివచ్చి అద్దంముందు కూర్చుంది అర్థ గంటలో జడ వేసుకోడం, అలంకరించుకోటం అయిపోయింది "సీతారామయ్యగారింకా రాలేదే" అనుకుంది ఏమీ తోచలేదు చదువుకుందామని పుస్తకం తీసింది చదవ బుద్ధిపుట్టలేదేమో వెంటనే మూసివేసి లేచింద తలుపు తెరుచుకొని పక్కగది దగ్గరకు వెళ్ళింది తలుపులు దగ్గరగా వేసిఉన్నాయి ఇందిర లోపలకు వెళ్ళింది రాజారావు పక్కమీద కళ్ళు మూసుకొని పడుకొని ఉన్నాడు పోలయ్య కనిపించలేదు రాజారావువంక ఓక్షణం చూసి "లేపడం దేనికిలే" అనుకొని ఇందిర వెనక్కు తిరిగింది

"ఏమిటి ఇందిరా ఏం కావాలి?" లేచికూర్చుంటూ అన్నాడు రాజారావు

"నిద్దరపోతున్నారేమో ననుకున్నా . . . ఏంతోచడంలేదు" అంది ఇందిర

"సీతారామయ్యగారింకా రాలేదా ?"

"ఎండగా ఉందిగా సాయంత్రానికల్లా వస్తారేమో !"

"అమ్మాయిగారు మాకంటే ముందే లేచారే" తువాలుతో ముఖం తుడుచుకుంటూ లోపలకు వచ్చాడు పోలయ్య

"అందరికంటేముందు శారద లేచింది" అంటూ ఇందిర పోలయ్యవంక చూసింది నవ్వుతూ పోలయ్య సిగ్గుపడిపోవడం, ఇందిరా రాజారావులు గమనించారు

"మీరు ఇక్కడే ఉన్నారే" అంటూ శారదవచ్చి గుమ్మంలో ఆగింది

"లోపలకురా శారదా" అంది ఇందిర శారద లోపలకువస్తూ ఓరగా చూసింది పోలయ్య వంక

"సాయంత్రం వూరంతా చూసివద్దామా?" రాజారావుతో అంది ఇందిర శారద ఆమెను బల పరిచింది పోలయ్య తటస్థంగా ఊరుకున్నాడు

"మీరు పరీక్షలు వ్రాయడానికి వచ్చారా ? లేక సరదాగా వూరు చూసిపోదామని వచ్చారా ?" నవ్వుతూనే అన్నాడు రాజారావు



ఇందిరా, శారదలు సిగ్గుపడిపోయారు

"పరీక్షలు కాగానే ఊరికి వెళ్ళేముందు ఇక్కడ చూడవలసినవన్నీ చూసేపోదాం" అని ఆగి రాజా రావుక్షణకాలం ఆలోచించి "మిమ్మల్ని గురించి కూడా నేనేదో స్వతంత్రంగా అన్నాను మీకు అంతగా ఊరుచూసిరావాలనిఉంటే మీరు వెళ్ళ వచ్చు" అన్నాడు

"మీరు మొదట వద్దన్నందుకు నాకేం కష్టం కలగలేదుకాని, ఇప్పుడు మీరన్నమాటలు నాకు బాధగా ఉన్నాయి నేను రైల్లో చెప్పిన సంగతి మరచిపోయారా ? అయితే మళ్ళీ ఒకసారి చెప్తున్నా వినండి మన ఊరుకు పోయేంతవరకు మీరు—మేము అన్న భేదం పాటించనక్కరలేదు" అంది ఇందిర

"ఏంపోలయ్యా—నీవేం మాట్లాడవేం ?" అన్నాడు రాజారావు

పోలయ్య నవ్వి ఊరుకున్నాడు

"ఈమధ్య చాలా పెద్దమనిషి అయిపోతు న్నాడు మా పోలయ్యన్న" అంది ఇందిర అన్నె అనాలోచితంగానే అన్నా పోలయ్యకు ఎంతో సంతో షం కలిగింది

"నిజంగా , నాకో చెల్లాయిఉంటే ఎంత బాగుండేది" ఆ మాటలు పైకే అన్నాడు పోలయ్య

"ఒక్కచెల్లాయేం ఇద్దరు చెల్లాయిలు ఉన్నారనుకో నన్నూ—లలితనూ నీ చెల్లా యిలుగానే చూసుకో పోలయ్యన్నా" అంది ఇందిర

"నాకు అంత అదృష్టం కలిగిస్తుంటే కాదం టానా అమ్మాయిగారూ ?"

"అదుగో .మళ్ళీ నన్ను గారూ—గిరూ అంటున్నావు చెల్లాయి అని పిలు"

వాళ్ళ సంభాషణ శారదకు చిత్రంగా తోచింది రాజారావు లోలోపలే నవ్వుకున్నాడు

ఇంతలో సీతారామయ్యగారు వచ్చేరని దాసీది వచ్చి చెప్పేటప్పటికి ఇందిరలేచి వెళ్ళింది ఆమెతో పాటే శారద కూడా తన గదికి వెళ్ళింది

సాయంత్రం అయిదు గంటలైంది "నేనొక సారి వూళ్ళోకి వెళ్ళొస్తా చదువు కుంటూఉండుపోలయ్యా" అంటూ రాజారావు వెళ్ళాడు

పోలయ్య చదువుకుంటూ కూర్చున్నాడు పక్కగదిలో సీతారామయ్యగారు ఇందిరకు పాఠం చెప్పడం వినిపించింది ఒక అరగంట గడచింది "తలనొప్పిగా ఉంది క్రిందకువెళ్ళి కాఫీ తాగి వస్తే" అనుకున్నాడు పోలయ్య "ఈమధ్య ఈ కాఫీ ఒకటి అలవాటైంది" అనుకుంటూ గదికి తాళం పెట్టి బయలుదేరాడు

శారద అప్పుడే గది గుమ్మంలోకివచ్చి పోలయ్య రావడంచూసి అట్లాగే నిలబడిపోయింది—అతని వంక చూస్తూ

"మీ నాన్నగారులేరా ?" అన్నాడు పోలయ్య

"ఊళ్ళోకి వెళ్ళారు . రండి . లోపలికి" అంది శారద

"తలనొప్పిగాఉంది క్రిందకువెళ్ళి కాఫీ తాగి వస్తా"

"ఫ్లాస్కులో కాఫీ ఉంది ఇప్పుడు క్రిందకేంపోతారు లోపలకురండి" అంది శారద

వద్దంటే ఏమనుకుంటుందోనని పోలయ్య గదిలోకి వెళ్ళాడు

ఫ్లాస్కులోంచి కాఫీ కప్పులోపోసి శారద పోలయ్య చేతికి అందించింది

"ఉండండి—తలనొప్పి మాత్ర ఇస్తా"నంటూ పెట్టె తెరచి తెల్లటి బిళ్ళ ఒకటి పోలయ్యకు ఇచ్చింది

శారద కాఫీ అందించడం, మాత్ర ఇవ్వడం, నవ్వుతూ ఆప్యాయంగా మాట్లాడడం పోలయ్యలో క్రొత్త అనుభూతిని కలిగించింది

ఇద్దరూ చూపులతో, చిరునవ్వులతో మూగగా, తమ మనోభావాల్ని వ్యక్తీకరించుకొన్నారు ఏం మాట్లాడాలో ఇద్దరికీ తెలియటంలేదు

"పరీక్షలకు బాగా చదివారనుకుంటా"మాటలు పెకల్చుకుని అన్నాడు పోలయ్య

"ఏదో చదివాను" సిగ్గుపడుతూ అంది శారద

మరేం మాట్లాడాలో తెలియలేదు పోలయ్యకు "వస్తా" నంటూ లేచాడు

ఆ నాలుగు రోజుల్లో శారదా పోలయ్యలకు మంచి స్నేహం ఏర్పడింది పరీక్షలయ్యాక అంతా కలసి విజయవాడంతా తిరిగారు

"శారదనుగురించి నీ అభిప్రాయం ఏమిటి ఇందిరా ?" అని ప్రశ్నించాడు రాజారావు

"నన్ను అడుగుతారేం—పోలయ్య నడగండి" అంది ఇందిర

"నాలుగు రోజుల్లోనే మా పోలయ్యన్నను కొంగుకు ముడేసుకున్నావే" అని ఇందిర శారదను ఉడికించింది శారద సిగ్గుపడిపోయింది

అంతా కలసి తిరుగుప్రయాణమయ్యారు శారదా పోలయ్యలు ఎవరికీ తెలియకుండానే ఒకరి చిరునామాలు ఒకరు తీసుకున్నారు

శారద తండ్రి పోలయ్యను గురించిన విషయాలు రాజారావును అడిగి తెలుసుకున్నాడు

"అనుకోకుండా పోలయ్యను ఒక ఇంటివాడిని కూడా చేస్తున్నానే" అనుకున్నాడు తృప్తితో రాజా రావు (సశేషం)

(21-వ పేజీ తరువాయి)

"తరువాత మరో విషయం మన సమాజంలో సాధారణంగా వివాహాలు ఆడపిల్లకి పన్నెండు దాటాక, మగాడికి ఇరవయి దాటాక జరుగుతుంటాయి. ఎక్కువ మంది ఆడపిల్లలకి పదిహేను, పదహారు ప్రాంతాల అవుతాయి అంటే స్కూల్ ఫైనలు అయ్యాక అన్నమాట నీ కిప్పుడు పంతొమ్మిది అనుకుంటా నువ్వు ఎమ్. ఏ పాసయ్యేప్పటికి ఇరవయి ఒకటిలో ఉంటావు. ఇరవై ఒక్కయేళ్ళ బాలకుమారిని నిన్ను చేసుకునేందుకు ఎంతమంది ఇష్టపడతారు ?"

సరోజ మాటలు వింటుంటే నాకు నిజంగానే అవన్నీ సబబుగానే కన్పించసాగాయి

"నన్నేదో 'పెసిమిస్టు' అనుకోకు చూడు—మనం కొంచెం ఊహించితే మూడు సమస్యలు కన్పడతాయి మొదటిది—నీతోపాటుగా అంటే నీ అంత చదువుకున్నవాడిని వెతకాలి కుల గోత్రాదుల ప్రసక్తి ఎలాగూ ఉంటుందనుకో కనీసం ఇంకా కొన్ని ఏండ్లపాటు రెండవది—అతనికి ఆ వయస్సులోని నిన్ను చేసుకునేందుకు అభ్యంతరం ఉండకూడదు ఇక్కడొక విషయం గుర్తుంచుకోవాలి మగాళ్ళకి సాధారణ వివాహపు వయస్సు ఇరవయితో ప్రారంభమవుతుంది కాబట్టి ఎమ్. ఏ అయినా, అతనికి వయస్సు భయంలేదు ఇక మూడవది—ఇంత కష్టపడి వెతికి నాయనకి వాళ్ళవాళ్ళు అడిగినంత కట్నం ధారపోయగల స్తోమతుండాలి మీ వాళ్ళకి లేకపోతే నువ్వు జీవితాంతం "స్పిన్‌స్టర్"గానే ఉండిపోతావు" అంటూ పకపక నవ్వింది

"అయితే అసలు ఆడపిల్లలు ఎందాకా చదవాలని నీ ఉద్దేశ్యం ?" అన్నాను చివరికి

"నా ఉద్దేశ్యం అంటూ ప్రత్యేకంగా ఏమీలేదు ఎదుర్కోబోయే విషయాలు ఊహించి చెప్పాను—అంతే ఎవరిష్టం వారిది మా బంధువులమ్మాయి ఒకావిడ ఉందిలే డాక్టరేటుకి రిసెర్చి చేసేదాకా పెండ్లి చేసుకోను అని భీష్మించింది ఆవిడగారు 'డి ఎస్సి' పూర్తి చేసేసరికి వివాహంమీదకి మనసు పోయింది కాని లాభం శూన్యం చూసింది చూసింది చివరికి ఆవిడ అదృష్టంకొద్దీ (పాపం శమించుగాక !) వీళ్ళ అన్నయ్య బావమరిది భార్యపోయింది ఆయన ప్రొఫెసర్ నలభయికిపైన ఉంటాయి ఒక్కడే కొడుకున్నాడు ఆయన్ని చేసుకుంది

"కాబట్టి మధ్యతరగతి కుటుంబాల్లో ఆడపిల్లలు "వయస్సు మీరింది" అనిపించుకోకుండానే ఒకింటివాళ్ళవడం మంచిదని నా ఉద్దేశ్యం" అని ముగించింది

నేను నవ్వుతూ "అయితే నువ్వెప్పుడు చేసుకుంటావు ?" అనడిగాను

"హా అత్తయ్యని, బావని రమ్మని రాశారు మా నాన్నగారు" అంది కొద్దిగా సిగ్గుపడుతూ.

నేను ఫక్కున నవ్వేశాను తరువాత ఇంకా చాలా విషయాలు మాట్లాడుకున్నా, నా మనస్సులోమటుకు సరోజ అన్న మాటలు ఉండిపోయాయి

దీపాలు పెట్టేవేళకి ఇంటికి చేరుకున్నాను. నాన్నగారు వచ్చినట్లున్నారు లోపల అమ్మతో మాట్లాడుతున్నారు—

"పిల్లాడు ఆరోగ్యంగా బావున్నాడు మన సావిత్రిని సరోజావాళ్ళింట్లో చూశాడుట—"నాకేం అభ్యంతరంలేదు మీ అమ్మాయి నన్ను చూడాలంటే వస్తాను" అన్నాడు సరే రేపు శుక్రవారం రమ్మన్నాను ఆస్తి ఉంది . " అనిచెబుతున్నారు

అమ్మ సంతోషంతో ఆసక్తిగా వింటోంది !

"నా కిప్పుడు పెళ్ళి అక్కరలేదు నాన్నగారూ చదువుకుంటాను" అని చెబుదామని నోటివాకా వచ్చింది

అంతలో సరోజ మాటలు గుర్తుకువచ్చి నోరు మూతపడిపోయింది !

"కానీయ్— నా శ్రేయస్సుకోరే వాళ్ళకన్న నా కెక్కువ తెలుసా ?" అనుకుని గదిలోకి వెళ్ళిపోయాను ! ★

ధ్రువతార

(20-వ పేజీ తరువాయి)

పించింది ఆమె లేచి నీళ్ళు తీసుకుని వాకిట్లోకి వెళ్ళింది ముసలామె కాళిదాసుకు దగ్గరగా జరిగి "ఏమిరా ? యిల్లూ వాకిలీ ఎలా వున్నాయి ?' అని అడిగింది

"అన్నీ సలక్షణంగానే వున్నాయి నువ్వు లేకపోతే యిల్లేమీ పాడుబడిపోదు బావి దగ్గరవున్న అరటిచెట్ల దగ్గరినుంచి పున్నాగచెట్టుదాకా అన్నీ అలాగేవున్నాయి మందారచెట్లు విరగబూస్తున్నాయి నీ పట్టుదల నెగ్గించుకోవాలని చూశావు కాని అదేమీ జరగదు నీకు కోపం వచ్చినాసరే ఉన్న విషయం చెబుతున్నాను" అన్నాడు

ఆమె నిట్టూర్చి "సరేలే నాయనా ! కాటికి కాళ్ళు చాచుకుని వున్నాను నాకు పంతాలెందుకు ? పట్టుదలలెందుకు? ఎప్పుడో పొచ్చేదాన్ని దానికీ వంట్లో సరిగాలేదు అల్లూడూ అదీ యిద్దరూ ఖలవంతంచేసి ఆపారు" అన్నది

అతని బావగారు కండువాతో మొహం తుడుచుకుంటూ లోపలికివచ్చి "కబురూ కాకరకాయా లేకుండా యిలా హఠాత్తుగా దిగావేమిటోయ్ ? ఇన్నాళ్ళకు జ్ఞాపకం వచ్చామన్నమాట మేము !" అన్నాడు ఆయనపేరు ఆదినారాయణ అజానుబాహుడు ఆయన మాటలు విని కాళిదాసు నవ్వి "కబుర్లూ కాకరకాయలూ పంపించి అనవసరంగా బావగార్ని శ్రమపెట్టడం ఎందుకులెమ్మని అవేమీ లేకుండానే బయలుదేరి వచ్చేశాను" అన్నడు

అతని అక్కగారు లోపలికివచ్చి "ఈ పక్క పంచలో నీళ్ళూ కచ్చికా వుంచాను వెళ్ళి మొహం కడుక్కుని రా" అన్నది కాళిదాసు లేచి వెళ్ళాడు అవైపు గోడ ప్రక్కగా ఒక పత్తిచెట్టువుంది మరోమూల గుమ్మడిపాదుకు బంగారపు ముద్దలవంటి పూలు పూచివున్నాయి ఆకాశం అంతా విరిగిన పాలగిన్నెవలెవుంది మేఘాలు చిద్రుపలుగా తేలిపోతున్నాయి

అతడు లోపలికి వచ్చేసరికి అతని అక్కగారు కాఫీ సిద్ధం చేసింది కాళిదాసు ఉత్సాహంగా "అరె ! ఈ కాఫీ సర్వాంతర్యామిలా వుందే ఇక్కడ కాఫీ దొరకదేమోరా భగవంతుడా' అని చాలా బాధపడిపోతూ వచ్చాను" అన్నాడు అతని బావగారు "ఈ కాఫీనీళ్ళు లేకపోతే మీ అక్కగారు ఒక్కపూట అయినా నిలవలేదు మాన్పించివేద్దామని ఒకసారి కాఫీపొడి తీసుకురాలేదు నాలుగు మైళ్ళు నడిచిపోతేనేగాని అలాంటి వస్తువులేవీ దొరకవు ఇంకేముంది ఆనాడు పొద్దెక్కేకొద్దీ నీరసం జాస్తి అయింది తలనొప్పి వళ్ళునొప్పులూ అన్నీ ప్రారంభమైనాయి కోపం కూడా ఎక్కువైపోయింది నేను భయపడిపోయి, వెంటనే ఆ నాయుడిగారి అబ్బాయిని సైకిలుమీద పంపించి కాఫీపొడి తెప్పించాను" అన్నాడు

"అయితే మీకింకా అలవాటు కాలేదన్నమాట?" అని అడిగాడు కాళిదాసు గ్లాసు క్రింద వుంచుతూ ఆయన తల అడ్డంగావూపి "ఊహు ! క్రిందటి నెలలో వారం రోజులు లంఖణాలు చేశాను అప్పుడు నాచేత కాఫీ త్రాగించుదామని విశ్వప్రయత్నం చేశారుగాని, మనకవి యిమిడితే కదూ ?" అన్నాడు

తర్వాత కొద్దిసేపాగి కాళిదాసు "ఈ మధ్య ఒక చిత్రం జరిగింది ఒక అర్ధరాత్రిపూట, పదిరోజులైనా పూర్తిగా నిండని పసిపిల్లవాణ్ణి ఎవరో మన పంచలో వదిలిపెట్టి వెళ్ళారు అక్కడ చదువుకుంటున్న పిల్లలు ముందుగా చూసి నాతో చెబితే నేను నమ్మలేదు వెళ్ళిచూద్దునుగదా ! పాత్తి గుడ్డలలో పసిపిల్లవాడు పడుకుని హాయిగా నిద్రపోతున్నాడు ఎవరో దుర్మార్గపు పని చేసింది తెలియదు" అని చెప్పాడు

ఇది విని మిగిలిన ముగ్గురూ నివ్వెరపోయారు. అతని తల్లి వెంటనే "అయితే నువ్వు వెళ్ళి ఆ విషయం పోలీసులకు చెప్పకపోయావా ?" అని అడిగింది

"నన్ను పూర్తిగా చెప్పనీ ! తెల్లవారేసరికి పని మనిషివచ్చింది నేను పార్థసారథిగారికోసం పిల్లవాణ్ణి పంపించి పిలిపించాను ఆయన వచ్చిచూసి ఆశ్చర్యపోయాడు పసివాడప్పుడు లేచి ఏడవటం ప్రారంభించగానే అప్పలమ్మ ఎత్తుకుని సముదాయించింది. నాకేమో పిచ్చెక్కినట్టయిపోయింది ఏమీ తోచలేదు పార్థసారథిగారు 'ఈ విషయం ఎవరికీ తెలియటం మంచిదికాదు హాయిగా ఆ పిల్లవాణ్ణి పెంచుకో ! అని సలహా యిచ్చి వెళ్ళిపోయాడు అప్పలమ్మకూతురప్పటికి బాలింతరాలు ఆమెకు ఆడపిల్లట ఆ పసిపిల్లతోబాటు పగలంతా తన యింట్లో వుంచుకుని ఏ ఆవుపాలో పట్టి రాత్రివేళకు మన యింటికి తీసుకువచ్చి తోడుగా పడుకుంటా నన్నది నేను 'సరే' నన్నాను" అని చెప్పాడు కాళిదాసు

మిగిలినవారెవ్వరూ మాట్లాడలేదు అతని అక్కగారు మాత్రం నిట్టూర్చింది కాళిదాసు మళ్ళీ "పిల్లవాడు గుమ్మడిపండులా వున్నాడు. అప్పలమ్మ నా ప్రాణం విసిగించి వాడికోసం ఒక

ఉయ్యాల కూడా కొనిపించింది'' అన్నాడు

అతని బావగారు నవ్వి "బాగుంది" అన్నాడు

ముసలామె "అతల్లి ఎంతటి దుర్మార్గురాలో! అయినా ఘోరకలి పెరిగిపోతున్నది" అన్నది. తర్వాత ఒక్క నిముషంసేపు అందరూ నిశ్శబ్దంగా వున్నారు వంటయింట్లో పొయ్యి మండుతూ వుండగా వొస్తున్న కాంతీ, యింటి కప్పుకు బిగించబడివున్న అద్దంలోనుంచి పడుతున్న కొద్దిపాటి వెలుగూ మాత్రం వున్నాయి

బావమరుదు లిద్దరూ లేచి వాకిట్లోకి వచ్చారు. సూర్యుని ఎర్రని కాంతులు ఆ యింటికి కుడివైపునవున్న రావిచెట్టు చిగురుటాకులమీద బంగారుపూత వేస్తున్నాయి ఎడ్లమెడలలో మువ్వలు మ్రోగుతూ వుండగా నాలుగైదు రెండెడ్ల బండ్లు వీథిలో వరుసగా పోతున్నాయి

బొందులాగూ కట్టుకుని నీర్కావిచొక్కా తొడుక్కునివున్న పదేళ్ళ కుర్రవాడొకడు ఒక పెద్ద సొరకాయ తీసుకుని "పంతులుగారూ!" అని పిలుస్తూ లోపలికి వచ్చాడు "మా అయ్య యిచ్చి రమ్మన్నాడండి మంచి నల్లపేడు సొరకాయ" అంటూ దాన్ని ఆయన చేతి కిచ్చాడు ఆయన దాన్ని అందుకుంటూ, "ఇంకా మీ సొరపాదు కాస్తూనే వుందిట్రా? ఏమందు వేశారేమిట్రా వెర్రికాపు కాచింది?" అన్నాడు వాడు జవాబు చెప్పకుండా నవ్వి వెళ్ళిపోయాడు

అవూళ్ళో అన్నిబావులలోనూ నీరు సముద్రపు నీరులా ఉంటుంది ఊరికి దాదాపు అరమైలు దూరంలో రెండు మంచినీళ్ల బావులున్నాయి పేరయ్య అనే ముప్పయి యేళ్ల బ్రాహ్మడు తెల్లవారకముందే లేచి భుజాన కావడి వేసుకుని బాగా పొద్దెక్కేదాకా తిరిగి అన్ని యిళ్లకూ మంచినీళ్ళు చేరుస్తాడు అదే అతనికి జీవనాధారం త్రాగేందుకూ వంటకు తప్ప మిగిలిన అన్ని అవసరాలకూ ఆ ఉప్పునీళ్లే గతి

కాళిదాసు మొదటి రెండు రోజులూ బావగారితో మాట్లాడుతూ కులాసాగానే గడిపాడు. కాని రానురాను అతనికి ఆ వాతావరణం బాధ కలిగించింది ఇక చెప్పుకునేందుకు కబుర్లేమీ ఉండేవికావు అతని బావగారు మాత్రం నిశ్చింతగా పంచలో ఒకప్రక్క మౌనంగా గంటల తరబడి కూర్చుని ఉండేవాడు కాళిదాసు కేమీ తోచేదికాదు ఇంట్లో పగలే చీకటిగా ఉంటుంది ఇంటికప్పులో బిగించబడిన అద్దాలలో నుంచి మాత్రం కొద్దిగా వెలుతురు వొస్తూ ఉంటుంది

ముందు గదిలో ఒక ప్రక్క ఎత్తుగా ధాన్యపు బస్తాలు ఉంటాయి పంచలో కూర్చుంటే ఏమీ తోచేదికాదు తాను వెంట తెచ్చుకున్న ఒక్క పుస్తకమూ యిప్పటికి ఎన్నోసార్లు చదవటం జరిగింది చివరకు ఆ పుస్తకం ఏ ప్రెస్సులో అచ్చు వేశారో, ఎన్ని ప్రతులు వేశారో యీ వివరాలు కూడా అతనికి కంఠస్థమైపోయాయి

అవూళ్ళో సందడేవుండేదికాదు ఇళ్ళు దూరదూరంగా ఉంటాయి అన్ని ఇళ్ళల్లోను నిశ్శ

క్షమే రాజ్యం చేస్తూవుండేది అప్పుడప్పుడు ఒకరో యిద్దరో తప్ప వీధిలో జనమే కనిపించేవారు కారు ఈ నిశ్శబ్దం కాళిదాసుకు భరింపరానిదిగా తోచింది బావగారు ఎక్కడికైనా వెళ్ళినప్పుడు పంచలో కూర్చుని తానుకూడా ఆయనలాగే నిశ్శబ్దంగా కూర్చునేందుకు విఫల ప్రయత్నం చేసేవాడు దూరంగా మేఘాలలో ఒక పక్షి నెమ్మదిగా ఎగురుతూ ఉండేది రెండు మూడు పిచ్చికలు పంచలో పైగా కట్టిఉన్న ధాన్యపుకంకులలో నుంచి ఒక్కొక్క గింజనే తింటూ అటూ యిటూ ఎగురుతూ ఉండేవి ఒక పిల్లి ఏమీ తోచక ఆవులిస్తూ సోమరిగా తిరుగుతూ ఉండేది

అతడప్పుడప్పుడు పంచలో మౌనంగా కూర్చుని ఉన్న బావగారి దగ్గరకు వెళ్ళి "ఇలా గంటల తరబడి నిశ్శబ్దంగా ఎలా కూర్చోగలుగుతున్నారు ?" అని ప్రశ్నించేవాడు ఆయన ఒకసారి నవ్వి "అందులో కష్టం ఏముంది ? నా చిన్నతనంలో మా నాన్నగారు కూడా యిలాగే, యిప్పుడు నేను కూర్చున్న చోటనే, రోజంతా కూర్చుని ఉండేవాడు ఆయనకు చుట్ట అలవాటుండేది ఏమీ పనిలేనప్పు డిలాగే చుట్ట కాలుస్తూ కూర్చుని ఉండేవాడు ఏ మాలోచించేవాడో తెలియదు ఆయన సాధారణంగా మాట్లాడేవాడు కాదు కేవలం పెదవి కదల్పకుండా గడిపినరోజు లున్నాయి" అన్నాడు

తర్వాత కాస్సేపాగి "అయినా నీవోటివాళ్ళకిక్కడ బాధగానే ఉంటుంది ఫ్యాక్టరీ గొట్టాల చప్పుడూ, పొగలో దుమ్మురేపుతూ పొయ్యే లారీలూ, బస్సులు చేసే రొదా, జనంతో గోలగా వుండే వీధులూ వీటిమధ్య అలవాటు పడ్డావు నువ్వు ఈ నిశ్శబ్దం నీకు వెగటుగానే ఉంటుంది అయినా నీకు ఒక్క రహస్యం చెబుతాను చుట్టూ రొదలో బ్రతకటం అంత మంచిదికాదు వేగంగా కదిలే యంత్రాల మధ్య గుంపులు కూడిన జనంలో నీకు తెలియకుండానే నువ్వు కొంత కొంతగా శక్తిని కోల్పోతావు ఉదాహరణకు; నీ సంగతే తీసుకుందాం నువ్వు రోజూ నాలుగైదు గంటలు వాగుతూనే ఉండాలికదా ! పిల్లల కర్మమైనా కాకపోయినా నువ్వు మాట్లాడుతూనే ఉండాలి నువ్వొక్క నిముషం నిశ్శబ్దంగా కూర్చుంటే నిబదులు పిల్లలు వాగడం ప్రారంభిస్తారు అందువల్ల నువ్వు కాస్సేపయినా ఆగేందుకు వీలులేదు ఇంటికి వచ్చిన తర్వాత నీ స్థితి ఎలా ఉంటుందో నీకు తెలియనిది కాదు ఇంటికి రాగానే మరోపని చెయ్యవలసివస్తే నీకు చేతగాదు విసుక్కుంటావు చాలాసేపటివరకూ నీరసంగా ఉంటుంది దాని కంతటికీ యిదే కారణం మౌనానికి అలవాటుపడిన వ్యక్తి ఎంతపని అయినా అలసటలేకుండా చేస్తాడు నేనొకసారి పట్నం వెళ్ళి ఆశ్చర్యపోయాను అసలు గాలి అనేది రాకుండా చుట్టూ తలుపులు బిగించి లోపల వేలకొద్దీ జనాన్ని చేర్చి దాదాపు మూడు గంటలసేపు ప్రదర్శించే మేటనీ సినిమాలలో, జనంతో క్రిక్కిరిసిన హోటళ్ళలో కాఫీలూ, టీలూ, సిగరెట్లూ త్రాగుతూ, వెలుగూ, గాలి రాక దోమలతో నిండిన యిరుకైన ఇళ్ళలో, యంత్రాలమధ్య పనిచేస్తూ వ్యభిచార గృహాలలో కాలం గడుపుతూ మన జాతి శక్తిలో కొంత వ్యయమై వ్యర్థంగా పోవటం ఉపేక్షించదగిన విషయం కాదు నేనొక్కసారి రిక్షా ఎక్కటం తటస్థించింది ఆ రిక్షావాడొక పసివాడు పూర్తిగా పదహారేళ్ళయినా ఉండవు. చిక్కిపోయి ఉన్నాడు నేను దిగవలసిన చోట రిక్షా ఆపి అలసటతో వగరుస్తూ డబ్బులకోసం చెయ్యి చాపి నిలబడ్డాడు వాణ్ణి చూస్తే జాలి వేసింది ఇలాంటివా ళ్ళెంతమందో ఉన్నారు నిజానికి మన జీవితాలలో యింత రద్దీ పనికిరాదు ఇక్కడ ప్రశాంతతకు అలవాటుపడిన మాకు ఆ బస్తీ రొద మహావిసుగు కలిగిస్తుంది అనవసరంగా యింత రొద సృష్టిస్తారేమిటా ! అని ఆశ్చర్యంగా ఉంటుంది" అన్నాడు

కాళిదాసు మరి మాట్లాడలేదు ఆ విషయాలనే మననం చేసుకుంటూ ఆకాశంలోకి చూస్తూ కూర్చుండిపోయాడు. కాస్సేపాగి "ఏమన్నా చదువుకుందామన్నా పుస్తకాలు లేవుకదా ?" అన్నాడు ఆయన వెంటనే కాళిదాసు వంక చూసి "నువ్వు చదువుకోదలుచుకుంటే పుస్తకాలు లేకేం ? మా నాన్నకా పిచ్చి ఉండేదికాదు కాని మా తాతగా రొక పుస్తకాల పురుగు ఎవరి దగ్గర ఏ పుస్తకం కనిపించినా వారిని బతిమాలి ఎరువు తీసుకువచ్చి శ్రద్ధగా కూర్చుని మరో ప్రతి వ్రాసుకుని ఉంచుకునేవాడు అవతలివైపు గదిలో సందుగు పెట్టెలో క్రింది అరలో ఉన్నాయి అయితే జాగ్రత్త సుమా ! అవన్నీ, ముట్టుకుంటే చిరిగిపోయేంత సుకుమారంగా ఉన్నాయి" అన్నాడు

కాళిదాసుకు మరుభూమిలో మంచినీరు దొరికినట్టయింది త్వరత్వరగా ఆ గదిలోకి వెళ్ళి ఆ పుస్తకాలన్నిటినీ యివతలికి చేరవేశాడు పంచలో చాపమీద కూర్చొని ఒక్కొక్క పుస్తకాన్నే చూచాడు అవన్నీ పాత ప్రబంధాలకు వ్రాతప్రతులు అందులో వారి వంశవృక్షం కూడా ఉంది

అతడు కాస్సేపాగి బావగారి నుద్దేశించి "ఇవన్నీ ఏ సిరాతో వ్రాశారో" అన్నాడు ఆయన నవ్వి సందుగు పెట్టెలో మరోపక్క ఒక పింగాణీ జాడీ ఉంది చూశావో లేదో ? అది మా తాతగారు తయారుచేసిన కరక్కాయ సిరా ఇప్పటికీ గడ్డ కట్టిపోకుండా అలాగే ఉంది ఇప్పుడు తయారవుతున్న సిరాలు దానిముందు దిగదుడుపుకైనా పనికిరావు ఆ అక్షరాలు చూడు ఇన్ని సంవత్సరాలు గడిచినా కాయితాలు చినిగిపోవలసిందే గాని రాతకేమీ చెరుపురాదు" అన్నాడు

కాళిదాసు ఒక్కొక్క పుస్తకమే విడిగా తీసి చూశాడు అతని బావగారు లేచి యింట్లోకి వెళ్ళిపోయాడు సాయంకాలమైంది పక్షులు గుంపులు గుంపులుగా ఎగిరివచ్చి రావిచెట్టు శాఖలలో రొద చేస్తున్నాయి పశ్చిమదిశ ఆకాశం అంతా ఎర్రదుప్పటివలె ఉంది ముసలామె బుడ్డిదీపం వెలిగించి తీసుకువచ్చి పంచలో గూట్లో ఉంచింది

ఒక పావు గంటలో అతని బావగారు స్నానసంధ్యాదులు ముగించుకుని మళ్ళీ పంచలోకి వచ్చాడు ఆయన కూర్చుంటూ "మీరు బస్తీలలో చేతులకూ యిళ్ళలోనూ గడియారా లుంచుకుని హడావిడి చేస్తుంటారు ఈ వూళ్లో ఆ మునసబుగారి యింట్లో మాత్రం ఒక గోడ గడియారం ఉంది మిగిలిన అందరూ పొద్దు తెలుసుకునేందుకు పగలైతే నీడలూ, రాత్రిపూట అయితే నక్షత్రాలు సహాయం చేస్తాయి" అన్నాడు

ఆపూట భోజనాలు పూర్తి అయిన తర్వాత యిద్దరూ 'అలా తిరిగి వద్దామని' బయలుదేరారు యింటికి ఉత్తరంవైపు దాదాపు రెండు ఫర్లాంగుల దూరం వరకూ వెదురుపొదలూ, కుంకుడు చెట్లూ ఉన్నాయి వెదురుపొదల మధ్యగా రెండు గజాల వెడల్పున మట్టిబాట ఉంది ఇద్దరూ నిశ్శబ్దంగా నడుస్తున్నారు ఏదో పక్షి వికృతంగా కూస్తూ ఎగిరిపోతున్నది చీకటి చిక్కగా వ్యాపించి ఉంది వెదురుపొదలలో నుంచి రకరకాల పురుగులు చేస్తున్న ధ్వనీ, కీచురాళ్ళ అరుపులూ, కుంకుడు చెట్లమీద పక్షులు చేసే గోలా తప్ప మిగిలిన ప్రకృతి అంతా నీరవంగా ఉంది గాలి తెరలు తెరలుగా వీస్తున్నది

కాళిదాసు నడుస్తూనే బావగారి వంక చూసి ""నేను రెండు మూడు రోజుల్లో వెళ్ళిపోతాను బావగారూ!" అన్నాడు ఆయన నవ్వి "ఎందుకని? ఈ నిశ్శబ్దాన్ని భరించలేక పారిపోదా మనుకుంటున్నావా ?" అని అడిగాడు "అబ్బే వచ్చి నెల అయిందికదా అని" అన్నాడు కాళిదాసు


తిరిగి వస్తూవుండగా ఆ నిర్జనమైన పాడుబడిన యింటిని చూసి ఆగిపోయాడు కాళిదాసు. అతని బావగారు జాలిగా, "ఆ యిల్లు ఒకప్పుడు బాగానే ఉండేది పెరట్లో చింతచెట్టు మొలిస్తే ఆయింటివారు యింటిని వదిలిపెట్టి వెళ్ళిపోవడం తప్పనిసరి అని ఒక ప్రవాదం ఉంది ఇక్కడ అదే జరిగింది మూడేళ్ళక్రితం అనుకుంటాను ఆ యింటి యజమాని అకస్మాత్తుగా చనిపోయాడు అప్పు డతని భార్యా, కూతురూ మాత్రమే ఉండేవారు నువ్వు మునుపు వచ్చినప్పుడు చూసే ఉంటావు మన ఇంటికి, మీ

"నిన్న మీ పత్రిక్కి "కుక్క కనబడలేదు దొరికిన వారికి 50 రూపాయలు బహుమానం" అని ఒక ప్రకటన ఇచ్చాను దాన్ని దాన్ని గురించి ఏమన్నా తెలిసిందా?"

"లేదండి. ఈ పత్రిక ఆఫీసులో పనిచేసినా వాళ్ళంతా దాన్ని వెదకటానికి బయటికి పోయారు. ఒకగంట ఆగిరండి."

కృష్ణవేణిమైథిలి (హైదరాబాదు)

దేశభాషావారపత్రికలలో సర్క్యులేషన్ ప్రకారం
'ఆంధ్రసచిత్రవారపత్రిక' ఐదవస్థానం ఆక్రమిస్తున్నది.



ధృవతార

అక్కయ్యతో గవ్వలాట ఆడుకునేందుకు వస్తూ వుండేది ఆ అమ్మాయి తర్వాత సంవత్సరానికే ఆ తల్లికూడా పోయింది అప్పటికా పిల్లకు పదహారేళ్లు ఆతర్వాత కొన్నాళ్లు ఒంటరిగానే ఆయింట్లో ఉండేది ఒకనాడు తెల్లవారేసరికి చిత్రంగా మాయమైపోయింది ఏమయిందీ ఎవరికీ తెలీదు అయినా ఎవరూ ఆ విషయం పట్టించుకోలేదు కూడా ! పోయిన సంవత్సరం మునసబుగారి అబ్బాయి సెలవులకు వచ్చినప్పుడు తనామెను చూశాననీ, ఎవడి దగ్గరో ఉన్నదనీ చెప్పాడు 'బహుశా వాడే ఏవో మాయమాటలు చెప్పి ఆమెను వెంట తీసుకుపోయి ఉంటాడ' ని అందరూ అనుకున్నారు" అని చెప్పాడు

తర్వాత యిద్దరూ యింటికి తిరిగి వచ్చారు కాళిదాసు ఆ కథ విని 'పాపం' అనుకున్నాడు

మర్నాడు మధ్యాహ్నానికి కాళిదాసుపేర రెండు శుభలేఖలు వచ్చాయి వాటిలో చిరునామాలు స్పష్టంగా లేకపోవటంవల్ల ఎన్ని వూళ్ళు తిరిగి వచ్చాయో ! వాటినిండా పోస్టు ముద్రలు ఉన్నాయి కాళిదాసు బావగారు వాటిని తెచ్చి అతని చేతికిస్తూ 'బాగుంది పేర్లు మటుకు బలేగా కుదిరినయ్ రుక్మిణీ, మురళీ కృష్ణుడూ !" అంటూ నవ్వాడు కాళిదాసు వాటిని అందుకుని చూశాడు తమ ఆహ్వానాన్ని మన్నించి వివాహ శుభ కార్యానికి విచ్చేసి తా మందించే సపర్యల నందుకుని ఆనందింపజేయవలసినదిగా శంకరశాస్త్రి, మురళీ కూడా శుభలేఖలు పంపారు పెళ్లి ఆనాటికి రెండు రోజులు మాత్రమే ఉంది

కాళిదాసు త్వరత్వరగా లోపలికి వెళ్లి తల్లితో "అమ్మా ! ఈ సాయంకాలమే నేను బయలుదేరి వెళ్లిపోవాలి మరి నీ సంగతి ఏమిటి ? వస్తావా ? లేదా ?" అని అడిగాడు

అతని తల్లి అతన్ని చాటుగా పిలిచి "చూడు నాయనా నువ్వు మరి రెండు మూడు నెలల పాటు శ్రమపడు ఇక్కడ అమ్మాయికి నెల తప్పింది నేను దాన్ని తీసుకుని వస్తాను అది వూరికే భయపడుతున్నది 'తోడుగా ఉండమ' నీ, 'వెళ్లవద్ద'నీ, అల్లుడు కూడా బలవంతం చేస్తున్నాడు ఈసారి అయినా దాని కడుపు పండి సుఖంగా ఉండటంకంటే మనకు మాత్రం కావలసిందేముంది చెప్పు ?" అన్నది

కాళిదాసు సంతోషంతో "అలాగా ? అయితే నువ్విక్కడే ఉండిపో, నేను మాత్రం సాయంకాలమే బయలుదేరి వెడతాను, అక్కడ ఎల్లుండే పెళ్లి " అన్నాడు

అతడా సాయంకాలమే అయిదు గంటలవేళ బయలుదేరి స్టేషనుకు వచ్చాడు అతని బావగారు 'స్టేషనుదాకా వెంట వస్తాన' ని అన్నాడు కాని కాళిదాసు వారించి "వద్దు మళ్లి మీరు మాత్రం ఆ చీకట్లో నడిచి రావద్దూ!" అన్నాడు ఆయన ఊరి పొలిమేరదాకా వెంట వచ్చి ఆగిపోతూ కాళిదాసుతో "అప్పుడప్పుడు ఉత్తరాలు వ్రాస్తూ ఉండవయ్యా!" అని చెప్పాడు కాళిదాసు నవ్వి తల ఊపి ముందుకు సాగిపోయాడు (సశేషం)

తెలిసిన రహస్యం

(17-వ పేజీ తరువాయి)

2

దీపాలవేళ దాటి రెండుగంటలు సేపయినా యింటి అల్లుడు కూతురు రాలేదేమా అని యింటిల్లిపాదీ గాభరాపడుతున్నప్పుడు యిల్లు చేరుకున్నారు సుహాసినీ జగన్నాథం దంపతులు

గడపలోపలికి అడుగు వెయ్యగానే ధుమధుమ లాడుతూవున్న జగన్నాథం గదిలోకి పోగా, యిష్ట జనపరివారం మధ్య సుహాసినిమాత్రం మిగిలింది

వదినె వచ్చి చెయ్యి వేసింది భుజంమీద "సినిమాకిగాని వెళ్లేరేమో అనుకున్నా" నంది ఆమె—చెయ్యి పాముపడగలా అనిపించింది సుహాసినికి

"ఉహూ అదొక్కటే తక్కువ దేనికైనా పెట్టిపుట్టాలమ్మా వదినా నీకుమల్లే !" అన్నది వదినె అంత తెలియనిదేం కాదు మరి మాటాడలేదు

జగన్నాథం ఆరోజు రాత్రి వంట్లో ఏమీ బాగులేదన్నాడు పేరుపేరున వరసగా అందరూ వచ్చి బ్రతిమాలేరు

"బాగుంది నాకేం మొహమాటం అలాంటివాణ్ణయితే యింటిదగ్గరే ఉండిపోనా మా రామంబావలాగ నావంట్లో బాగులేదు నాకు రెస్టు కావాలి"—మాటలు సందర్భం యివే మారేయి తప్ప అర్థం అదే వచ్చేటట్లు అందర్నీ తిరగ్గొట్టేడు


సుహాసిని ఏమీ అనలేదు ఏమన్నా అదినిప్పుమీదనెయ్యే అవుతుందని ఆపిల్లకి తెలుసు మర్నాడు ఉదయం పండుగపూటా భర్త తన పరువు తనకన్నవారి పరువు దక్కనివ్వడన్న బెంగే ఎక్కువయ్యింది తండ్రితో ఏమంటుంది ?

ఇల్లు లేదు ఒకసారి తనఖాపెట్టేసేడు గనుక మరి అప్పురాదు ఉద్యోగంలోనా లోను అయిపోయింది ఇంకా యిద్దరు రాడపిల్లలు ఎదుగుతున్నారు తండ్రి నేమని అడగాలి ?

భర్తమంచందగ్గరే కూచుని పక్కమీద తలపెట్టుకుంది వ్యథాభారంతో నిద్రలోకి జారిపోయింది

జగన్నాథం అలకపాన్పు స్వీకరించాడేగాని ఆరోగ్యం చక్కగానే ఉందిగదా ? నిద్ర ఎలా పడుతుందిమరి ఏవో ఆలోచనలు తండ్రి తనను భార్యను ఎంత చిన్నతనం చేస్తాడోనని భయం యిత్యాది ఆందోళనలతో అటు యిటూ భార్యకంటపడనంత జాగర్తగానే ప్రక్కమీద దొర్లేడు

"అయ్యో ! నా సంస్కారం యింతలా దిగజారిందే పాపం యింటిల్లిపాదీ బ్రతిమాలేరు





తెలిసిన రహస్యం

కదా ? పాపం అందరూ నొచ్చుకుని ఉంటారు'' అనికూడా ఒకటి రెండుసార్లు అనుకున్నాడు

అవతలికి పోవాల్సిన అవసరం వచ్చింది మెల్లిగా లేచేడు భార్య పట్టెమీద తలపెట్టి పడుకుంది ఇంతపిసరు చడి లేకుండా లేచేడు "మళ్లీ యిది లేచిందో . యింటిల్లిపాదీ లేస్తారు ఏ డాక్టరు దగ్గరికో పరిగెడతారు అంతా పార్సు'' అనుకొని సద్దుచేయకుండా తడుముకుంటూ గుమ్మం దాటేడు పిల్లిలాగ అడుగులువేసి వరండాలోకి వచ్చేడు

ప్రక్కగదిలో దీపం వెలుగుతున్నది ఔను. మరి రామం, భార్య పండుగంతా వాళ్లదే రామం ఎంత గర్వంగా ఉంటాడు అతని భార్య ఎంత గర్వంగా రేపు పుట్టినింటికి వెడుతుంది

తాపీగా నాలు గడుగులు ముందుకు వేసేడు. అనుకోకుండా, అనవసరమైన కుతూహలం కలిగింది గది లోపల్నించి మాటలు వినిపిస్తున్నాయి. గది బయటమాత్రం చీకట్లు అలుముకున్నాయి కిటికీలోనుంచి పడే వెల్తురు చారతప్ప అంతా చీకటి నిశ్శబ్దం

"అదేమిటండీ ! మా నాన్నకి మనం రావాలని లేదా ?'' అది భార్యగొంతు "ఔను'' అన్నది రామంగొంతు గంభీరంగా

'మరి రేడియో ఎందుకు పంపించేడని ?''

ఆమె రెట్టించింది రామంనవ్వు విచిత్రంగా ఉంది.

"అయితే నువ్వు నిజంగా మీనాన్న పంపించిన రేడియో అనుకుంటున్నావు ?'' అతగాడి గొంతులో వింతధ్వని ఉంది

"మరి మీ నాన్నగారు అదే గనక లేకపోతే నన్ను గడప దాటనివ్వను ... వాళ్లను గడప తొక్కనివ్వను అన్నారుగా ... ''

"ఓసి ! పిచ్చిదానా .... రెండువేపులా నలిగి పోయేవాణ్ణి నేనున్నానుగా నా కర్మ లేదా అది నా ప్రయోజకత్వం అనుకో'' అన్నాడు రామం

బహుశా రామం భార్యను దగ్గరిగా అదుముకున్నాడేమో "అబ్బ ఉండండి'' అన్న తర్వాత మళ్లీ ఆమెగొంతుకే వినిపించింది "అంటే ?''

"అంటే'' రామం చెప్పేసేడు "అది నేను మా చెల్లెలు కోరినట్లు ఏదో బహుమానం కొందామని పుచ్చుకున్న లోనుతో కొన్న రేడియో '' రామం కంఠం గద్గదికమైంది "ఏం చేయను . నీ దుఃఖం మీవాళ్ల బలహీనత, మావాళ్ల తెప్పిపొడుపులు నన్ను యిలా చెయ్యమన్నాయి''

"అమ్మయ్యో, ఎంతమాట ?'' అనేటంత భార్యను రామం నోరుమూసిన శబ్దం కూడా జగన్నాథం కర్ణేంద్రియాలకు సోకింది

జగన్నాథానికి చిరుచెమట పోసింది వాళ్ల మాటలు వినడం వాటి మంచిచెడ్డలగురించి అతగాడు ఆలోచించలేదు అతని ఎద నెవరో పొడిచి పొడిచి ఏవో ప్రశ్న లడిగినట్లయింది

"మీ రెంత మంచివారండీ" అంటూ రామం భార్య రామాన్ని మెచ్చుకుంది అతగాడి కది స్వర్గంకాదా ? ప్రపంచ విజేతలా ఫీలై వుంటాడు రామం

"మరి మరి" కోపంతో జగన్నాథం రెండు పిడికిళ్లు బిగించేడు కాని రెండు క్షణాల్లో అది కరిగిపోయింది

అవును రామం స్వార్థపరుడే కావచ్చును ? స్వార్థాని కర్థాలు, భార్యను ఆనందపర్చటం తల్లి దండ్రులను ఆనందపర్చడం అత్తమామలను సంతోషపెట్టడం యివే అయితే రామం స్వార్థ పరుడే

జగన్నాథానికి సిగ్గేసింది తనేనా ? సుహాసినిని ప్రేమించడంలేదు ? వెనుదిరిగి ఒక్క ఉరుకున గదిలోకి వెళ్లి భార్యను కౌగలించుకొని తన రహస్యం కనిపెట్టేనని చెప్పుదా మనుకున్నాడు ఐతే అత నలా చేయలేదు అడుగులో అడుగు వేస్తూనే గదిలో అడుగుపెట్టేడు మంచంమీద భార్య దగ్గరిసా కూచుని ఆమెతల నిమిరేడు

"సాడే ముప్పాతిక జీతగాడు మీ అన్నయ్యకి సుహా అయితే లోను ఐదొందలు యిస్తారేమో నాకు ఎంత యిస్తారంటావు ?" అని గొణు క్కున్నాడు

ఉలిక్కిపడి లేచింది సుహాసిని కళ్లు పెద్ద పెద్ద వాచిపోయేయి "ఏవండీ !" అని గాభరా పడిపోయింది జగన్నాథానికి నిజంగా సిగ్గేసింది

"చూడు సుహా !" అన్నాడు గట్టిగా ఆపిల్లకు ఊపిరిసలపనివ్వకుండా తనదగ్గరకు తీసుకుని

"నేను నేను .. "

"మీకోసరం పాలు తెచ్చేను అయ్యో మర్చిపోయానంటూ" భర్త చేతుల్లోనించి విడి పించుకుని గ్లాసందుకుంది సుహాసిని

"నువ్వు భోజనం చేయులేదుకదూ ?" అన్నాడు జగన్నాథం భార్యకళ్లల్లోకి ఆశగా, ప్రేమగా తృప్తిగా చూసి

"మీరు చేశారా ?" అడిగింది సుహాసిని పాల గ్లాసు నందిస్తూ

ఆ యిద్దరూ పాలు పంచుకున్నారు

"మంచికో, చెడ్డకో మంత్రోపదేశం అయ్యింది నాకు రహస్యం తెలిసింది" అన్నాడు జగన్నాథం

"మీరు ఏమంటున్నారో నాకుమాత్రం భయంగాఉంది సుమండీ"

భార్యను సాధ్యమైనంత చేరువుగా చేర్చుకుని "ఎందుకూ ? నేను వెళ్లనుగా " అన్నాడు భర్త—ఆ పిల్లకి ఆశ్చర్యం పోడానికేనా అవకాశంలేదు

★



సుఖీభవా వారి శ్రీ గౌరీ రాముడులో మీనాకుమారి



'కలసివుంటే కలదు సుఖం' లో సావిత్రి, రామారావు

చిత్ర సమీక్ష :

ఉత్తమ కథా చిత్రం కలసివుంటే 'కలదు సుఖం'

కొట్లాడవుంటే పోరుగ —
మామా —
వేరుగుంటే మేలుగ

—అనేది ఆనోటా ఆనోటా ఆంధ్రులందరికీ పరిచయమైన జానపదగీతం మన కుటుంబ వ్యవస్థలు కూడా నానాటికి ఊపిరి పోదుతున్నా ఇలా జగతి అంతా ప్రగతిపథంలో ముందుకుపడిపోతుంటే— కుటుంబ సంక్షేమానికి కుటుంబంలో శాంతి సౌఖ్యాలు వెల్లివిరియటానికి సమిష్టి కుటుంబాలే శరణ్యమనీ ఏకమత్యంతోనే ఆత్మ గౌరవం శక్తి ఇనుమడిస్తాయని వేరుగుంటే మేలుగా అని గ్రామ గ్రామాల్లోను గంట వాయించిపాడే మారేకారం లాంటి సౌభాగ్యమ్మలు ఎంతమందిఎన్నివిధాల ప్రయత్నించినా చివరకు సమిష్టి కుటుంబాలను ఒప్పుకు తీరాల్సిందే అని నిరూపిస్తూ నాటికి నాటయేకై పాళ్ళు ఆంధ్ర గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబింపజేస్తూ మనసీతామాయక హృదయుని దయనీయగాథను తోడించిన ఉత్తమ కథా చిత్రం కలసివుంటే కలదు సుఖం

సారథి స్టూడియోవారు నిర్మించిన ఈ చిత్రాన్ని విడుదలకు పూర్వం విజయా స్టూడియోలో ప్రత్యేకంగా ప్రదర్శించారు

కథ నాటికి 99 పాళ్ళు గ్రామీణ జీవితానికి సంబంధించింది. మోతుబరిరైతు పట్టాభిరామయ్య (యస్ వి రంగారావు) ఆయనకో తమ్ముడు సుందరామయ్య తనువులువేరైనా మన మన పొకటేలే అంటూ పెరిగినవాళ్ళు అయితే వారి భార్యలు రాయమ్మ బిడ్డలు గనక ఆ తోడి కోడళ్ళిద్దరి మధ్య అంతా ఇంతాగాని అంతరం పెద్దావిడ సౌభాగ్యమ్మ (సూర్యకాంతం) మారేకారంలగా కుటుంబనే గయ్యాళి రమణమ్మ వారిద్దరిలో తోడి కోడలు చిన్నది జానకి. సౌభాగ్యమ్మకు ఆమె అంటే అక్కసు.

రమణమ్మ సంతానం కిష్టయ్య రఘూ గాలి పటం ఆటలో విద్యుత్తీగ తగిలి కిష్టయ్య అవిటివాడౌతాడు పట్టాభిరామయ్యకు కిష్టయ్యంటే అమిత ప్రేమ కిష్టయ్య తమ్ముడు రఘు (హరనాథ్) పట్నంలో పెద్ద చదువులు చదువుతుంటాడు

రమణమ్మది మెత్తని మనసు సంతలో కలిసిన రాధ (సావిత్రి) అనే దిక్కులేని అమ్మాయిని తీసుకొనివస్తుంది

సౌభాగ్యమ్మకు రంగారావు అనే సోదరుడు 'రంగేళి' రాజా (రేలంగి) జానకి (గిరిజ) అనే మేనకోడలు వున్నారు జానకితో రఘుకి పరిచయమవుతుంది

రాజా జానకిలు మేనత్త గారింటికివచ్చి తగాదాలు పెట్టి ఇల్లు కల్లోలం చేస్తారు. రాధను అవమానించబోయిన రాజాకు మంచి పరాభవం జరుగుతుంది

రాజా సౌభాగ్యమ్మల కుట్రఫలంగా ఇల్లు రెండిళ్ళు గావటం పట్టాభి సుందర రామయ్యలకు విచార హేతువుగావటం సుందరరామయ్య చిన్న కుమారుడు రఘు తల్లి దండ్రులను తిరస్కరించి గయ్యాళిగంప సౌభాగ్యమ్మ ఇంట్లోనేవుండే జానకిని వివాహం చేసుకోటం జరుగుతాయి కిష్టయ్య (యన్ టి రామారావు) రాధను వివాహం చేసుకుంటాడు క్రమంగా రాధ జానకి కొడుకు లను కంటారు

కిష్టయ్య తన చెయ్యి బాగు చేయించుకునేందుకు రాధతో పట్నం వెళ్తాడు.

ఇంతగా కథ చాలా మలుపులు తిరుగుతుంది. అప్పులవాళ్ళ బాధలు భరించలేని సౌభాగ్యమ్మ పట్నం చేరుకుంటుంది. ఆమెని, రఘుని మోసం చేసి రాజా వ్యాపారంలో డబ్బు పెట్టిస్తాడు. రఘు ఆఫీసువాళ్ళు 24 గం. లోగా డబ్బు కట్టక పోతే పోలీసు రిపోర్టు ఇస్తామని బెదిరిస్తారు. పట్నంలో కిష్టయ్య బిడ్డను రాజా దొంగలించ జేస్తాడు పార్కులో ఆ బిడ్డను ఏడుగునేట ఎత్తించే సమయంలో వచ్చిన కిష్టయ్య చేతికి విద్యుత్తీగ తగిలి చేయి బాగవుతుంది రఘు కిష్టయ్య రాధ ప్రభృతులందరూవచ్చి పాపడిని రక్షిస్తారు పోలీసులు రాజాను పట్టుకుపోతారు. తడిసిన మారేకారంలాగా సౌభాగ్యమ్మ తను పెట్టిన బాధలకు కిష్టయ్యను క్షమాపణ వేడుకొంటుంది రాజా మంచిబుద్ధితో మళ్ళీ ఆ యింట్లో అడుగు



కలసివుంటే కలదు సుఖం లో సావిత్రి, రేలంగి



రాజ్ కమల్‌వారి శ్రీ లో సంధ్య

పెట్టటంలో రెండిళ్ళు మళ్ళీ ఒకటౌతాయి

నటుల్లో అగ్రతాంబూలం రామారావుది ఈ చిత్రంలో రామారావు వినూత్నం విశిష్టమూ అయిన నటన చూపారు పల్లె జీవుల్లో తొంగి చూసే అమాయకత్వం హృదయసారళ్యం తమ్ముని కోసం ఆ అమాయక హృదయంపొందే ఆరాటం తన అంగ వైకల్యాన్నిజూచి కిష్టయ్య కొన్ని సన్ని వేశాల్లో పొందిన అనుభూతిని శ్రీ రామారావు ప్రదర్శించిన కౌశలం ఆయనకు చిత్రరంగంలో విశిష్టస్థానం కల్పిస్తుంది కాలు చేయి లోపమనీ తమ్ము గేలి చేయురా అంటూ ఆయన చూపిన నటన అపూర్వంగావుంది రాధగా సావిత్రి పట్వారీ రామయ్యగా రంగారావు ప్రశంసనీయంగా నటించారు సూర్యకాంతం గిరిజ హేమలత పేరు మాళ్ళ రామలింగయ్య ప్రభృతులు పాత్రోచితంగా నటించారు నటన విషయంలో హరనాథ్ చాలా జాగ్రత్త వహించాల్సిన అవసరం కన్పిస్తోంది.

ఇంతవరకు హాస్య నటుడుగానే మన్ననపొందిన రేలంగి ఈ చిత్రంలో వింత భూమిక గంభీరుడు విజ్ఞాని సమాజ విమర్శకుడు దుష్టదురాజాగా నటించి అన్ని పాత్రలలో సమానమైన రసపోషణ చేయగల్గినవాడే నటుడని నిరూపించారు

మాస్టర్ వేణు సంగీతదర్శకత్వంలో పాటలన్నీ సొంపైన స్వరంతో వీనులవిందుగా వున్నాయి ఒకటి రెండు పాటలు హిందీ బాణీలకు వాలేలవి సించినా పొగ్గాడు బంగారం సింగారం ముద్ద బంతి పూలుపెట్టి నావరాల తండ్రీ అన్న పాటలు ప్రజల మన్ననలు పొందవచ్చు

కథ కనువుగా ఆత్రేయ గ్రామీణ భాషలోనే మాటలు రచించినా పాటల్లో కొసరాజు అదుద్ర శ్రీశ్రీల భాష అటు శిష్ట వ్యావహారికమూ ఇటు పామర ప్రయుక్తమూగాక మధ్యస్థాయిలో వుండటం వల్ల పాటలు అక్కడక్కడా పట్టే యున్నాయి. మాటల్లోవున్న పద్ధతినే పాటల్లో కూడా ఇంకా కొంత జాగ్రత్తతో ప్రవేశపెట్టివుంటే బాగుండేది కొన్ని పాటల్లో శిష్ట వ్యావహారికంవాడి మళ్ళీ అదే పాత్రచేత గ్రామీణ గ్రామ్యం చెప్పించటం కొంత బాగా లేదనిపించినా కలసివుంటే కలదు సుఖం ముద్దబంతిపూలు నావరాల తండ్రి సాహిత్యపరంగా బాగున్నాయి

నిర్మాతలు అలంకరణవిషయంలో తగిన శ్రద్ధ చూపివుంటే బాగా వుండేది ముఖ్యంగా రాధ పాత్ర మేకప్ విషయంలో ఈ లోపం స్పష్టంగా కన్పించింది అన్ని విధాలా గ్రామీణ జీవితాన్ని ప్రతిబింబింపజేస్తూవున్న రాధ పాత్రకు కొన్ని నవనాగరికంగా అలంకరించటం కొంచెం ఎబ్బెట్టుగా కన్పిస్తుంది

శ్రీ తాపీ చాణక్య దర్శకత్వం చాణక్య ప్రతిభతోనే నడిచినా ఈ చిత్రంలో సన్నివేశ కల్పనలో కొంత వెలితి అనిపిస్తుంది రఘు ఆస్పత్రిలో తన అన్నను కలుసుకున్నట్లు చూపారు అది కేవలం కిష్టయ్య ఏదో కల గాంచినట్లుందే గాని సహజంగా వచ్చినట్లు లేదు ఒకవేళ రఘులో నిజంగా మార్పువచ్చి దని అనుకుంటే ఈసన్నివేశకల్పనలో దర్శకత్వం తప్పటడుగు వేసిందనే అభిప్రాయం కలిగే స్థితి ఏర్పడింది రఘు పాత్రను చిత్రించుకువచ్చిన రీతికి ఈ మార్పుకు ఎక్కడా పొంతన కన్పించదు కన్నతండ్రి ఆపదలో వుండగా మొహం కూడా చూపించకుండా పెళ్ళి చేసుకొచ్చిన వ్యక్తి అన్నశబ్దాన్నే మనసార అసహ్యించుకున్న వ్యక్తి తగిన కారణం ఏమీ లేకుండానే ఎలా మనస్సు మార్చుకుని అన్నగారిని క్షమాపణ వేడుకున్నాడు అసలు అన్న ఆ వూళ్ళోనే ఉన్నాడని అతనికి ఎలా తెలిసింది అదంతా కిష్టయ్య కల అనుకుంటే అసలీ ప్రశ్నలే రావు కాకపోతే పై ప్రశ్నలకు తగిన సయుక్తిక సన్నివేశాలను చిత్రంలో కల్పించివుంటే చిత్రానికి ఇంకా పుష్టి కలిగేది

అసలు సృష్టే లోపయుతమైతే చిత్ర సృష్టి మాత్రంకాకపోతుందా! తప్పులన్నీ ఒప్పులు కుప్పలుగా భావించి సరిపెట్టుకొని ఎలాంటి హృదయంతో తర్మమా చిత్రాలకు కూడా ధనమోహనమో ఇచ్చి పోషిస్తున్న ఆంధ్ర ప్రేక్షకలోకం నృష్టిగల కథ కథానుగుణమైన గేయాలు సంభాషణలు హృదయాన్ని కదిలించే నటన మళ్ళీనివాలనిపించే సంగీతంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఏకైక స్టూడియోలో నిర్మించిన ఉత్తమ కథా చిత్రం కలసివుంటే కలదు సుఖం ను నిర్మాతలకు సుఖం కలిగేలా ఆదరిస్తారనటంలో సందేహంలేదు ★

"నాగరాజ్"



అనూరాధలో ఒక దృశ్యం

అనురాగ సుధాధార అనూరాధ"

అన గుణగా అనూరాధ (లీలానాయుడు) అనే అమ్మాయికి బోలెడంత డబ్బు లతా మంగేష్కర్ గాత్రం బాధపడుతూ నవ్వగలిగే బల్‌రాజ్ సహానీవంటి ప్రియుణ్ణి చూపిపెట్టగల అన్నయ్య అచ్చం సినీ రకం తండ్రి మొదలయిన ఎనీ హీరోయిన్ హంగులన్నీ వుంటాయి తన సంగీతమంటే చెవి కోసుకునే అభిభట్టాచార్యతో తనవివాహం అవబోతోందనే ప్రమాదాన్ని దేశవాళీపద్ధతిలో పసిగట్టి బల్‌రాజ్ సహానీనితప్ప మరొకరు వద్దంటుంది గమ్మునుంటాడు తండ్రి పోయి నీవని చూసుకో ఊఁ అని మొహంనిండా కోపాన్ని పులుముకుని ఉరుముతున్న తండ్రికి అలాగే చూసుకుంటానంటూ కాబోయే భర్తయింటికి చక్కా వచ్చేస్తుంది 2 3 రీళ్ళ (10 ఏళ్ళ ఎనికాలం) అనంతరం వారి యింట్లో మరొక శాల్తీ వెలుస్తుంది ఒక పల్లని షేశ తల్లిని ఏదీ ఒక పాట పాడమ్మా అంటుంది కూతురు తన పాటగల గ్రామఫోను రికార్డు ఒకటి వేసి గతమనే ఫ్లాష్‌బాక్‌లోకి వెళ్ళి వికలమనస్కురాలవుతుంది గ్లిసరిన్ కన్నీరు మున్నీరుగా మేకప్ చెడకుండా ప్రవహిస్తుంది కొన్ని రీళ్ళపాటు ఇదివెనుకనున్న అభి భట్టాచార్య కథవశాత్తూ తెర ముందుకు వచ్చి గిట్టని నాలుగు మాటలు అనేసి వారి దాంపత్యంలో చిచ్చుపెట్టబోతాడు అనూరాధ మొదట కోప్పడినా నిజమంతేనంటుంది నీద ప్రజల ఆరోగ్యమే తన మహాభాగ్యమనుకునే భర్త తనను రవ్వంతయినా ఖాతరుచేయకపోవడం అటుంచి కనీసం తనలోని సంగీత ప్రతిభను గుర్తించకపోవడంతో కథ క్లైమాక్సుకి వచ్చిందని తెలుసుకుంటుంది తండ్రి దగ్గరకు వెళ్ళిపోతానని చెబుతుంది భర్తతో ఆమెలేని జీవితం ఎడారి కాసిన వెన్నెలేనని సినీపద్ధతిలో పశ్చాత్తాపం చెందుతాడు పళ్ళతో క్రింది పెదవిని నొక్కిపట్టి శోకాన్ని అభినయిస్తాడు అనూరాధ కూడా ఎంతో వ్యధ చెందుతుంది తనకి ఇన్ని రీళ్ళకయినా పరిగణన లభించినందుకు భర్తహృదయంలో ఆల దాముకుంటుంది అనూరాధ రాకకోసం బయట కారులో సహా కాచుకు కూర్చున్న అభిభట్టాచార్య సినిమా సుఖాంతమయింది కాబోలుననుకుని భారంగా వెళ్ళిపోతాడు

పదేళ్ళ పూర్వకథను ఫ్లాష్‌బాక్‌లో చూపించడంతో చిత్రమారంభమవుతుంది కథలో మెచ్చదగినంత కొత్తదనం కనపడదు కాని, హృషీకేశ్ ముఖర్జీ (అనాడి) దర్శకత్వంలోని మెలకువలు కొట్టవచ్చినట్లు కనిపిస్తాయి హాయిరే వోదిన్ క్యోన ఆయే అనే పాటచిత్రీకరణ హృదయంగమంగా ఉంది

లీలానాయుడు నటన మొదటి చిత్రమయినా ఫరవాలేదనిపించింది బల్‌రాజ్ సహానీ ఏమాత్రం కష్టం లేకుండా నటించారు కొద్దిసేపు ఉన్నప్పటికీ నజీర్‌హుస్సేన్ నటన మరపుకురాదు

ఈ చిత్రానికి ప్రసిద్ధ సితార్—విద్వాంసుడు పండిట్ రవిశంకర్ కూర్చిన సంగీతం ఎంతో వన్నె తెచ్చింది చిత్రం పొడుగునా సితార్ సారంగి వాద్యాలు మన వెన్నంటుతాయి లతాసుమధుర స్వరంలో విన సొంపుగావున్న పాటలు మరీ మరీ వినాలనిపిస్తాయి సంగీతమంటే చెవి కోసుకునే వారికి ఈ చిత్రం పసందయిన విందు మరొక ప్రత్యేకాకర్షణ జయవంత్ ఆర్ పటారె ఫొటోగ్రఫీ

ఆంధ్రదేశంలో ఏనాడో విడుదలయిన ఇట్టి హిందీ చిత్రాల చెన్నపురి పౌరులు అంత త్వరగా చూచే భాగ్యం కలుగకపోవడం మామూలే

రాష్ట్రపతి సువర్ణ పతకం పొందిన ఈ చిత్రానికి ఎందువల్లో ఏ బహుమతీ రాకపోవడం గమనార్హం ★

ఎమ్మారి



జగదేకవీరుని కథ లో గిరిజ

వార్తాభరణం

హైదరాబాద్ మూవీస్

'పెళ్ళికాని పిల్లలు

హైదరాబాద్ మూవీస్ వారు 'పెళ్ళికాని పిల్లలు అన్న చిత్రాన్ని నిర్మించి త్వరలో విడుదల చేసేం దుకు సిద్ధమవుతున్నారు ఈ నెలాఖరుకు చిత్ర నిర్మాణం పూర్తవుతుంది

ఉన్నతవిద్య నభ్యసించిన ఐదుగురు అక్క చెల్లెళ్లకు వరులను వెదకటం కష్టమవుతుంది వాళ్ళ తల్లిదండ్రులకు ఇది ఒక పెద్ద సమస్యగా పరిణ మిస్తుందిట ఈ సమస్యను తీసుకొని సంపూర్ణ హాస్య రసభరిత చిత్రంగా నిర్మిస్తున్నారు

హైదరాబాద్ సారధి స్టూడియోలో మూడు నెలల్లో పూర్తయిన యీ చిత్రంలో పెళ్ళికాని అమ్మాయిలుగా జమున సూర్యకళ పద్మినీప్రియ దర్శిని పార్వతి కృష్ణవేణి నటిస్తున్నారు వరు లుగా జగ్గయ్య హరనాధరాజు చలం రామకృష్ణ పద్మనాభం నటిస్తున్నారు ఇంకా గుమ్మడి కాంతారావు వేణు మాధవ్ హేమలత రాజశ్రీ ప్రభృతులు నటిస్తున్నారు

అక్టోబరు 18 న విడుదల కాబోయే ఈ చిత్రా నికి నిర్మాత : పి గంగాధరరావు దర్శకుడు : పి ఎస్ రావు, సంగీతం : వేణు


నాగేశ్వరరావు

ద్విపాత్రాభినయం

దొంగరాముడు తోడికోడళ్ళు మాంగల్యబలం వెలుగునీడల్లాంటి విజ్ఞ ప్రశంసనీయ చిత్రాలు నిర్మించిన అన్నపూర్ణా పిక్చర్సువారు నిర్మిస్తున్న చిత్రంలో ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వర రావు ద్విపాత్రాభినయం చేస్తున్నారు ఆయన రెండు పాత్రలు ఒకే చిత్రంలో నిర్వహించటం ఇదే మొదటిసారి

వని లిళ్ళకుప్పైగా పూర్తయిన ఈ చిత్రంలో నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, పద్మనాభం, రమణా రెడ్డి, రాజసులోచన, ఇ. వి. సరోజ, పి. వరలక్ష్మి, సూర్యకాంతం, నూతన నటి శారద నటిస్తున్నారు. ఈ చిత్రంలో కె. వెంకటేశ్వరరావు, యస్. మురళి కృష్ణ అనే నూతనులను పరిచయం చేయ బోతున్నారు.

బెంగాలీకథ 'శా షిర్‌ఘర్' అనుసరణగా జరుగు తున్న ఈ చిత్రం సెట్ షూటింగ్ అక్టోబరు



కవితచిత్రవారి 'వాగ్దానం' లో నాగేశ్వరరావు

15 ప్రాంతానికి పూర్తి చేసుకొని ఔట్‌డోర్ షూటిం గుకు హైదరాబాద్‌కు వెళ్ళాలని నిర్మాతలు ప్రయ త్నిస్తున్నారు శ్రీ ఆదర్తి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి నిర్మాత డి మధుసూదనరావు ఛాయ సెల్వరాజ్ కళ జి వి సుబ్బారావు మాటలు కొరపాటి గంగాధరరావు పాటలు : శ్రీశ్రీ ఆరుద్ర దాశరధి కొసరాజు సంగీతం యస్ రాజేశ్వరరావు ★

11-10-61 సంచికలో

'భూతలస్వర్గం'

శ్రీమతి సావిత్రిగణేశన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రత్యేక పోటీలు

చరిత్రాత్మక నవలలపోటీ!

బహుమతి రు 350

సాంఘిక నవలలపోటీ!

బహుమతి రు 350

(వివరాలు 2-8-61 సంచికలో చూడండి)

★

దీపావళి కథలపోటీ

మొదటి బహుమతి రు 100

రెండవ బహుమతి రు 75

మూడవ బహుమతి రు 50

(వివరాలు 9-8-61 సంచికలో చూడండి)

★

వనితాలోకం

దీపావళి వ్యాసరచన పోటీ

విషయం

'వివాహం జూదమా?'

మొదటి బహుమతి రు 60

రెండవ బహుమతి రు 40

మూడవ బహుమతి రు 25

(వివరాలు 23-8-61 సంచికలో చూడండి)

తెలుసుకున్నాము కంఠంలో మా ఫేరింగ్సు లోనూ వుండే కొన్ని కండరముల సంకోచ వ్యాకోచ ములవల్ల ముద్ద యీసాఫెగస్‌లో ప్రవే శించేటప్పుడు, ఎపిగ్లాటిస్, గ్లాటిస్‌ను మూసి వేస్తుంది లేరింగ్సు పైకి లేస్తుంది ఆ స్థితిలో ఫేరింగ్సులో ఖాళీ ప్రదేశం అంతా మూసుకు పోతుంది ముద్ద క్రిందికి నెట్టబడుతుంది లేరిం గ్సులో శబ్దరజ్జువులు ఒక దానితో ఒకటి గట్టిగా అదుముకుని శ్వాసనాళంలోకిగాని ప్రవే శించడానికే వీలుండదు ముద్ద ఈ సాఫెగస్‌లోకి పోయేవరకూ శ్వాసం నిలచిపోతుంది టాన్సిల్ వెనుకవుండే మ్యూకస్‌మెంబ్రేను తడికలు అంగిలిలోకి పాగి, ఒక దానిని వకటి అతుక్కొని ముద్దన్న మళ్ళీ వెనక్కురానివ్వకుండా అటకాయిస్తవి ఆ సమయంలో, ఫేరింక్సు క్రిందిద్వారం వదులై తెరుచుకుంటుంది ఈసాఫెగస్ పై ద్వారం దగ్గర గుండ్రని కండపోగుతో యేర్పడిన ఉంగరం వంటి నిర్మితి వున్నది ఇటువంటి నిర్మితిని "స్ఫింక్టరు" (Sphincter) అంటారు ఇటువంటివి జీర్ణకోశంలో చాలా వున్నవి ఈ స్ఫింక్టరు సంకోచించినప్పుడు యీసాఫెగస్ ద్వారం మూసుకుపోతుంది వ్యాకోచించినప్పుడు తెరుచు కుంటుంది

ఈసాఫెగస్ ఫేరింగ్సు క్రింది ద్వారంవద్ద ఆరంభమై క్రిందికిపోయి డయాఫ్రమ అనే పోర్లించిన బూరెలమూకుడు అకారంగల కండ తంలోనుంచి చొచ్చుకుని క్రిందికిపోయి జీర్ణ కోశంలో మొదటి భాగమయిన, జఠరకోశంతో కలసిఉంటుంది కాండమును పైన వక్షభాగంగానూ, క్రింద ఉదరభాగంగానుడయాఫ్రము అనేకండరం విభజించివుంటుందని యిదివరకే తెలుసుకున్నాము ఈ సాఫెగస్, కండరములతో నిర్మింపబడిన గొట్టము కండరములు యిచ్ఛాధీనములు, అనిచ్ఛాధీనములు అని రెండు రకములని యిదివరకేతెలుసు కున్నాము ఈ సాఫెగస్ ప్రధాన ధర్మము, నోటిలో నుంచి ఆహారమును జఠరకోశంలోకి తీసుకు వెళ్ళడము ఇందుకు తగినట్లుగానే దీని నిర్మాణం యేర్పడివున్నది ఈ సాఫెగస్‌ను మూడు భాగము లుగా విభజించవచ్చును పై భాగములో కండరములు ఇచ్ఛాధీనములు క్రింద రెండుభాగములలో కండర ములు అనిచ్ఛాధీనములు అంటే పై భాగంలో కండ రములు సంకోచవ్యాకోచములు మన యిష్టానుసారం జరుగుతవి క్రింది భాగములలో అల్లాకాదు క్రింది భాగములో వున్న అనిచ్ఛాధీనకండరములు రెండు రకములయిన పొరలుగా యేర్పడివున్నవి బయట పొరలో కండరములు నిడుపుగా వుంటవి లోపల పొరలో కండరములు గుండ్రంగా వుంటవి ఈ పొరలపైన ఒక పీచు పదార్థంతో తయారయిన పొర వుంటుంది లోపలిప్రక్క మ్యూకస్ మెంబ్రేను కప్పి వుంటుంది ఈ మ్యూకస్ మెంబ్రేను జిగురు వంటి పదార్థమును స్యందిస్తుంది అందువల్ల

మనమూ-మనదేహస్థితి

(13-వ పేజీ తరువాయి)

ముద్ద రాపిడి లేకుండా క్రిందికి జారిపోతుంది ఈ జారిపోవడం మొదటిభాగంలో యిచ్ఛాధీనం గానే జరుగుతుంది కాని ఆ తర్వాత తరంగచలనం Peristatic Motion) వల్ల ముద్ద, నీరు, క్రిందికిపోతవి ఈ చలనంలో ముందు కండరముల్ని వ్యాకోచిస్తని తరవాత వాటిక్రింద కండరములువ్యాకో చించి యివి సంకోచించి ముద్ద క్రిందికి పోతుంది ఈ చలనం సాధారణంగా కంఠంనుండి ఆరంభమై మలాశయంవరకూ జరుగుతుంది కాని, కొన్ని విప రీతపరిస్థితులలో ఈ తరంగచలనం ఇందుకు వ్యతిరేకంగా కూడా జరుగుతుంది అప్పుడు వాంతి యేర్పడుతుంది

ఈ తరంగచలనంవల్ల, ఆహారం నోటినుండి ఫేరింగ్సులోకి, ఫేరింగ్సునుండి కడుపులోకి వెళ్తుంది ఈ సాఫెగస్ క్రింది భాగముల నిర్మితిని గురించీ అక్కడ ఏర్పడే వ్యాధి విశేషములను గురించీ తరవాత చర్చిస్తాను ప్రస్తుతం మ్రింగడం ఎల్లా జరుగు తుందో, ఏ యే కారణములవల్ల మ్రింగలేక పోతామో చర్చిద్దాము



నాలుక, దవడలు, ఫాసిస్ ఫేరింగ్సులోవున్న ఎన్నో కండరములు సంకోచవ్యాకోచములు యేక కాలంలో ఒక క్రమంలో జరిగితేనేగాని మ్రింగడం సాధ్యంకాదని పైన వ్రాసింది చదివితే తెలుస్తుంది

పై దవడగాని, క్రింది దవడగాని అపాయము, ఇన్‌ఫ్లమేషనులకు గురి అయి వాటియొక్కా, వాటి ననుసరించివున్న కండరములయొక్క చలనం కష్ట సాధ్యమైనప్పుడు మ్రింగడం బాధాకరమవుతుంది పుప్పిపళ్ళు, దంతమూలంలో ఏబ్సెస్‌లు (చీము బుగ్గలు), దవడలోనో, నాలుకలోనో యేర్పడ్డ కేన్స రూ, బాధ పెడుతూ నోటిని కదల నివ్వవు చెవులో కురుపులేస్తే పోటు యేర్పడి దవడ ఆడినప్పు డల్లా, బాధ కలిగి మ్రింగడం సాధ్యంకాదు

మ్రింగడం మొదటి దశలో చాలా కారణముల వల్ల ఆటంకమూ, బాధా ఏర్పడవచ్చు (1) ఫేరిం గ్సులో, 'పరాయి వస్తువులు'(Foreign bodies) అడ్డం పడవచ్చు చేప ముల్లు, గింజలు, చిన్న చిన్న పళ్ళు ఇటువంటివి టాన్సిలైటిస్, క్విన్సీ, ఫేరింగ్సు వెనక భాగంలో ఏబ్సెస్, ఇవన్నీ కంట నాళములను మూసి, మ్రింగడం బాధకలిగించేవే ఒక్కొ క్కప్పుడు ఉమ్మి మ్రింగడం కూడా కష్టమై పోతుంది డిఫ్తీరియాలో, ఆ క్రిమినుండి ఉత్పత్తిఅయిన విషపదార్థములవల్ల స్థానిక కండ రములు, శక్తిహీనములై మ్రింగడానికి అవసర మైన కండర చలనములు అసాధ్యములైపోతవి కంఠగతమైన దీర్ఘ క్షయవల్ల మ్రింగడం బాధా కరం కావచ్చును

లేరింగ్సులో శబ్దరజ్జువులలో క్షయ వ్యాధి యేర్పడ్డప్పుడు మ్రింగడం సాధ్యంకాక బాధ కలుగుతుంది గొంతుకలో కేన్సరు ఏర్పడుతున్న ప్పుడు, మ్రింగినప్పుడు మొదట్లో కొద్దిగా నొప్పి యేర్పడి వ్యాధి ముదిరినకొద్దీ క్రమంగా అధికం అవుతూ వస్తుంది ముఖ్యంగా యీసాఫెగస్‌లో కేన్సర్ యేర్పడ్డప్పుడు యీ విధంగా జరుగు తుంది చిన్న చిన్న చికిత్సలవల్ల నివారణకాక, మ్రింగినప్పుడు బాధ కలుగుతూ, ఆ బాధ క్రమంగా పెరుగుతూవుంటే వెంటనే అతి సమర్థుడైన కంఠవ్యాధి నిపుణుణ్ణి సంప్రదించడం చాలా అవసరం

మ్రింగడానికి అవసరములయిన కండర చల నములు వేగస్, గ్లాసోఫెరింజియల్ అనే శిరో నర ముల ద్వారా జరుగుతుందని యిదివరకే తెలుసు కున్నాము ఆ నరములనో, ఆ నరముల మూల కేంద్రములనో వ్యాధి గ్రస్తంచేసే రోగస్థితులలో యీ కండరములు పని చేయవు మెదడులో, మెడుల్లా ఆబ్లాంగేటా అనే భాగం సమీపంలో కణుతులు యేర్పడితే యీ స్థితి యేర్పడవచ్చును

ఈ కేంద్రములకు రక్తం సరఫరాచేసే ఆర్టెరీ లలో రక్తం క్రమంగా గడ్డకట్టి పోవచ్చును. ఈ స్థితి టైఫాయిడ్‌వంటి విషజ్వరములలోనూ వృద్ధాప్యంలోనూ తరుచు జరుగుతూ వుంటుంది హఠాత్తుగా మ్రింగడం సాధ్యం కాకుండాపోయి నప్పుడల్లా ఈ రక్త నాళములలో రక్తం గడ్డకట్టి కండరములు శక్తిహీనములయినవని శంకించడం మంచిది వెంటనే తగిన చికిత్సచేస్తే శాశ్వతమైన లోపములు లేకుండాపోవచ్చును ఇల్లా రక్త నాళములలో గడ్డకట్టడం రెండుమూడుసార్లు ఒకే మారు జరిగితే మరణమే సంభవించవచ్చును పోలి యోమైలైటిస్‌లో యీ స్థితి తరుచు ఏర్ప డుతూ వుంటుంది కొన్ని నరాశయ వ్యాధులలో కండరములు కృశించిపోతవి అవి శక్తిహీనములు అవుతవి అయితే యీ మార్పుక్రమంగా జరుగు తుంది రోగి చాలా అలసినప్పుడు ఈ లక్షణం ఎక్కువౌతుంది ప్రొద్దున భోజనం బాగా చేసే రోగి సాయంత్రం ద్రవాహారం కూడా మ్రింగ లేకపోవచ్చును ఆ స్థితిని అర్థం చేసుకోనివారు, వీరు మతిచెడ్డ వాళ్ళనీ, నాటకమాడుతున్నారనీ, అవహసించడం జరిగి, వారి జీవితమే బాధాకర మవుతుంది

ఒక్కొక్కప్పుడు ఫేరింగ్సు వెనుక గోడసాగి అక్కడ సంచీవంటి నిర్మితి యేర్పడి మ్రింగిన ఆహారం అందులోకిపోయి మ్రింగడం బాధాకరం కావచ్చును శస్త్ర చికిత్సవల్ల యీ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చును

(సశేషం)

మనమూ-మన రాష్ట్రం

(11-వ పేజీ తిరువాయి)

ఎంత ప్రజాస్వామ్య సిద్ధాంతాం ప్రకారం చేస్తున్నామనుకున్నా వర్గాలమధ్య రాజీగానే చివరకు అభ్యర్థుల నిర్ణయం జరుగుతుందన్న అనుమానం జనంలో పోలేదు కాకపోతే పరిశీలకులనుండి వచ్చిన సిఫార్సులను సరాసరి ఎన్నికల సంఘంముందుంచక, అల్లూరి, బ్రహ్మానందరెడ్డి, సత్యంరాజులచే ముందుగా వడపోత పోయించడంలో అర్థమేమిటి? మండల జిల్లా సంఘాలు ఏకగ్రీవంగాపంపే సిఫార్సులను ప్రదేశ్ ఎన్నికల సంఘం మార్చవచ్చు ప్రదేశ్ సంఘాలుపంపే ఏకగ్రీవమైన సిఫార్సులను కేంద్రపార్లమెంటరీబోర్డు మార్చవచ్చు కాగా ఏకగ్రీవతకు మాత్రం విలువేమి ఉన్నట్లు

ఏతావతా కేవలం ఆదర్శాలవల్ల పని జరగదని స్పష్టమవుతోంది పదేళ్ళ పదవులలో ఉన్నవారు తిరిగి అభ్యర్థిత్వంకోరరాదన్న సంప్రదాయం ఏర్పడ లేదు పోనీ ఇప్పటి ఎం ఎల్ ఏ లలో మూడో వంతైనా తప్పుకోవాలంటే, 250 మంది కాంగ్రెస్ ఎం ఎల్ ఏ లలోనూ 200 మంది మళ్ళీ దరఖాస్తు వేశారు వయోవృద్ధులైనా తప్పుకొంటారేమోనంటే అదీ జరగలేదు ప్రజా దరణ ఉన్న అభ్యర్థులందరికీ, కాంగ్రెస్ టిక్కెట్లు దొరకుతాయా అంటే అదీ నమ్మకంలేదు చివరకు, పాతవారిలో చాలామంది ఎంచుకోబడటం పార్టీలో వర్గ ప్రాబల్యంగలవారు డబ్బు పలుకుబడి గలవారు ఏదోవిధంగా చోటుచేసుకోడం తప్పదు ఇప్పుడు జరిగిన ఈ హంగామా మినహాయిస్తే అసలు కథలో తేడా యేమీ ఉండబోదు.

* * *

కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీ కర్మార్కర్ ఈమధ్య హైదరాబాదులో జరిగిన కేంద్ర ఆరోగ్యమండలి సమావేశంలో మాట్లాడుతూ, ఆహార పదార్థాల కల్తీ నిరోధానికి రాష్ట్రప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు కేంద్ర మంత్రులు, నాయకులు ఇలాంటి హెచ్చరికలు పదే పదే చేస్తున్నా, కల్తీల నిరోధానికి తగిన చట్టాలు, సిబ్బంది ఉన్నా ఆదేదో వర్తకుల జన్మ హక్కులా, యథేచ్ఛగా కల్తీ వ్యాపారం సాగి పోతోంది అంటే, లోపం ఎక్కడుందో ఎవరికి అంతు బట్టినట్లులేదు ఒకవేళ అంతు పట్టినా పట్టించుకుంటున్నట్లులేదు

మనిషి ఆరోగ్యంగా ఉండటానికేగాదు, బ్రతక డానికి అవసరమైన బియ్యం, నెయ్యి, పాలు, పప్పు వగైరా సకల ఆహారపదార్థాలు కల్తీయే గదా దీన్ని కలియుగం అనేకంటే కల్తీయుగం అనడంమేలు ఆమధ్య ఒక అధికారి ఈ కల్తీని గురించి ఒక చక్కని ఉదాహరణ ఇచ్చారు 1957 లో దేశంలో ఒక చోటినుంచి ఒక చోటికి 17 కోట్ల 70 లక్షల మణుగుల ఆహార పదార్థాలు రవాణా అయ్యాయట అందులో మాటికి అధమం మూడు వంతులు రాళ్ళు, రప్ప మొదలైన కల్తీ సరుకు (100 బియ్యపు గింజలలో మూడు మట్టిగెడ్డలుండటం ఆశ్చర్యంకాదుగదా) ఉందని అంచనావేస్తే, ఈ కల్తీసరుకు 53 లక్షల మణు గులు తేలింది ఈ 50 లక్షల మణుగులు—రాళ్ళు రప్పా—రవాణా చేయడానికి 21200 వాగన్లు కావలసివచ్చింది" అన్నారాయన అసలే వాగన్లు దొరక్క అవస్థపడుతూన్న రోజుల్లో కేవలం మట్టిపెళ్లలు రాళ్ళు మోయడానికి అవి ఎలా దుర్విని యోగమైపోతున్నవో దీన్ని బట్టి తెలుస్తుంది

అగ్‌మార్కు, గ్రేడింగ్ వగైరా వచ్చినా, జనం కల్తీ సరుకునే ఎందుకు వాడాలి ? అన్న ప్రశ్న రావచ్చు కల్తీ సరుకు కమ్మగా ఉంటుందని కాదు ఏది కల్తీయో ఏది కాదో సరిగా తెలుసుకో లేక వర్తకులమాటనమ్మి మోసపోవడం రెండు, కల్తీలేని సరకును ఖరీ దెక్కువపెట్టి కొనుక్కో గల తాహతు లేకపోవడం ముఖ్య కారణాలు ఉదా హరణకు, మంచి నెయ్యి వీసె రు 12 లు నెయ్యిలా కన్పించే నెయ్యి రు 6 లు కాగా సగం కలిసి వస్తుందని మధ్య తరగతి జనం రెండో తరగతి సరకు కొనుక్కోడం సహజం

పోతే, కల్తీ జరక్కుండా ప్రభుత్వం నిరోధించ లేదా అంటే లేకేం కావలసినంత అధికారంఉంది తగిన చట్టాలున్నవి కాని ఎందుకో వర్తకులకు నచ్చచెప్పి, వాళ్ళ మంచితనంతో కల్తీ వ్యాపారం నిరోధించాలని ఉద్దేశమైనట్లు కన్పిస్తోంది ఇటీ వల మన రాష్ట్ర వైద్యశాఖ డైరక్టర్ మేజర్ రావు విజయవాడలో ఔషధ విక్రేతల మహాసభలో మాట్లాడుతూ "మందులను కల్తీ చేయవద్దు కల్తీ మందులు అమ్మవద్దు లాభాలు తగ్గించు కొని, చౌక ధరలకు మందులు అమ్ముతూ ఐచ్ఛికంగా కంట్రోలు అమలు జరపండి" అని ఒక ధర్మోపన్యాసం చేశారు కల్తీ వ్యాపార నిరోధంపట్ల అధికారులెలాంటి వైఖరి అవలంబిస్తున్నారో తెలుసుకోడానికి ఇంతకన్నా ఏం కావాలి

ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే, కేవలం మందులేగాదు, సరైన ఆహార పదార్థాలు అవసరమని అందరూ గుర్తించాలి అటువంటిఆహార పదార్థాలు సప్లై అయ్యేట్లు చూడటం ప్రభుత్వ విధి ఏదో విధంగా నాలుగు డబ్బులు చేసుకుందా మనుకొనే, వర్తకులలో నిజాయితీ, మంచితనం ఆశిం చడం పట్టి భ్రమ చట్టాన్ని అమలు జరపడానికి నియోగింపబడిన అధికార్లలో అవినీతి అశ్రద్ధ లేకుండా చూస్తే, కల్తీ వ్యాపారం చాలామటుకు అరికట్టవచ్చు ఇప్పుడీ బాధ్యత మునిసిపాలిటీలలో హెల్తు ఇన్‌స్పెక్టరులపై ఉంది శ్రీ కర్మార్కర్ సూచించినట్లు, ఈ బాధ్యత వీరినుండి తప్పించి, ప్రభుత్వానికి చెందిన అధికార్లకు అప్పగించాలి. అడపా దడపా ఏ నెయ్యింటికో ఒక్క కేసో పట్టు కుని శిక్ష పడేట్లుచూస్తే చాలదు అదొక అనారోగ్య వ్యతిరేకోద్యమంలా సాగాలి కల్తీ వ్యాపరస్థులకు ఇప్పుడు విధిస్తున్న జరిమానాలు, శిక్షలు చాలా తక్కువగా ఉంటున్నవి చట్టాన్ని సవరించి, జన్మ జన్మలా జ్ఞాపకంఉండే శిక్షలు పడేట్లు, కల్తీఅంటే ఘోరమైన నేరం చేయడమేనన్నభయం పుట్టేట్లు చేయాలి అంతేగాదు ఒకటి రెండుసార్లు శిక్షపడిన వర్తకుడికి, మళ్ళీ వ్యాపారం చేయడానికి లైసెన్సు ఇవ్వకుండా, శాశ్వతంగా ఆంక్ష విధించాలి ఇంత శ్రద్ధచూపితేగాని ప్రభుత్వం తన కనీస ధర్మాన్ని నిర్వర్తించినట్లుకాదు

ఐతే ఇది పూర్తిగా ప్రభుత్వ చర్యలవల్లనే తీరే సమస్యకాదు కల్తీ వ్యాపారిని, దొంగగా, సంఘానికి చీడపురుగులా, పరిగణించేట్లు ప్రజల దృక్పథంలో కూడా మార్పు రావాలి చట్టమూ, సంఘం ఈ రెండూ ఏకమైతేగాని, ఆహార పదా ర్థాల కల్తీ వ్యాపారం అంతంకాదు ★

హరివంశం

(15-వ పేజీ తిరువాయి)

శ్రీకృష్ణదేవునిమీద, బలరామదేవునిమీద, యాదవ కుమారులమీద తారాడినవి

"వాచాల ! వీరు యాదవులు కదా ! వసు దేవుని బిడ్డలు కదా ! వీరు సంవత్సరము బ్రహ్మ చర్యముతో, శ్రద్ధతో, తపస్సుతో ఆచార్య సాందీ పని శుశ్రూషించినారా !"

"ఆచార్య ! శుశ్రూషించినారా !"

"సాంద్రక ! వారు అధికారులు నీవు అనధి కారివి నీవు శుశ్రూష చేయవలయును వారు అక్కర్లేదు"

"వాచాల ! వారు ఎందుకు శుశ్రూష చేయ నక్కరలేదు క్షత్రియులు కాదు కనకనా ! అడ విలో పల్లవులతో పెరిగినారు కనుకనా ! మధురాధి పతిని, కంస మహారాజును హతం చేసినారు కను కనా! ఆచార్య సాందీపనిని పృచ్ఛచేయుము"

సాందీపనికి వారి అహంకారమునకు కోపము వచ్చినదో ! జాలి కల్గినదో ! ఆయన శ్రీకృష్ణ దేవుని చూచినాడు శ్రీకృష్ణదేవుడు మందహాసము చేసినాడు సాందీపనియు మందహాసము చేసినాడు

"చూడు సాంద్రక ! ఇది ఆచారము శిష్యుడు కాగోరువాడు, విద్యను అభ్యసించువలయువాడు అట్లు సంవత్సరము శుశ్రూష చేయవలయును మరి వీరందువా ! వీరు అట్టి ఒక్క సంవత్స రము గర్గునియొద్ద శుశ్రూష చేసినారు నీవు ఏ ఋషిని అట్లు శుశ్రూష చేసితివి. పూర్వము బ్రహ్మనిష్ఠులు, బ్రహ్మపరులును గూడ అట్లు లనే చేసెడివారు ఇందునుగురించి వేదముల యందు బహు ఉదాహరణము లున్నవి, ఒకప్పుడు భారద్వాజుడైన సుకేశుడు, శైబ్యుడైన సత్య కాముడు, గర్గ వంశజుడైన సౌర్యాయణి, అశ్వ లాయనుడైన కౌసల్యుడు, విదర్భదేశవాసి భార్గవుడు కాత్యాయనుడైన కబంధి పిప్పిలాదుని దగ్గరకు విద్యకోసము పోయినారు ఆ పిప్పిలాదు డేమని నాడు "భూయ ఏవ తపసా బ్రహ్మచర్యేణ శ్రద్ధయా సంవత్సరం సంవత్సథ" అనినాడు మరి వారు సామాన్యులా ! బ్రహ్మపరులు బ్రహ్మ నిష్ఠులు బ్రహ్మాన్వేషణులై పిప్పిలాదుని సమి త్పాణులై సమీపించినారు మరి నీవు "మీరు పిప్పిలాదులా ! నేను బ్రహ్మవరుడను, బ్రహ్మ నిష్ఠుడను అవుదునా" అందువు అందుకే ఒక్క సంవత్సరము శుశ్రూష చేయమన్నాను లేదో ఎవరి వద్దనైనా శుశ్రూష చేసినచో చెప్పమన్నాను"

"వాచాల! మనము ఇప్పుడు ఏమి చెప్పవలెను"

[—సశేషం]

పరాజిత

(9–వ పేజీ తరువాయి)

తీరని వ్యథ తప్ప కోపం తెచ్చుకోకు ఆత్మహత్య చేసుకోటానికి ప్రయత్నించు

ఈ సందర్భంలోనే మరొక విషయం ముచ్చటించక తప్పదు విశ్వం నా క్లాసుమేటు బాగా డబ్బూ దస్కం ఉన్నవాడు నేనంటే ప్రాణాలు పెడతాడు అతన్ని ప్రేమించాను నాకున్న కోరికలు అతనివల్ల సఫలమౌతాయనే నమ్మకం నాకుంది పెద్దవాళ్ళు మా పెళ్ళికి ఒప్పుకోక పోయినా అతన్ని నేను పెళ్ళిచేసుకోడం తథ్యం ఈ ఉత్తరం చదివిం తర్వాత నాతో తప్పులేదని నువ్వు అంటావ్ నీ మనస్సుకి కష్టం కలిగిస్తే క్షంతవ్యురాలిని మళ్ళీ మనపెళ్ళి ప్రసక్తి మన మధ్య రాకూడదని ఆశిస్తా

—పార్వతి"

ఉత్తరం చదివిం తర్వాత కాసేపు పిచ్చివాణ్ణిగా తయారయాడు పార్వతిని చంపేద్దామన్నంత కోపం వచ్చింది పార్వతి నాముందుంటే నిజంగా అంతపనీ జరిగిపోయేదేమో! చెప్పలేను. కాని—కాస్త స్థిమితంగా ఆలోచించినమీదట ఇదంతా నా అజ్ఞానమే అవుతుం దనిపించింది అసలు మరి—పార్వతిని దండించటానికి నా కెవరిచ్చారు అధికారం ?

పార్వతిమీద విపరీతమైన జాలి పుట్టుకొచ్చింది. పిచ్చిపిల్ల ! ఈ విషయాలన్నీ నాముందు చెప్పటానికి భయపడి ఉత్తరంద్వారా చెప్పుకుంది. పార్వతి నన్ను కాదన్నందుకు చింతించలేదు పార్వతి అన్నట్టు మా పెళ్ళి జరిగితే సుఖం ఉండదు జీవితాంతం ఆమెను ఏడిపించాల్సి ఉంటుంది అటువంటప్పుడు మా పెళ్ళి జరక్కపోడమే మంచిది. పార్వతి దూరం ఆలోచించింది

మనసారా పార్వతిని అభినందించాను ఏవతి అభిరుచులు వాళ్ళ యిలా పెళ్ళికాకముందే వెళ్ళడించుకొంటే ఇద్దరికీ శ్రేయస్కరమవుతుంది. మంచిపని చేసింది పార్వతి

ఇంటి కొచ్చేసింతర్వాత పార్వతికి ఉత్తరం వ్రాశాను నువ్వు నీ యిష్టప్రకారమే పెళ్ళి చేసుకో మనీ, అంత నిర్మొగమాటంగా నీ కోరికలు వెళ్ళడించుకున్నందుకు అభినందిస్తున్నాననీ వ్రాశాను ఈ ఉత్తరం చూచి ఎంత మురిసిపోతుందో పార్వతి

అమ్మా నాన్నా వచ్చారు వస్తూ రావడంతోనే పార్వతిమీద విరుచుకుపడ్డారు

"ఎంత యిద్దైతే మాత్రం మరీ అంత ఆరిందాలాగా పదిమందిలో రావుని చేసుకోను, నాకు యిష్టంలేదు అంటుంది" అన్నారు నాన్న

"అలా అని పూరుకొంటే వర్వాలేదు ఎవత్తో విశ్వంట, వాడ్నితప్ప మరొకణ్ణి చేసుకోదట—హవ్వ—ఒక పెళ్ళికాని ఆడపిల్ల అనవలసిన మాటలేనా యివి ! ఇంత గారాం నేర్పినందుకు వాడ్నే అనాలి రామరామ సిగ్గూ బిడియం లేకుండా అనేసిందిగదా, అలాంటిది మనవాళ్ళు చేసుకొని మాత్రం ఏం సుఖంలే" అమ్మ వంత పాడింది.

"అపిల్ల చేసుకోపోతే ఏది శిఖా పెళ్ళి కాదా ఏమిటి ? ఆ పిల్లొక్కర్తేనా లోకంలో ?"

ఇలా సాగుతుంది పార్వతిమీద వర్ష పీళ్ళవలు పార్వతిని అర్థంచేసుకోలేదు నేను కలుగజేసు కున్నాను.

"నాన్నా ! పార్వతి నేమీ అనకండి నిజం చెప్పింది అందుకు సంతోషించాలి"

"పక్షపాతీ— నిర్వాహకం ! ఎల్లాగయితేనేం పెవక తొక్కుతుందిగదాని ఆపిల్ల మిడిసిపాటు చూస్తే ఎంతవరకు సాగుతుందో నేనూ చూస్తా !" నాన్నకి కోపం వచ్చింది

"అసలు మా అన్నయ్యకి కోపం రాదు వచ్చిం దంటే ఒకపట్టాన పోదు ఇదిగాని ఆ విశ్వంగాణ్ణి చేసుకుందంటే ఇహ దాని తిప్పలు దేవుడెరుగు ఆస్తిలో చిల్లిగవ్వ దక్కనివ్వడు అన్నయ్య పైగా యింటిగడప తొక్కడానిక్కూడా నోచుకోదు" అంది అమ్మ

"ఆఁ ... ఆ రాతేదో దేవుడు ఆ పిల్లకి రాసి పెట్టాడు నాకంతా తెలుసు" అన్నారు నాన్న

నా మాటకి విలువ యివ్వరు అసలు వినిపించు కోరు నేనెంత చెప్పినా వృథాయే ఈ పెద్ద వాళ్ళ మూర్ఖానికి పార్వతి మనసు గాయపడి ఉండవచ్చు

—ఇది జరిగిన సంవత్సరానికి పార్వతి విశ్వాన్ని దైవ సాన్నిధ్యాన పెళ్ళిచేసుకుంది అందర్నీ ఎదురాడి చేసుకుంది పార్వతి దేనికైనా తెగించిం దన్నారు మావయ్య ఆమె పెళ్ళినాడే అన్నాడుట 'నీకూ నాకూ ఏట్టి సంబంధమూ ఉండదు ఇకనుంచి నువ్వు నా కూతురు కావనుకుంటాను నీకు తండ్రి లేడనేమాట గుర్తుంచుకో'—అని ఏది ఏమైనా పార్వతి విశ్వాన్ని పెళ్ళిచేసుకుంది

పార్వతిని అందరూ దూషించారు అన్నీ విడిచే సిన ఆడదన్నారు ఇందరి మనస్సులు కష్టపెట్టిన పార్వతి ఏం సుఖపడుతుంది ?—కాని నేను ఆమెను మనసారా అభినందించాను ఎవరేమన్నా తన భావి సుఖాన్ని, తన కోరికలను చంపుకోలేక పోయింది పార్వతి

ఈ మధ్యకాలంతో నా గురించి చెప్పుకోవాలంటే యిది చాలు రాజ్యంతో పెళ్ళయింది సంసారం సాఫీగా సాగిపోతోంది ఆఫీసు వ్యవహారాల్లో వలుకు బడి సంపాయించుకున్నాను నియమాన్ని అనుస రించి అన్ని మెట్లూ పాసయ్యాను అందరిచేతా అవుననిపించుకొన్నాను

కాని మావయ్య పరిస్థితి విడ్డూరంగా తయా రయింది ఆయనకు ఆత్మాభిమానం ప్రాణం లాటిది ఇంతకుముందు పదిమందిలో చెప్పాలను కున్నాడు నేనే పార్వతికి తగిన భర్తననీ, నాతో ఆమె పెళ్ళి జరగడం ఖాయమనీ ఇప్పు డిదంతా తారుమారయింది పరాయికులంవాణ్ణి చేసుకుని ఆయన పరువు కాస్తా గంగపాలుచేసింది పార్వతి పార్వతి పెళ్ళినాడుగూడా అన్నాడుట; 'రావుని నేకోనన్నావ్ అలాగే కానివ్వు కాని పరాయికులం వాడితో నీ పెళ్ళి సహించను నీకు కావాలిస్తే అతనికంటే ఘనుణ్ణి మన కులంలోనే మరొక డితో నీ పెళ్ళి చేయిస్తా ! నన్ను అవమానపరచకు పార్వతీ' — అని అయినా పార్వతి వినలేదు మావయ్య ఆత్మాభిమానం దెబ్బతింది కోపంతో పలికిపోయాడు "ఏ చేతుతో నిన్ను గారాంగా పెంచానో ఆ చేతులే నిన్నిప్పుడు వెళ్ళిపొమ్మం టున్నాయ్ తిరిగి యీ యింట్లో నీకు స్థానం ఉండదు పార్వతీ" అని కన్నీళ్ళతోనే కసురుకున్నాడు ఈ తిరస్కరణ పార్వతికి చీమకుట్టినట్టయినా లేదు

అత్తయ్య యీ తండ్రీ కూతుళ్ళ సంఘర్ష ణలో మానసికంగా కుమిలిపోయింది పార్వతి అత్తవారింటికి వెళ్ళిపోయింతర్వాత మంచం పట్టింది అంత గారాంగా పెరిగిన పార్వతి అన్యాయం చేస్తుందనుకోలేదు

పార్వతి పెళ్ళి జరిగి సంవత్సరం గ్రుడున తిరి గిందో లేదో అత్తయ్య బెంగతోనే కన్నుమూసింది దీంతో మావయ్య తారుమారయ్యాడు పార్వతి మీద కోపం రెట్టింపయింది ఎవరైనా పొరపాటున పార్వతివిషయం ఎత్తితే వాళ్ళను తంపేద్దా మన్నంత కోపం ముంచుకొచ్చేది మావయ్య వెన్న లాంటి హృదయం బండరాయిగా మారిపోయింది

* * *

—పార్వతిగురించి యింతగా చెప్పినందుకు ఓ కారణముంది పార్వతంటే నాకు ఒకవిధమైన గౌరవభావం ఉండేది, ఇప్పటివరకూ కాని ఆ గౌరవం కాస్తా ఆమె చేసిన నీచంతో తుడుచుకు పోయింది కోపం పట్టలేక ఏమేమో అనేశాను నన్ను నేనే మరిచిపోయాను ఆమె కథ విన్న తరు వాత అనిపించింది నాలాటి మూర్ఖుడూ, నీచుడూ మరొకడు ఉండడని అంతా అయిపోయిం తర్వాత ఏమనుకుంటే ఏం లాభం ? పార్వతికి ఘోరమైన అపకారం జరిగింది

* * *

ప్రమోషన్‌తో మావూరికి దూరంగా బదిలీ అయ్యాను శ్రీమతితోపాటు ఆవూరెళ్ళాను పనిలో చేరాను మొదటిరోజుల్లో అంతా ఏదో కొత్తనిపించిందిగాని తర్వాత అలవాటయి పోయాను ఎవరూ తెలియని వూళ్ళో, అందునా మా ఆఫీసులో తెలిసిన సుందరం కలిశాడు సుందరం నాకు బాల్యమిత్రుడు, సహపాఠి ఎన్నాళ్ళో అయింది ఇద్దరమూ విడిపోయి సుంద రమే నా కొత్తదనాన్ని చాలావరకు పోగొట్టాడు ఇద్దరం ఆఫీసయింతర్వాత కలిసి తిరుగుతూండే వాళ్ళం

సుందరంగురించి అంతా చాటుగా చెప్పుకునే ఒక కథ ప్రచారంలో వుంది నాకై నేను నోరు విప్పుకుని యిది నిజమా అని అడగలేదు ఆ కథ టూకీగా యిది సుందరం భార్య పురిటికి పుట్టింటికి వెళ్ళిందట ఆమెను పుట్టింటిదగ్గర దిగబెట్టి వచ్చేప్పుడు ఒకమ్మాయిని వెంటబెట్టు కొచ్చాడుట అందరూ ఆశ్చర్యపోయారు ఎవ రామె అని అడిగారు సుందరం కథలాటిది చెప్పాడు ఎవరో అభాగిని ! ఆత్మహత్యకు పూను కుంటే కూడదని నచ్చచెప్పి తీసుకొచ్చాను ఇదంతా అతను కల్పించి చెప్పినదేనని అంటారు వచ్చి నావిడ నిండు గర్భిణితో వచ్చింది వీడింటికి వచ్చింతర్వాత పిల్లవాడు పుట్టాడు ఇంకా ఆ అమ్మా యిని పంపెయ్యకుండా నా దగ్గిరే ఉండిపొమ్మని

పరాజిత

ఆశ్రయ మిచ్చాడంటే—ఆమె వీడికి బాగా తెలుసు నని, వీడికి పెళ్ళిగాకపూర్వమే ఆమెతో సమ్బంధ ముందని, కట్టుకున్న భార్యకి తెలిస్తే రసాభాస అవుతుందని ఆమెని యిన్నాళ్ళు ఎక్కడో దాచాడనీ ఇప్పుడేమో వాడి ప్రియురాలు బలవంతంచేస్తే యింటికి తీసుకురాక తప్పలేదనీ, పుట్టినవాడ వీడి సుపుత్రుడేననీ—ఇంకా ఎన్నెన్నో ప్రచారంలో ఉన్నాయి అవన్నీ కప్పిపెట్టుకోటానికి ఆమె అభా గిని అంటూ కథ చెబుతున్నాడని అంటారు నేనే యివన్నీ నమ్మినా నమ్మకపోయినా, సుందరాన్ని యీ విషయం ఎప్పుడూ అడగలేదు ఇకముందు కూడా అడిగివుండేవాడ్ని కానేమో! కాని—

ఒకరోజు సుందరం భార్య పుట్టింటినుంచి హఠాత్తుగా వచ్చేసింది సుందరం విషయం ఆమె కెవరో చెప్పారుట వచ్చీ రావటంతోనే యింట్లో ఉన్నామెని నువ్వెవ్వరవని అడిగిందిట ఆమె చెప్పింది భర్తని అడిగింది వాడూ చెప్పాడు అందరికీ చెప్పినట్టుగా జరిగిందేదో జరిగింది వెంటనే ఆ అమ్మాయిని పంపెయ్యమని అడిగిందిట ఈ పరిస్థితిలో ఆమెను పంపటం భావ్యం కాదని సమా ధానమిచ్చాడుట ఆమె ఏడిచింది ప్రాధేయ పడింది సుందరం వినలేదు—సుందరం భార్య వచ్చినావిడ వచ్చినట్టుగానే తిరిగి పుట్టింటికి వెళ్ళి పోయింది'

ఈ విషయాలన్నీ ఆఫీసులో మార్మోగి పోయాయి సుందరం ఆరోజు సెలవుపెట్టాడు. వాడు గనుక ఆఫీసుకొచ్చివుంటే నిలబెట్టి అన్నీ అడిగేసేవాడ్ని నాకు వాడిమీద విపరీతమైన కోపం వచ్చింది పరాయిపిల్లతో కులుకుతూ కట్టుకున్నామెకి అన్యాయం చెయ్యడం, ఆమె కన్నీళ్ళతో పుట్టింటికి పోవడం నాకు సహించ రానివైపోయాయి ఇన్నాళ్ళూ నాకెందుకు లెమ్మ న్నట్టు ఉపేక్షించాను ఇంక లాభంలేదు కాయ కత్తులా వాడికి నచ్చచెప్పాలి

ఈ నిశ్చయంతోనే వాడింటికి వెళ్ళాను తలుపు వేసిఉంది గుమ్మందగ్గర నిలబడి తలుపు తట్టాను. తలుపు తెరుచుకుంది నా కళ్ళని నేను నమ్ముకోలేక పోయాను

పార్వతి నా ఎదుట నిలబడింది!

విభ్రమ్ముడనయ్యాను నోట మాట లేదు అలాగే నిలబడ్డాను నిలువెల్లా కంపించిపోతున్నాను విప రీతమైన కోపం నాలో విజృంభించింది

"నువ్వా?" పార్వతి షాకు తిన్నట్టయింది

"లోపలికి రా బావా!" ఆహ్వానించింది అప్ర యత్నంగానే ఆమెని అనుసరించాను లోన ఉయ్యాల్లో పసిపిల్లాడు జాలిగా ఆడుకుంటు న్నాడు

"ఈ వూరు ఆఫీసుకి ట్రాన్స్ఫరయ్యావా?" పార్వతి అడిగింది

నన్ను ఆమె పరామర్శించటం బొత్తిగా యిష్టం లేదు నేను వచ్చినపని గుర్తుకొచ్చింది కోపం రెట్టింపయింది పరిసరాలు మర్చిపోయాను

"పార్వతీ!" బిగ్గరగా, కోపంగా అరిచాను.

"నీకిది తగునా ? ఒక సచ్చటి సంసారంలో నిప్పులు పోయటానికి నీచేతు లెట్లాడాయి ? నీ మన సెలా వప్పుకుంది ? ఛీ—నువ్వూ ఒక మనిషివేనా ?
"బా . వా ?"
"ఆ పేరుతో పిలవకు నన్ను అయినవాళ్లందరికీ అన్యాయం చేసింది చాలక, పరాయివాళ్లకి గూడా అన్యాయం చేద్దా మనుకుంటున్నావ్ నీవల్లే అత్తయ్య కన్నుమూసింది నీవల్లే మావయ్య మంచం పట్టాడు కళకళలాడే యిల్లు నీవల్ల నాశనమయింది ఇది చాలలేదా నీకు ? నీ భర్తను మోసగించి సుందరాన్ని వల్లోవేసుకున్నావ్ ఈ యింటి యిల్లాల్ని వెళ్లగొట్టించావ్ ఇది నీకు న్యాయమా ?"
ఆమె ఏడిచింది !
"చాలు పైగా యీ ఏడుపొకటి పెద్ద మేడా, చిన్న కారూ, అందమైన భర్త కావాలనుకున్న దానివి, ఎవరేమనుకున్నా లెక్కచెయ్యకుండా ప్రేమించి పెళ్లిచేసుకున్నదానివి—నీకూ యీ విపరీతబుద్ధు లేవిటి ? పాపం విశ్వం ఎంత కుమిలి పోతున్నాడోగదా ! ఏం—అతని ఆస్తిపాస్తులు చేదని పించాయా ? అతనిమీద మోజు తీరిపోయిందా ? సిగ్గు లేదూ ఇలా ఎందరి కాపురాలు పాడు చేద్దా మనుకుంటున్నావ్ ?"
"బావా ! నన్నర్థం చేసుకో బావా !"
"బాగా అర్థమయ్యావ్ ఆత్మహత్య చేసుకోబోయేవుటగా అంత కొంప మునిగే సమస్య నీకేముంది ? ఎందుకీ అభూతకల్పన ? ఎందుకీ నటన? ఇలా బ్రతికేదానికంటే దేన్లోనైనా పడి చావ రాదూ ! పీడ విరగడైపోతుంది ఛీ " ఆమె ముఖాన్ని చేతుల్లో దాచుకుని కుళ్లి కుళ్లి ఏడిచింది
"వెళ్లిపో తక్షణం వెళ్లిపో తిరిగి నాకు యీ యింటో కనిపిస్తే నేను మనిషిగా, మంచిగా చెప్పలేను నీ తుది ఘడియలు నా చేతుల్లో ఉంటాయి నన్ను రాక్షసుడ్నిగా చూస్తావ్ పార్వతీ—వెళ్లిపో" గట్టిగా అరిచాను వెనుతిరిగాను వెళ్లిపోటానికి
"బావా !" ఆత్రంగా పిలిచింది పార్వతి వంటి శావ కెవ్వుమన్నాడు ఏమీ పట్టించుకోకుండా యింటి కెళ్లిపోయాను
ఇలాంటి పరిస్థితిని నేను కల్లో గూడా వూహించలేకపోయాను
పార్వతి పెళ్లయిందంటే సంతోషించాను ఆమె తనకు తగిన వరుడ్ని ప్రేమించి పెళ్లిచేసుకుందంటే అభినందించాను కాని ఇంత పాడువని చేస్తుందని అనుకోలేకపోయాను
సుందరం యింట్లో పార్వతి తప్ప మరొకళ్లు ఎవరున్నా నాకింత రోషం పుట్టుకొచ్చేదికాదు ఆమెకు నచ్చచెప్పి, ఇది తగదని హెచ్చరించి వచ్చేసేవాడ్ని కాని—ఆ యింట్లో పార్వతే ప్రత్యక్షమయింది ఎవరివల్ల మా కుటుంబం యావత్తూ శోకం చెందుతుందో ఆ పార్వతే కనుపించింది ఆమె పీక నులిమేద్దా మనుకొని వూరుకున్నాను బ్రతికి పోయింది పార్వతి !
రాత్రంతా కలతనిదురతో గడిపాను రాజ్యం నా స్థితిని గమనించి నన్ను గుచ్చి గుచ్చి ప్రశ్నించింది చెప్పలేదు ఏమని చెప్పగలను ? మా పార్వతి యిలాంటి పాడువని చేసింది రాజీ అని చెప్పుకోనా ? ఆత్మాభిమానం అందుకు అడ్డుపడింది.—ఏదో సాకుచెప్పి ఆమెని మరిపించాను కాని నా మనసు కేమని చెప్పి వూరడించను ?
ఆ తర్వాతరోజు నాకు తెలిసింది పార్వతి వెళ్లిపోయింది—కాదు—పారిపోయింది
ఇంతటితో పార్వతి కథ మాసిపోతుందనుకున్నాను ఫలానా పార్వతి నాకు చుట్టమని లోకానికి తెలియదు బహుశా సుందరానిక్కూడా నాగురించి చెప్పివుండదు పార్వతి చెపితే, పిచ్చిగా తిరుగుతున్న సుందరం నన్ను నిగ్గదీసి అడగడా ? ఇదే చాలు నాకు కాని—
—సరిగ్గా మూడురోజుల తర్వాత ఆఫీసు అడ్రసుకి నాకో కవరొచ్చింది ఎవర్ని మరిచిపోవాలని నిశ్చయించుకున్నానో సాక్షాత్తూ ఆ పార్వతే వ్రాసింది జీవితాంతం మరిచిపోలేని బాధని ప్రసాదించింది ఇంతకంటె శిక్ష నాకేమి ఉంటుంది ?
"బావా !
నువ్వు వెళ్లిపొమ్మని కసిరికొట్టావు పోతున్నాను ఇప్పటికే మీకందరికీ చాలా దూరంలో ఉన్నాను వేగంగా పరుగెడుతూన్న రైల్లో ఈ ఉత్తరం వ్రాస్తున్నా పూర్తిగా చదువు బావా ! నన్ను క్షమించినా, క్షమించకపోయినా విచారించను కాని నీలాటి న్యాయమూర్తులను న్యాయం చెప్పమని అర్థిస్తున్నా కాదనకు
మేడలూ, కారూ, అందమైన భర్తతో షికార్లు కావాలన్నాను అందికే నిన్ను కాదన్నాను కాని సుఖం మేడలూ మిద్దెల్లో లేదు బావా ! నిజం
అయినవాళ్లందరి మనసులూ కష్టపెట్టి విశ్వాన్ని చేసుకున్నాను కొన్నాళ్లు ఏవో మధుర స్వప్నాల్లో ఆడుకున్నాను మనవాళ్లందర్నీ మరిచిపోయాను విశ్వం నా ఆదర్శానికి అభినందించాడు నీవిటో పొగిడేశాడు పొంగిపోయాను గర్వించాను గూడా ! బావా ! ఎండమావి మన కెప్పుడూ మధ్య పరుస్తూనే ఉంటుంది ఇది నాపట్ల నిజమయింది పెళ్లయిన సంవత్సరం పాటు సుఖమనుభవించానో గాని— అక్కడ్నుంచి యమయాతన మొదలైంది
ఆయనకు క్లబ్బు లెక్కువయ్యాయి రాత్రిళ్లు బాగా ఆలస్యంగా యింటి కొచ్చేవాడు చీటికీ మాటికీ విసుక్కునేవాడు ఆయన వెంట వంది మాగధుల్లాగా ఎప్పుడూ పదిమంది నేస్తాలుండే వాళ్లు తాగుడు నేర్చుకొన్నాడు సభ్యత మరిచిపోయాడు సహించాను ఇదంతా నా బలహీనతగా తీసుకున్నారు
ఎవరో అమ్మాయిని వెంటబెట్టుకొచ్చాడు మిత్రురాలేమోనని సరిపెట్టుకున్నాను పెలరోజులైనా ఆవిడ కదలలేదు ఎవరని అడిగాను నీకు అనవసర మన్నాడు ఆమెతో విలాసంగా తిరిగేవాడు నవ్వుతూ, ఆమెతో పరాచికాలాడుతూ నన్ను ఏడిపించాడు ఇది సహించలేక పోయాను ధైర్యం చేసి అడిగాను—ఆమెను పంపెయ్యండని ఆయన కోపంగా నావైపు చూసి అన్నాడు, "నీకు ఏం లోటుచేస్తున్నాను కూడూ, గుడ్డా యిస్తూ

పరాజిత

న్నాను చాలదూ ? నా స్వేచ్ఛకు అడ్డురాకు ఇది హెచ్చరిక" అని

కథ అర్థమయింది నేను కూడా, గుడ్డ... మేనా విశ్వాన్ని చేసుకుంది ? అలా అనుకుంటే యింటిపట్టునే ఉండేదాన్నిగదా ! నా పరిస్థితి రోజు రోజుకూ అధ్వాన్నంగా తయారయింది కుక్క కన్న హీనంగా చూచేవాడు వాళ్లిద్దరికీ సేవలు గూడా చేయాల్సి వచ్చేది

ఒకనాడు ఆయనతో నా పరిస్థితంతా విన్నవించుకున్నాను నాకు అన్యాయం చేయవద్దని కాళ్ళు పట్టుకు బ్రతిమిలాడాను ఆయన మనసు కరగలేదు నీకు యిక్కడ యిష్టంలేకపోతే వెళ్లిపోవచ్చన్నాడు ఎక్కడకు వెళ్ళేది చెప్పు బావా ? అమ్మ కనుమూసింది నాన్న నామీద కత్తిగట్టారు ఎవరం.. నాకు ఆధారం అదే అడిగాను 'నాకు తెలియదు—నువ్వు యివన్నీ సహిస్తే వుండు, లేకపోతే పో' మ్మన్నాడు

ఆ యింటినుంచి—కాదు—నరకం నుంచి బయట కొచ్చాను ప్రాణం తీసుకోవాలని నిశ్చయించుకున్నాను నిండు చూలాలిని నాలోని ప్రాణి ఆక్రోశించింది అయినా తెగించాను గోదావరివైపు బయల్దేరాను అక్కడే నన్ను నా ప్రయత్నంనుంచి ఆపేశారు సుందరం

సుందరం సహృదయులు నా కథ విని కన్నీరు విడిచారు కరిగిపోయాను ఆయనవెంట వచ్చేశాను ఇందుకు ఆయన నాపట్ల ప్రదర్శించిన ఆత్మీయత కారణం కావచ్చు

కాని లోకం సహించలేకపోయింది మామధ్య కథల్లింది లోకం నోరుమూయటం తేలిక కాదు ఎవరేమనుకున్నా నన్ను కాదన్నట్టు ఉపేక్షించాను బాబు పుట్టాడు

సుందరం భార్య, చివరికి నువ్వూ నన్ను నమ్మలేక పోయారు లోకంతో నాకు పనిలేదు కాని మీరూ అపార్థం చేసుకున్నారు భరించలేను నావల్ల ఇప్పటికే సుందరం తల బొప్పికట్టింది ఒక అభాగ్యురాలి గురించి ఆయన బాధపడడం గూడా నాకు నచ్చలేదు నువ్వూ అన్నావ్—ఇలా బ్రతికేదానికంటె చావరాదాని మంచిమాట అన్నావ్ బావా !

జీవితంలో ఓడిపోయిన నేను చావటం, చావకపోడం అప్రస్తుతం కాని మీ కందరికీ చాలా దూరంగా పోవాలని నిశ్చయించుకున్నాను తిరిగి యీ జన్మలో కనుపించనని హామీ యిస్తున్నాను

బాబుని సుందరం చూస్తారు నాకా నమ్మకముంది నామీద నీకున్న కోపాన్ని బాబుపరం చెయ్యకు పసివాడు — వాడ్ని మనిషిగా చెయ్యాల్సిన బాధ్యత నువ్వూ పంచుకుంటే సంతోషిస్తాను

నా కథ విన్నావ్ న్యాయాన్యాయాల నిర్ణయం నీముందుంచుతాను నే చేసింది నేరమా ? ... కాదని నీ కనిపిస్తే, నాకోసం ఒక్క కన్నీటిబొట్టు ఖర్చుపెట్టు సెలవు —పార్వతి

ఉత్తరం చదివి నవనాడులూ క్రుంగిపోయేలా ఏడ్చాను ★

న్యూ ఢిల్లీ లేఖ

(7-వ పేజీ తరువాయి)

వున్నాయా, బ్రిటీషువారికి పూర్వం? నిజానికి 'ఆర్యు'లు 'సోమరసాన్ని' విరివిగా సేవించబట్టే ఇప్పుడు మనకు దానిలోవేసే వస్తువుల వాసన కూడా దొరకటంలేదు.

దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ బి. యన్ దాతార్ కూడా యథాశక్తిగా ఈ విషయంపైన అరువు గొంతుతో ఆర్భాటం చేశారు. ప్రభుత్వోద్యోగులు మద్యం వినియోగించకుండా నిషేధించేందుకు వీలుగా ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనలను మారుస్తామని శ్రీ దాతార్ అన్నారు.

ఈ విషయంపైన కోకొల్లలుగా వ్యాఖ్యానాలున్నాయి. రాబోయే ఎన్నికల్లో శ్రీ దాతార్ ఎన్నిక కావాల్సివుండటం మొదటిది. ఆ తర్వాత మన మంత్రివర్గంలో చేర్చుకోవలసిందిగా ప్రధానమంత్రికి నచ్చచెప్పగలగాలా! దేశ శ్రేయస్సు దృష్ట్యా తమను దేశీయ వ్యవహారాల శాఖలో చేర్చుకోవలసిందిగా ప్రధానమంత్రిని ఒప్పించాలా! ఆ శాఖలో పదవి సిద్ధిస్తే ఆయన ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధనలు సవరించవలసిందిగా శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని ప్రోత్సహించవచ్చు.

ఏది ఎలావున్నా శ్రీ దాతార్ అప్పుడే రంగంలోకి దిగారు. ఎన్నికలలో పోటీ చేయదలచినవారు కాని, వారి భార్యాబిడ్డలుకాని మద్యపానం చేసేవారైతే వారికి కాంగ్రెస్ టిక్కెట్టు ఇవ్వరాదని కేంద్ర పార్లమెంటరీబోర్డును శ్రీ దాతార్ ఒప్పించారు. అదిగాక ఆయన దేశీయ వ్యవహారాలశాఖ చూస్తున్నందువల్ల నేరపరిశోధకశాఖ అంతా ఆయన చేతుల్లోనే వుంది. కనుక ఢిల్లీలోని ప్రతి టెలిఫోను సంభాషణను చాటుగా వినటం ప్రారంభించినప్పుడు మద్యం మానలేకుండాఉన్న కాంగ్రెసు వాదులు ఎవరో శ్రీ దాతార్ తేలికగా తెలుసుకోవచ్చు.

ఢిల్లీ నగరానికి సంబంధించినంతవరకు శ్రీ దాతార్ చరిత్రలో చిరస్థాయిగా నిల్చిపోతారు. నాలుగేళ్ళ క్రిందట వారు యమునానదిలో ఓ దోసెడు పాలు పోశారు. నదీ జలం స్నాన ఘట్టాలదాక రావలనే ఉద్దేశ్యంతో పూజ జరిగింది. కాని ఆ నీరు పన్ను చెల్లింపుదారు ఖర్చుమీద యంత్రాలకు సాధ్యమైంది. ఆ తరువాత శ్రీ దాతార్ స్నానఘట్టాల్లో నీళ్ళు ప్రవహిస్తున్నవో లేదో మళ్ళీ చూచిన పాపాన పోలేదు. ఢిల్లీ పత్రికలు మాత్రం జమునా నది వరదల్నిగూర్చి చిలవలు పలవలుగా కథలు గుప్పించాయి.

పంతు మరణానంతరం శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి దేశీయ వ్యవహారాలశాఖ స్వీకరించినప్పుడే శ్రీ దాతార్ సామర్థ్యం వెల్లడి అయింది.

ప్రపంచంలో మిక్కిలి పెద్ద నగరం టోక్యో అయితే, అత్యధిక జనసంఖ్యగల నగరం న్యూయార్కు అని ఐక్యరాజ్యసమితి నివేదిక తెల్పుతున్నది.

ఐక్యరాజ్యసమితి ప్రపంచ జనాభా వివరాలు తెల్పుతూ ఏటా ఒక పుస్తకం ప్రచురిస్తుంది

న్యూఢిల్లీ లేఖ

1960 సంవత్సరం జనాభా పుస్తకాన్ని అనుసరించి గత అక్టోబరు 1 వ తేదీనాటికి టోక్యోలో 8,302,565 మంది ఉన్నారు 1960 ఏప్రిల్ 1 వ తేదీనాటికి న్యూయార్క్‌లో 7,781,984 మంది ఉన్నారు

'రాజధాని ప్రాంతం' పట్టిక ప్రకారం 1855 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంకల టోక్యోలో 1 అక్టోబరు 1960 నాటికి జనభా 11,370099 ఉంది

1960 ఏప్రిల్ 1 వ తేదీ నాటికి న్యూయార్కు రాజధాని ప్రాంతపు జనాభా 10,694,633 వైశాల్యం 2142 చదరపు మైళ్ళు

అయితే న్యూయార్కుకు సంబంధించినంత వరకు ఇంకొక విశేషం ఉంది న్యూయార్క్ నగరపు సరిహద్దును అనుకొని, న్యూజర్సీ రాష్ట్రం ఉన్నది ఈ రాష్ట్రంలోని ఈశాన్యపు ప్రాంతాన్ని కొంత న్యూయార్క్‌లో కలిపి ఆ మొత్తాన్ని సమాహార ప్రాంతం అంటారు అప్పుడు న్యూయార్కు సమాహార ప్రాంతపు వైశాల్యం 5,568 కిలో మీటర్లు లేక 2149 చ మైళ్ళు అవుతున్నది ఈ ప్రాంతం అంతటా 10,694,633 మంది జనం నివసిస్తున్నారు

టోకియో యోకహోమాలు కలుపుకొనివున్న జపాను రాజధాని ప్రాంతాన్ని దీనితో పోల్చవచ్చు దీని విస్తీర్ణం 2801 చ కిలోమీటర్లు 4081 చ మైళ్ళు 1960 అక్టోబరు 1 నాటికి జనాభా 13,787,66

దీనినిబట్టి న్యూయార్కుకన్నా ఎంతో చిన్నదైన టోక్యో నగరంలో ఎక్కువ జనాభా కేంద్రీకృతం అయినట్లు వ్యక్తం అవుతున్నది

ఒకపట్టణాన్ని ఇంకో పట్టణంతో పోల్చటంతో ఆ యీ పట్టణాల పౌరుల ఆత్మాభిమానానికి దెబ్బ తగిలే అవకాశంఉంది కాబట్టిన్నీ, మానగరం పెద్దదంటే, మా నగరం పెద్దదని వాదోపవాదాలకు దిగే ఐపదఉంది కాబట్టిన్నీ సమితి నిపుణులునగరం అనే మాటకు ప్రపంచంలో వేరు వేరు అర్థాలు ఉన్నాయనీ, అవి దేశదేశానికి మారుతూ ఉంటాయని నివేదికలో పేర్కొన్నారు

టోక్యో, న్యూయార్కుల తర్వాత పెద్ద నగరాలి వెప్పదగ్గవి (3) షాంఘై (6,900,000) (4) మాస్కో (50,32,000) (5) బొంబాయి (4,941,000) (6) పెకింగ్ (4,010,000), (7) బ్యూనోస్‌ఏర్స్ (3,767,887) (8) సావోపాల (3,674,373),(9) చికాగో(3,550404) (10) లండన్ (3,225,000),(11) టియన్ట్సిన్ (3,220,000, (12) రియోడిజనిరో (3,123,948),(13) కలకత్తా (3,040000) (14) లెనిన్‌గ్రాడ్ (2,888,000) (15) ఒసాకా (2,887,000) (16) కైయిరో (2,852,000), (17) పారిస్ (2,850,189), (18) జకార్తా (2,814,210)

బెర్లిన్ రెండుగాగాక ఒకే నగరంగానే వున్నట్లైతే అది 30 లక్షలపై జనాభా పట్నాల్లో చేరుతుంది

"రాజధాని ప్రాంతాల' క్రింది నాటిల్లో టోక్యో న్యూయార్కుల తరువాత (3) లండన్ (8,222,340),(4) లాస్ ఏంజెల్స్ (6,742,696) (5) చికాగో (6,220,913),(6) కలకత్తా (5,909,000), (7) పారిస్ (4,823 252) (8) ఫెలడల్ఫియా (4,342,897) (9) డెట్రాయిట్ (3,762,360), (10) కైరో (2,993,000)

పది లక్షలపై జనాభా నగరాలు సుమారు 73 ఉన్నాయి వీటిలో ముఖ్య పట్టణాలలో జనాభా 1950 తరువాతనుంచే పెరిగింది ఈ 73 లోనూ, 62 నగరాలలో ఇటీవలనే జనాభా పెరుగుదల కనిపిస్తూ వచ్చింది 11 పట్టణాలలో జనాభా తగ్గినట్లు కనిపించినా, ఆ జనం ఆ పట్టణాల శివార్లలోనే నివాసం ఏర్పాటు చేసుకున్నారు.


ఈ అంకెలు చదివిన తర్వాత దిగ్భ్రమ కలిగి కళ్ళు నులుముకు చూడాల్సి వచ్చింది కరువు భత్యం విషయంలో న్యూఢిల్లీ 'ఏ' తరగతి,పట్నంగా కొద్దికాలం క్రిందటనే ప్రభుత్వం గుర్తించింది మరి ఐక్యరాజ్యసమితి పుస్తకం ఢిల్లీని గమనించినట్లే కన్పడదు వచ్చే ఐక్యరాజ్యసమితి సమావేశంలో ఈ విషయాన్నిగూర్చి రక్షణ శాఖమంత్రి ప్రస్తావించవలసిన సమయం వచ్చింది వరులను గూర్చి చర్చిస్తూ, భారతదేశం చాలా ధనం దుబారా చేసింది ఈ మార్చైనా శ్రీకృష్ణమీనన్, ఆయన సలహాదారు శ్రీ ఐ యన్ సహాని సమితి వార్షిక ప్రచురణలో న్యూఢిల్లీ ప్రతిపత్తినిగూర్చి ప్రస్తావిస్తారని ఆశిద్దాం

ఆసియా జనాభా సాలీనా 330 లక్షల చొప్పున పెరిగిపోతోందని సమితి నివేదికలో వుంది 1960 సం పు సమితి వార్షిక ప్రచురణలో ఇచ్చిన అధికారిక అంచనాలు ఆసియాలో సాలీనా 220 లక్షల పెరుగుదలనుసూచిస్తున్నాయి. ఏదైతేనేం దేశీయజనాభా అంచనాలలోని దోషాల దృష్ట్యా 330 లక్షల పెరుగుదలనేసరియైన సంఖ్య తీసుకోటం మంచిదని సమితి నిపుణులు పేర్కొంటున్నారు

1961 మధ్య భాగంవరకు ప్రపంచ జనాభాను 310 కోట్లుగా అంచనా వేయటం జరిగింది. అందువల్ల ప్రపంచ భూభాగంలో 20 మాత్రమే అయిన ఆసియా ఖండంలో ప్రపంచ జనాభాలో 56 జనం నివసిస్తున్నట్లు తెల్పుతున్నది. ఆసియా మొత్తంమీద సగటున 1 చ కిలోమీటరుకు 60 మంది, యూరోప్‌లో 135 మంది ఉన్నారు కాని ఆసియాలో జనాభా పెరుగుదల యూరప్‌లోకన్నా రెండింతలుగా ఉంటున్నది

ఆసియా దేశాల జన సాంద్రత నమూనా చైనా రిపబ్లిక్ చ కిలో మీటరు 285, జపాన్ 251 మంది, కొరియా రిపబ్లిక్ 246, భారత్ 123, పాకిస్తాన్ 92, ఫిలిప్పైన్‌లు 82, కమ్యూనిస్టు చైనా 70, ఉత్తర కొరియా 65 ఆసియా దేశాలలో నిరక్షరాస్యత ఏవిధంగా తగ్గుతున్నది కూడా సమితి వార్షిక ప్రచురణ తెలుపుతున్నది అందులో ఇలా ఉన్నది ఫిలిప్పైనులు (1903—58) 51% నుండి 25% వరకు (2) థాయిలాండ్ (1937—56 మధ్య) 69% నుండి 36%కు (3) కొరియా రిపబ్లిక్ (1956—58) 35% నుండి 35%కు, చైనా రిపబ్లిక్ తైవాన్ (1940 1956 మధ్య) 79% నుండి 42% ★


గళ్ళనుడికట్టు-71



డ్డం

ఉదుతకన్నా చూస్తే వాద్య విశేషమే.
జండా
కుమార్తె
ఒక కణము కూడా వరములో లేదా ?
మిధ్యాసర్ప మెంత కాంతి విశేషము తెల్పుచున్నది ?
9 మర
1 అలికింది !
3 మాట్లాడు పాతకాల కీర్తి కర్తమా ?
6 నేసిన దారమే !
7 దినము
) దాకా
ఎరువుల కర్మాగారంలో తెలిసినది.
౬ దస—
మునుస్సులో దారి కాదు !
శోధి
అటునుంచి ధాన్య విశేషము.
ఈ పత్రికలో బొమ్మలువేసే వ్యక్తిని తిరగవేసి చూడండి !
క్షీరము.
బిలము
వానములో కూడా అదే !
కాలి హస్తములో ఒక వాద్య విశేషమా ?
వ్రాయుబడినది

౧-వ గళ్ళనుడికట్టుకు జవాబు



నిలువు

1 దీని కెక్కలేనివారు స్వర్గానికి పనికిరారు !
2 ఒకరకమయిన తీరము.
3 భాష
4 'మూకీ' కానిది!
5 పదో విషయంగా స్థానం చూసుకో
7 బిగువుకాకుండా విడిచిపెట్టు
8 తలక్రిందులయిన శక్తి, దేహబలము.
10 27 అడ్డంకూడా ఇదే !
12 కార్యం తలక్రిందు అయిపోయింది.
13 ఎన్నో పలుకు !
14 దూరంకాని దక్షిణమా ?
15 క్రిందనుంచి వేగం
16 తాటాకులో ముట్టుకొను !
18 కరవీరము
20 ధ్వని, దీపావళి రప్పించటానికా ?
21 సమానము, ఎవరనక వెతికిచూడండి
22 రామునితో కపి
23 అయినా, ఈ నాణెము ఇప్పుడు లేదుగా !
24 రహస్యం
25 వారి కయ్యములో మన ఏనుగు దొరికిందిట!
26 మతి—.
28 అసలు తర్వాత ఏమిటి ?
29 ఛత్రము.
31 పంక్తి.
33 ఉండేదాకా బాగానే ఉంటుంది.
34 కలానికి ఉండేది ఏది ?
36 హడలిపోకండి, బలరాముడే.
37 గడ్డి—.

★

పెద్దమనిషీ! సన్నొకడినైనా ఎక్కించుకోవయ్యా అర్జంటుపని వుంది!

బస్సు కండక్టర్ ఖాళీ లేదండి స్వామీ!

పె మ పోనీ నిలబడతాను లేవయ్యా-

బ.కం నిన్న మీ లాగే మనిషిని తీసుకొనివచ్చి మీద నిలబెడితే' ఎట్లాగని సెలవిచ్చారు!

వి. శ్రీనివాసరావు (సికిందరాబాద్)

వచ్చే వారం!
'రేలంగి'
ప్రత్యేక వ్యాసం!

మనవాళ్లు...

'ఆంధ్రపత్రిక'లో ప్రతి దినం ప్రఖ్యాత చిత్రకారుడు బాపూ పై శీర్షిక క్రింద కార్టూన్‌లు వేస్తున్నారు.

పొట్టికథలు

సంరక్షకుడు

ఒక చిన్న కుర్రవాడికి చాలా పెద్ద ఆస్తి కలిసివచ్చింది. ఆ కుర్రవాడికి సంరక్షకుణ్ణి నియమించే నిమిత్తం కోర్టులో తీర్పు జరుగుతున్నది. ఒక వ్యక్తి కుర్రవాడికి తాను సంరక్షకుడుగా ఉండాలని, ఒక ప్లీడరుని పెట్టుకొని వాదనకు దిగాడు. కాని కోర్టు తీర్పువల్ల వేరొక వ్యక్తి ఆ కుర్రవాడికి సంరక్షకుడుగా నియమించబడినాడు. అప్పుడు కుర్రవాడు ప్లీడరు చంకలో ఉన్నాడు. కుర్రవాడు ఉన్నట్టుండి ఏడుపు లంకించుకున్నాడు. ప్లీడరు కోర్టు వారివంక చూచి "చూడండి! తనకిష్టంలేని వ్యక్తి తనకు సంరక్షకుడుగా నియమింపబడటంవల్ల యీ కుర్రవాడు ఎలా ఏడుస్తున్నాడో" అని అన్నాడు. అప్పుడు కోర్టులోని వారంతా కుర్రవాడిని "ఏం నాయనా! ఎందుకేడుస్తున్నావు? ప్లీడరు చెప్పింది నిజమేనా?" అని అడిగారు. అప్పుడు కుర్రవాడు ఏడుస్తూ "యీ ప్లీడరు వెనక గిల్లుతున్నాడు" అన్నాడు కోర్టులో జనమంతా నవ్వలేక చచ్చారు.

* * *

తండ్రి: గాడిదా ఆ గోపిగాడితో తిరిగి నీవు ఫేలయ్యావు కదరా.

కొడుకు: ఆ గోపిగాడు కూడా పాసవలేదు నాన్నా, నాకు తోడుగా ఉంటా[illegible] చెప్పాడు


ఐ. అప్పారావు, (విశాఖపట్న[illegible]

* * *

నకిలీ పిస్తోలు

ఒక అర్ధరాత్రప్పుడు ఒ
దొంగ ఒకింట్లో ప్రవేశించి, ని
పోతున్న ఇంటి అతన్ని లే
పిస్తోలుచూపి, తాళాల చేతు
ఇవ్వమని బెదిరించాడు. దా
ఆ యింటి యజమాని నిద్రమ
పూర్తిగా వదుల్చుకుని, అ
దొంగచేతివైపు చూసి ఒక్క
సారిగా నవ్వి "భలే, భలే,
లైసెన్సు అక్కరలేని, నాటుపిస్తో
తయారు చేసింది మా కంపె
లోనే స్వామీ, దానితో
మమ్మల్నే బెదిరించాలనా? పిచ్చి
కాదా పోయి! ఇంకో చోట ప్రయ
త్నం చేసుకో-త్వరగా బయ
టికి వెళ్లు" అని అనే లోపలో
ఆ దొంగ మెల్లగా బయట
వెళ్ళిపోయాడు

కొఠ్యారి రాజారావు (మాచ్‌ఖండ్)



Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Stree
Madras-1. Chief Editor. S. Sambhu Prasad.